WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, ఏప్రిల్ 23, 2024 | సంపుటి - 20 | సంచిక 222 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చం



## ఆ అవసరం మాకు లేదు

### ప్రభుత్వాలను కూల్చడం కాంగ్రెస్ చరిత్ర

### బిజెపి అభ్యర్థి బండి సంజయ్ వ్యాఖ్యలు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఉద్దేశం గానీ, అవసరం గానీ బీజేపీకి లేదని బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రభుత్వాలను కూల్చడం కాంగ్రెస్ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని వ్యాఖ్యానించారు. అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యం అనేటోళ్లను ఏమనాలె? బీఆర్ఎస్ గుడిని మింగే రకమయితే, కాంగ్రెస్ గుడిలోని లింగాన్ని కూడా మింగే రకం' అని నిప్పులు చెరిగారు.

కరీంనగర్,ఏప్రిల్ 22(నినాదం):

కరీంనగర్ లోక్‌సభ పరిధిలో ఆయన పర్యటించి ప్రచారం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పాపం.. కాంగ్రెస్‌ను చూస్తే జాలేస్తోందని, లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి పోటీ చేసే అభ్యర్థులే దొరకట్లేదని ఎద్దేవా చేశారు. 'రాముడిపై భక్తి ఉండాలి. కానీ.. రాముడి పేరు వింటేనే బీఆర్ఎస్, కాంగ్రెసోళ్లు భయపడిపోతున్నారు. తనను ఓడిరచేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి కుమ్మక్కు కుట్రలకు తెరదీశాయన్నారు. మాజీ మంత్రి కేటీఆర్, మంత్రి పొన్నం ప్రభాకర్ కుమ్మక్కై సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను సంక్షోభంలోకి నెట్టారని సంజయ్ ఆరోపించారు. యారన్ కొనుగోళ్లలో రూ.కోట్ల మేర దోపిడీ జరుగుతుంటే, నేతన్నలు నష్టపోతుంటే.. ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు? అని నిలదీశారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి బాధ్యత వహించాల్సింది బీఆరెస్సేనని అన్నారు.

తరువాయి 3లో..



## పెరిగేది కొండంత.. దిగేది గోరంత

### స్వల్పంగా దిగివచ్చిన పిసిడి ధరలు

సామాన్య జనాలకు అందకుండా కొండెక్కి కూర్చుకున్న ధరలు దిగి వచ్చాయి. ఏప్రిల్ 22వ తేదీ సోమవారం బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. 22 క్యారెట్ల తులం బంగారంపై రూ.500 తగ్గగా, 22 క్యారెట్ల తులం బంగారంపై రూ.550 తగ్గింది.

వివరాలు 3లో..

# మతవిద్వేషాలను రెచ్చగొడుతున్నరు

## ఓట్ల కోసం మోడి ప్రజల్లో చిచ్చులు పెడ్తున్నరు

## ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తాం

- సెప్టెంబర్ 17లోపు నిజాం చక్కర కర్మాగారాన్ని తెరుస్తాం
- జీవన్ రెడ్డిని గెలిపిస్తే కేంద్ర మంత్రిని చేసే బాధ్యత నాది
- కాంగ్రెస్ జనజాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్22 (నినాదం):

మోడి కేవలం ఓట్ల రాజకీయం కోసం ప్రజల మధ్య, మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి టి.జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రెస్ జనజాతర సభకు రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాముడు అందరి వాడని తాను కూడా అందరి దేవుళ్ళను పూజిస్తానని

దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలని కానీ దేశంలో వ్యాపారం రాజకీయం అయిందని అందుకు మోడి ప్రభుత్వమే కారణమని రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. భారత రాజ్యాంగంపై విశ్వాసం లేకనే ప్రధాని మోడికి ఎన్నికల్లో ఓటమి భయం కొట్టొచ్చినట్లు కనబడుతుందని అందుకే ప్రజల మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని మండి పడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సెప్టెంబర్ 17లోపు చక్కెర కర్మాగారాన్ని తెరిస్తామన్నారు. రైతుల సంక్షేమాన్ని పరిగణలోకి తీసుకుని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ పథకంను అమలు చేయాల్సి ఉండగా ఎన్నికల కోడ్ కారణంగా చేయలేకపోయామని దానిని ఆగస్టు 15లోపు పూర్తి చేస్తామన్నారు. నిజామాబాద్ జిల్లాలోని బోదన్ చక్కర కర్మాగారాన్ని తెరిపిస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి సభా సంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు.

తరువాయి 3లో..



రుణమాఫీ చేయకుంటే

# రాజీనామా చేస్తారా

ఆగస్టు 15 లోపు రూ. 39 వేల కోట్లు రుణమాఫీ చేయాలి

## సిఎం రేవంత్‌కు హరీష్ రావు సవాల్

### మాట తప్పినందుకు కాంగ్రెస్‌ని ఓడించాలని పిలుపు

సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్ విసిరారు. ఆగస్టు 15 లోపు రూ. 39 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేస్తావా అని ప్రశ్నించారు. ఇప్పటివరకు రైతుబంధు పూర్తిగా ఇవ్వలేదు కానీ ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తా అంటున్నాడని ఎద్దేవా చేశారు.

సంగారెడ్డి,ఏప్రిల్22(నినాదం):

మీరిచ్చిన ఆరు గ్యారెంటిలే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మీకు భస్మాసురహస్తం అవుతాయని హరీష్ రావు హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో హరీష్ రావు సమావేశం నిర్వహించారు. రైతురుణమాఫీ, రైతు భరోసా, ధాన్యానికి బోనస్, ఆసరా పెన్షన్ పెంపు, మహిళలకు 2,500 రూపాయల సహాయం, కళ్యాణాలక్ష్మి కి తులం బంగారం, నిరుద్యోగ భృతిపై మాట తప్పినందుకు కాంగ్రెస్ ని ఓడించాలన్నారు హరీష్ రావు. రేవంత్ రెడ్డి అంటే మాటల కోతలు..కాంగ్రెస్ అంటే కరెంట్ కోతలని విమర్శించారు. తరువాయి 3లో..

ఓరుగల్లు కోటపై

# పార్టీల దృష్టి

గెలుపు లక్ష్యంగా దూసుకుపోతున్న నేతలు

కడియం, ఆరూరిల ఓటమి ధ్యేయంగా బిఆర్ఎస్ ప్లాన్

నేడు కార్యకర్తలతో కెటిఆర్ భేటీ

వివరాలు 4లో..

## ఎపి టెన్త్ ఫలితాలు విడుదల

ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత నమోదు

- బాలికలు 89.17 శాతం ఉత్తీర్ణతతో బాలికల పైచేయి
- 96.37 శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమస్తానం
- 62.47 శాతంతో చివరి స్థానంలో నిలిచిన కర్నూలు



తెలంగాణలో మరో పదిరోజుల్లో

## పది ఫలితాలు

ఇసి అనుమతితో.. అధికారుల కసరత్తు

వివరాలు 3లో..

# ఆర్ఎంపీలపై ఎందుకింత పగ..



వేలాది గ్రామాల్లో, మారుమూల ప్రాంతాల్లో ప్రాణదాతలుగా పేరు గాంచిన ఆర్ఎంపి లపై అర్హుల పేరిట కొన్ని సంఘాలు పగబట్టినట్టుగా కనబడుతున్నది. రాత్రనక, పగలనక... కడుపునొప్పికైనా, కాలు నొప్పి కైనా ముందుగా ప్రజలకు గుర్తుకు వచ్చేది ఆర్ఎంపి యే. అత్యవసర సమయాల్లో ప్రాణాలు నిలబెడుతున్నది కూడా ఆర్ఎంపి యే. ఆర్ఎం పీ వ్యవస్థ ఉంటే రానున్న కాలంలో తమ ఆసుపత్రులకు రోగులు రారనే భావనతో కుట్రపూరితంగా క్వాలిఫైడ్లు ఆర్ఎంపి ల పైన దాడులు చేస్తున్నారని, వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని ఆర్ఎంపీ వైద్య సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇదే జరిగితే అత్యవసర ప్రథమ చికిత్సలకు పేద ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతారు. ఇక వారి భవిష్యత్తు కోసం తెలంగాణ వ్యాప్తంగా యాభై వేలకు పైగా ఉన్న ఆర్ఎంపీలు ప్రస్తుతం రోడ్ల పైకి రావడానికి సిద్ధమవుతున్నారు.

## కౌన్సిల్ పేరిట బెదిరింపులు ?

- సోదాలతో కేసులు ?
- వ్యవస్థ నిర్మూలనకు క్వాలిఫైడ్ ల కుట్ర
- ప్రాథమిక వైద్యానికి దూరం కానున్న పేదలు
- ఆందోళనలకు సిద్ధమవుతున్న సంఘాలు



దుస్స శివప్రసాద్,
స్టేట్ బ్యూరో, నినాదం:

గ్రామీణ వైద్యులు, రూరల్ ప్రాక్టీషనర్లు, సంచి డాక్టర్లు, అనుభవ వైద్యులు,సైకిల్ డాక్టర్.... ఇలా ఏ పేరుతో పిలిచినా మారుమూల ప్రాంతాల ప్రజలకు మాత్రం వీరే ప్రాణదాతలు. వందల ఏళ్లుగా అనుభవ పూర్వకంగా, అనువంశికంగా వస్తున్న ప్రాథమిక వైద్యాన్ని గ్రామాలలో అందిస్తూ పొట్ట పోసుకుంటున్నారు. అత్యవసర సమయంలో ఒక్క మాత్ర కావాలన్నా కూడా అర్ధరాత్రి సైతం నిద్రలో నుండి లేచి రోగికి అందించగల ఏకైక వ్యక్తి ఆర్ఎంపియే. తానుండే ఊరును నమ్ముకుని వైద్య సేవలు అందిస్తూ, ఉచిత ఆరోగ్య సలహాలు ఇస్తూ జీవనం సాగిస్తుంటారు. ఇలాంటి ఆర్ఎంపి వ్యవస్థ పై క్వాలిఫైడ్ ల దృష్టి పడింది. ఇటీవల కాలంలో క్వాలిఫైడ్లు మెడికల్ కాలేజీ ల నుండి ఎక్కువ సంఖ్యలో బయటికి వస్తున్న క్రమంలో ఆర్ఎంపీ వ్యవస్థను నిర్మూలించాలని కుట్ర జరుగుతున్నట్టు వాదనలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా ఆర్ఎంపీలు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలపై దాడులు చేయడం, వివిధ రకాల మందులు, వస్తువులు దొరికాయి అంటూ కేసులు పెట్టడం జరుగుతున్నది. కొంతకాలం కొన్ని సంవత్సరాల క్రితం నుండి కూడా ఐఎంఏ ఆధ్వర్యంలో అక్కడక్కడ ఇలా చేస్తుండే వాళ్ళు.

తరువాయి 3లో..



దక్షిణాదిలో తెలంగాణపై దృష్టి పెట్టిన అగ్రనాయకత్వం

- 12 సీట్లు గెలుస్తామన్న ధీమాలో రాష్ట్ర నేతలు

మోడీ ఛరిష్మాను

# నమ్ముకున్న బిజెపి

తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాల్లో పది నుంచి 12 స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ముందుకు సాగుతోంది. మోడీ ఛరిష్మాతో 12 సీట్లు సాధిస్తామని రాష్ట్ర బిజెపి నేతలు బలంగా నమ్ముతున్నారు. అన్నింటికీ నమో అంటున్నారు.

3లో..

హైదరాబాద్, నినాదం:

బిజెపి అగ్ర నేతలు తెలంగాణలో ప్రచారానికి ప్రధాన్యత ఇవ్వబోతున్నారు. ఈ మేరకు ఆయా స్థానాలు గెలిచేందుకు ఉన్న అవకాశాలు, అక్కడ అనుసరించాల్సిన వ్యూహాలపైనా రాష్ట్ర నాయకులకు పార్టీ అగ్రనాయకత్వం దిశా, నిర్దేశం చేసింది. ముఖ్య నేతల ప్రచారం కూడా తోడైతే విజయం సాధించడం సులభమవు తుందన్న భావనను ఆ పార్టీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు.

# పంచాయతీల్లో గాడి తప్పిన పాలన

- పట్టించుకోని ప్రత్యేకాధికారులు
- కార్యదర్శుల పనితీరుపై పర్యవేక్షణ కరువు
- పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా నిర్వహణపై నిర్లక్ష్యం





వివరాలు 3లో..

పెద్దపల్లి ప్రతినిధి, నినాదం:

పంచాయతీల్లో పాలన గాడి తప్పింది. అడిగే వారు లేకపోవడంతో అంతా అస్తవ్యస్తంగా మారింది. పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై అజమాయిషీ లోపించింది. పారిశుధ్యం, తాగునీటి సరఫరా నిర్వహణ గాడి తప్పింది. ప్రత్యేకాధికారులు తమకు అప్పగించిన అదనపు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం లేదు. జిల్లా అధికారులు మాత్రం అంతా బాగానే ఉందని కొసమెరుపు. పెద్దపల్లి జిల్లాలో నెలకొన్న పరిస్థితిపై కథనం..

# కాంగ్రెస్‌ను కూల్చం..

**మొదటిపేజీ తరువాయి**

కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు కొన్ని కంపెనీల వద్ద నుంచే నూలు కొనుగోలు చేయాలని షరతు పెట్టారని, ఆ కారణంగానే నేతన్నలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్‌తో కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలన్నా... చేనేత కార్మికుల సంక్షేమంపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. ఈ అంశాలపై విచారణ చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సవాల్ విసిరారు. చేనేత కార్మికులకు ఏడాదిపాటు ఉపాధికి ఇబ్బంది లేకుండా ఆర్డర్లు ఇవ్వాలని, పాత విద్యుత్ బకాయిలు మాఫీ చేయాలని, రూ.370కోట్లతో ప్రవేశపెట్టిన వర్కర్ టు ఓనర్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో అంతకంటే ఎక్కువ మోసం జరుగుతోందని ధ్వజమెత్తారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేల పరిహారం ఇస్తామన్న కేసీఆర్, కేటీఆర్ మాటలు గాలికి ఎగిరిపోయాయని మండిపడ్డారు. అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిపోయిన వడ్లన్నీ ప్రభుత్వమే కొనాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వేలాది క్వింటాళ్ల వడ్లు తడిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నేతలు కూడా కేసీఆర్ స్కూల్లోనే ట్రైనింగ్ తీసుకుని వచ్చినట్టున్నారని, దొంగ హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలు నిర్వహించి ఓట్లు దండుకుని, రుణమాఫీ హామీని ఎగ్గొట్టాలన్నది ఆ పార్టీ ఎత్తుగడ అని ఆరోపించారు. మద్దతు ధరపై రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ.. రాష్ట్రంలో ప్రస్తుతం మద్దతు ధర కన్నా రూ.500తక్కువకు రైతులు ధాన్యం అమ్ముకుంటున్నారని చెప్పారు.

# రుణమాఫీ చేయకుంటే రాజీనామా చేస్తారా

**మొదటిపేజీ తరువాయి**

నాలుగున్నర నెలల్లోనే సీఎం ఏదేదో చేసినట్టు ఓటేయకపోతే పథకాలు బంద్ అవుతాయని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని హరీష్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల ఆత్మహత్యలు మొదలయ్యాయన్నారు. కాంగ్రెస్ అంటే కరువు, కరెంట్ కోతలు, మంచినీళ్ల కష్టాలు, అవినీతి అని విమర్శించారు హరీష్ రావు. 2014, 2019 రెండు సార్లు దేశంలో కాంగ్రెస్ కి ప్రతిపక్ష హోదా దక్కలేదని... మీ పాలన వద్దని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. మెడలో పేగులేసుకుంటా,మానవ బాంబునై పేలుతా, డ్రాయర్ ఊడగొడుతా అంటూ సీఎం పదవికి అర్థం లేకుండా రేవంత్ మాట్లాడుతున్నారని చెప్పారు హరీష్.

# మోడీ ఛరిష్మాను నమ్ముకున్న బిజెపి

**మొదటిపేజీ తరువాయి**

అందుకు అనుగుణంగానే ఆ పార్టీ అగ్ర నేతలు రాష్ట్ర పర్యటనకు క్యూ కడుతున్నారు. పార్టీ ప్రచారానికే కాకుండా ముఖ్య నేతలు నామినేషన్ దాఖలు కార్యక్రమానికి కూడా కొందరు కేంద్ర మంత్రులు, జాతీయ నాయకులు హాజరయ్యే అవకాశాలు ఉన్నట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందుకే దక్షిణాదిలో ప్రధానంగా తెలంగాణలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలపై బీజేపీ అగ్రనాయకత్వం దృష్టి సారించింది. ఇప్పటికే తెలంగాణలోని కీలక నేతలు ఆయా నియోజకవర్గాల్లో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల చివరి వారంలో కేంద్ర అగ్ర నాయకులు కూడా తెలంగాణలో ప్రచారానికి రానున్నారు. ముఖ్య నాయకుల ప్రచారంతో జోరు పెంచేందుకు బీజేపీ సిద్ధమవుతోంది. ఈ నెల 25న నామినేషన్ల దాఖలు గడవు ముగియనున్ననేపథ్యంలో పలువురు జాతీయ నేతలు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ప్రచారానికి వస్తున్నారు. ఈ నెల 25న బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఈ పర్యటనలో భాగంగా వరంగల్‌తోపాటు మరో మూడు చోట్ల ఆయన ప్రచారం చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో పార్టీ ముఖ్య నేతలతో ఆయన సమావేశం కానున్నారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల పరిధిలో పార్టీ పరంగా నిర్వహిస్తున్న ప్రచారం, ప్రజలకు చేరవయ్యేందుకు అమలు చేస్తున్న కార్యాచరణ, పోలింగ్ బూత్ స్థాయిల్లో జరుగుతున్న కృషి, ఎన్నికలకు సంబంధించిన ఇతర అంశాలను ఆయన రాష్ట్ర ముఖ్య నేతలతో ఆయన సమీక్షించనున్నారు. ఇదే విషయాన్ని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెల్లడిరచారు. అమిత్ షాతోపాటు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్ కూడా ఆది, పార్టీ ఎన్నిలకు సిద్ధమవుతున్న తీరు, క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న ప్రచారంపై ఆయన సమీక్షించనున్నట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలోని పలు పార్లమెంట్ స్థానాల పరిధిలో ప్రచారాన్ని నిర్వహించేందుకు ప్రధాని మోదీ కూడా రానున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదు. ఈ నెలాఖరులో గానీ, మే మొదటి వారంలోగానీ పర్యటనకు రానున్నట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రధాని మోదీ ఇప్పటికే ఒకసారి ప్రచారానికి వచ్చారు. మలి విడత ప్రచారానికి రానున్న ప్రధాని మోదీ మూడు నాలుగు సభలతోపాటు రోడ్ షోల్లో పాల్గొంటారని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ప్రధాని పాల్గొననున్న సభలు, రోడ్ షోలకు సంబంధించిన వివరాలను పార్టీ నాయకత్వం ఖరారు చేయాల్సి ఉంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా ఈ నెలాఖరు లేదా మే పదో తేదీలోగా రాష్ట్రానికి వస్తారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# ఎపి టెన్త్ ఫలితాలు విడుదల

విజయవాడ:

పదోతరగతి పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. సోమవారం ఉదయం 11 గంటలకు విజయవాడలో ఎపి విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ విడుదల చేశారు. ఫలితాలను వెబ్ సైట్‌లో చూడొచ్చు. ఏపీ పదో తరగతి ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత వివరాలను విద్యా కమిషనర్ సురేష్ కుమార్ వివరించారు. బాలికలు 89.17 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 84.32 శాతం పాసయ్యారు. 2,803 పాఠశాలలు శతశాతం.. 17 స్కూళ్లలో సున్నా ఉత్తీర్ణత నమోదైంది. 96.37 శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా అగ్రస్థానంలో నిలవగా.. 62.47 శాతంతో కర్నూలు చివరి స్థానం దక్కించుకుంది. ఏపీ రెసిడెన్షియల్, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 98.43 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 96.72 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఏపీ మోడల్ స్కూళ్లలో 92.88 శాతం, సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో 94.56, ఆశ్రమ పాఠశాలల్లో 90.13 శాతం, కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో 88.96 శాతం, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో 89.64 శాతం, జిల్లా పరిషత్ పాఠశాలల్లో 79.38 శాతం, ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలల్లో 80.01 శాతం, మున్సిపల్ హైస్కూళ్లలో 75.42 శాతం విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల్లో 74.40 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఫలితాల్లో 69.26 శాతం ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించారు. 11.87 శాతం సెకండ్ క్లాస్, 5.56 శాతం మంది థర్డ్ క్లాస్‌లో పాసయ్యారు. మే 24 నుంచి జూన్ 3 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. రేపటి నుంచి ఆన్‌లైన్‌లోనే రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. 4 రోజుల్లో అధికారిక వెబ్‌సైట్ నుంచి మెమోలు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించనున్నారు. పదో తరగతి పరీక్షలను మార్చి 18 నుంచి 30 వరకు నిర్వహించిన సంగతి విదితమే. ఈ పరీక్షలకు దాదాపు 6.3 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో 86.69 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పరీక్షలకు దాదాపు 7 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 6.16 లక్షలు, గతేడాది ఫెయిలై రీ ఎన్‌రోల్ అయిన విద్యార్థులు లక్షకుపైగా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3743 పరీక్షా కేంద్రాల్లో పదోతరగతి పరీక్షలు నిర్వహించారు. ఇకపోతే రెసిడెన్షియల్ 98.43 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఏపీ బీసీ వెల్ఫేర్ స్కూళ్లలో 98. 40 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఏపీ మోడల్ స్కూళ్లలో 92.88 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సోషల్ వెల్ఫేర్ 98.45 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఆశ్రమ స్కూళ్లు 90.10 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్లు 89.46 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఏప్రిల్ 20తో మూల్యాంకనం పూర్తయింది. పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు మే 24 నుంచి జూన్ 3 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు.

# మతవిద్వేషాలను రెచ్చగొడుతున్నరు



**మొదటిపేజీ తరువాయి**

అందరి మత విశ్వాసాలను, సాంప్రదాయాలను గౌరవిస్తానని దానిని భారత రాజ్యాంగం సెక్యూలర్ దేశంగా ప్రకటించిన విషయాన్ని ఉదహరించారు. రాజస్తాన్ లో ప్రధాని మోడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే హిందువుల ఆస్తులను ముస్లీంలకు పంచిపెడుతారని అనడం అందుకు ఉదాహరణ అని రాష్ట్ర ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. దేశంలో హర్యానా, పంజాబ్ రైతులు శక్తి వంతమైన రైతులని వారు మోడి ప్రభుత్వం తెచ్చిన నల్లా చట్టాలు రద్దు చేసే వరకు ఉద్యమించారని నిజామాబాద్ రైతులు వారికేమి తీసి పోరని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో వంద రోజుల్లో చక్కెర కర్మాగారాన్ని తెరిపిస్తానని, పసుపు బోర్డు ఏర్పాటు చేపిస్తానని హామీ ఇచ్చి ఎంపీ అయిన కవితను అవేవి సాధించకపోవడంతో ఓడించిన ఘనత పసుపు రైతులదన్నారు. 2019లో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి అరవిండ్ తాను గెలిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని హామీ ఇచ్చారని, ఇప్పటికి పసుపు బోర్డు తెలేదని ప్రధాని మోడి హామీ ఇచ్చిన



జీవోల మాత్రం పసుపు బోర్డు ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారో స్పష్టం చేయలేదన్నారు. నిజామాబాద్ రైతులతో పెట్టుకుంటే ఎవరికైనా రాజకీయ సమాధి అని అన్నారు. పసుపు బోర్డు తేకుండా స్పెస్ ఎక్స్ టెన్షన్ సెంటర్ ను పసుపు బోర్డుగా చెబుతున్న నిజామాబాద్ బీజేపీ అభ్యర్థి అరవిండ్ కు రైతులు ఏ విధంగా బుద్ది చెబుతారో తాను చెప్పనక్కర్లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో తాను చేరిన తర్వాత ఆర్మూర్ లో పసుపు బోర్డు కోసం జరిగిన ఆందోళన లో పాల్గొన్నందుకే కాంగ్రెస్ అధిష్టానం తనను గుర్తించిందని అన్నారు. నిజామాబాద్ ప్రజల, రైతుల ఆశీస్సులతోనే తాను పీసీసీ అధ్యక్షుడిగా, తర్వాత ముఖ్యమంత్రి అయ్యానన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని అన్నారు. ఒక్కోసారి ఓటములే గెలుపునకు నాంది అవుతాయని అందుకు తానే ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. 2018 జూన్ లో కేసీఆర్ ప్రభుత్వం తనను తీవ్ర నిర్బంధం మధ్య అరెస్టు చేసి జైలుకు పంపితే న్యాయస్థానం ద్వారా పోరాడి బయటకు వచ్చిన తర్వాతనే పీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రి కాగలిగానని చెప్పుకొచ్చారు. తనను కేసీఆర్ కోడంగల్ లో ఎమ్మెల్యేగా ఓటమి పాలు చేస్తే 36 లక్షల ఓటర్లు ఉన్న మల్కాజ్ గిరి ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు కారణంగా ఎంపీ అయ్యానని తర్వాత ఏం జరిగిందో మీకు తెలుసని అన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణ త్యాగాలు చేశారని సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు పదవి త్యాగాలు చేశారని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రభుత్వం రైతాంగానికి పూర్తి మద్దతు ఉంటుందని చెప్పుకొచ్చారు. రైతు నాయకుడే జీవన్ రెడ్డి కాబట్టి తాను అసెంబ్లీలో ఓటమి తర్వాత రైతుల కోసమే పార్లమెంట్ కు పోటీ చేస్తున్నారని అన్నారు. జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే కేంద్ర వ్యవసాయ మంత్రిగా చేసే బాధ్యత తనదని, కేంద్రంలో ఇండియా ప్రభుత్వం ఏర్పడబోతుందని జోస్యం చెప్పారు. కేంద్రమంత్రిగా జీవన్ రెడ్డి పసుపు బోర్డు ఏర్పాటుతో పాటు చక్కర కర్మాగారాన్ని తెరిపించే బాధ్యత తీసుకుంటారని అన్నారు. జీవన్ రెడ్డికి వేసే ప్రతి ఓటు అభిమానంతో తనకు వేసినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఎందరో ఉద్దండులు ఉన్నారని వారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అదే మాదిరిగా కాంగ్రెస్ ఎంపీగా జీవన్ రెడ్డిని గెలిపిస్తే నిజామాబాద్ రైతాంగ సంక్షేమం బాధ్యతలు తానే తీసుకుంటానని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సభలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీ మధుయాష్కీ, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్‌ఎంపీలపై ఎందుకింత పగ

**మొదటిపేజీ తరువాయి**



ఇటీవల కాలంలో టీఎస్‌ఎంసి పేరిట కొంతమంది డాక్టర్ల బృందం ఆర్‌ఎంపీలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

### అందరి మదిలో వైయస్..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆర్‌ఎంపీల సేవలను గుర్తించిన ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అందరి మదిలో ఉన్నారు. కమ్యూనిటీ పారా మెడికల్ ట్రైనీగా ఆర్‌ఎంపీలను గుర్తించాలంటూ ఆయన హయాంలో ప్రభుత్వ ఆసుపత్రులలో బృందాల వారిగా శిక్షణ ఇప్పించారు. ఆ సందర్భంగా వేలాదిమంది ఆర్‌ఎంపీలు శిక్షణ పొంది ఇప్పటికి కూడా సేవలు అందిస్తున్నారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం ఆ విధానాన్ని కొనసాగించలేకపోయింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయమై ఆర్‌ఎంపీలకు హామీ కూడా ఇచ్చింది. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టింది. కానీ ఇంకా ఆచరణాలోకి రాలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లిల్లూ తెలిసి గ్రామాన్ని పట్టుకొని ఉండే ఆర్‌ఎంపీలకు సరైన శిక్షణ ఇచ్చి ప్రజలకు సేవలు అందించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది.

### ఎందుకింత కోపం..

క్వాలిఫైడ్ డాక్టర్ల పేరిట ఆస్పత్రులు నెలకొల్పి, ఓపి ఫీజు చెల్లిస్తేనే ఆసుపత్రికి వచ్చి పేషెంట్లను చూసే డాక్టర్లు ఉన్న ప్రస్తుత తరుణంలో.., ఆపద వచ్చిందనగానే డబ్బుల గురించి ఆలోచించకుండా సదరు పేషెంట్ ఇంటికి వెళ్లి వైద్య సలహాలు ఇచ్చే ఆర్‌ఎంపీలపై క్వాలిఫైడ్లు ఎందుకు కోపం పెంచుకున్నారనేది ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. ఆర్‌ఎంపి వ్యవస్థను నిర్వీర్యం చేస్తే చచ్చినట్టు ప్రజలంతా తమ ఆసుపత్రుల వైపే వస్తారని వారి ఆలోచన అని కొంతమంది వాఖ్యానిస్తున్నారు. అదే గనక జరిగితే మొదట్లో కొంతకాలం సేవలు చేసినట్లే చేసి, వైద్యం ఖరీదైనదిగా మారుస్తారని భయాన్ని మేధావులు వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు సేవ చేసే వ్యక్తిగా ఆర్‌ఎంపి లు ఉన్నారని, వీరిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనని పలువురు స్వచ్ఛంద సంఘాల బాధ్యులు అంటున్నారు. ఇక ఆర్‌ఎంపీలు నిబంధనలను తుంగలో తొక్కి కమిషన్లకు కక్కుర్తిపడి పెద్దాసుపత్రులుగా క్లినికల్ నడుపుతున్నారంటూ క్వాలిఫైడ్ ఆరోపిస్తున్న మాట వాస్తవమే. వందలో ఒకరో, ఇద్దరో చేసిన తప్పులకి ఆర్‌ఎంపి లందరినీ ఒకే గాటన కట్టి ఆ వ్యవస్థనే నిర్మూలించాల నుకోవ డం చారిత్రక తప్పిదం అవుతుందని క్వాలిఫైడ్ సంఘాలు గుర్తించాల్సిన అవసరం ఉంది. మరీ అదుపుతప్పి వ్యవహరిస్తున్న ఆర్‌ఎంపీలను కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉందనేది అందరూ ఒప్పుకునేదే. కానీ ఇదే సాకుగా జరుగుతున్న వ్యవహారాలు మాత్రం సరి కావని పలువురి అభిప్రాయం. యాంటీబయాటిక్స్, డ్రెస్సింగ్, ఇంజక్షన్లు ఇదే క్వాలిఫై డాక్టర్లు తమ ఆసుపత్రులలో పిస్క్రిప్షన్ గా రాసి ఆర్‌ఎంపీల వద్ద వేసుకోండని చెప్పినప్పుడు ఈ రూల్స్ అన్ని ఎటు పోతున్నాయని అని కూడా మేధావులు ప్రశ్నిస్తున్నారు. ఇక ఆర్‌ఎంపీల భవిష్యత్తు కోసమై మూడు నాలుగు రోజులలో తెలంగాణ రాజధాని హైదరాబాదులో కీలక సమావేశం ఏర్పాటు చేసే దిశగా ఆర్‌ఎంపి సంఘాలు ముందుకు వస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దాదాపు యాభై వేల మంది ఆర్‌ఎంపీలు ఉన్నట్టు సంఘాయి గుర్తించి ఛలో హైదరాబాద్ పిలుపునివ్వనున్నారు. ఇదే గనక జరిగి ఆర్‌ఎంపీలు తమ కుటుంబాలతో సహా రోడ్డుపైకి వస్తే భారీగా రాజకీయ నాయకులు సైతం ఈ ఆందోళనలలో పాల్గొననున్నారని సమాచారం.

నెక్స్ట : కమీషన్లు అలవాటు చేసిందెవరు...?

# తెలంగాణలో మరో పదిరోజుల్లో ఫలితాలు

హైదరాబాద్:

తెలంగాణలో పదోతరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు మరో 10 రోజుల్లో వెలువడే అవకాశం ఉంది. ఎన్నికల సంఘం నుంచి అనుమతి రావడంతో ఫలితాల వెల్లడికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. టెన్త్ జవాబపత్రాల మూల్యాంకన పక్రియ ఏప్రిల్ 20తో ముగిసింది. ఫలితాలను డీకోడిరగ్ చేయడానికి మరో వారంరోజులకు పైగా సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో 10 రోజుల్లో ఈ పక్రియ అంతా పూర్తిచేసి ఏప్రిల్ 30న ఫలితాలను వెల్లడిరచాలని అధికారులు భావిస్తున్నారు. ఒకవేళ ఏప్రిల్ 30న కుదరని పక్షంలో మే 1న పదోతరగతి ఫలితాలను వెల్లడిరచే అవకాశం ఉంది. ఎన్నికల కోడ్ దృష్ట్యా మంత్రులుకాకుండా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం వీటిని విడుదల చేయనున్నారు. ఈ ఏడాది మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదోతరగతి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 2,57,952 మంది బాలురు కాగా.. 2,50,433 మంది బాలికలు ఉన్నారు. ఏప్రిల్ 3 నుంచి పదోతరగతి జవాబపత్రాల స్పాట్ వాల్యూయేషన్ పక్రియ మొదలైంది.

# ప్రకాశ్‌గౌడ్‌ను వారించిన కెటిఆర్

### కాంగ్రెస్‌లో చేరకుండా అడ్డుపుల్ల

హైదరాబాద్: రాజేంద్రనగర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కాంగ్రెస్‌లో చేరడంపై సందిగ్ధత నెలకొంది. పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ ఆయనను బుజ్జగించి, వెనక్కి తగ్గేలా చేశారని ప్రచారం సగుతోంది. దీంతో ఆయన కాంగ్రెస్‌లో చేరే నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గౌడ్ కాంగ్రెస్‌లో చేరతారంటూ గత కొద్దిరోజులుగా వినిపించిన వార్తలకు బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్‌లో చేరికపై ప్రకాష్ గౌడ్ సుముఖత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ వార్తలపై వెంటనే స్పందించిన బీఆర్‌ఎస్ అధిష్టానం ఆయనతో చర్చలు జరిపింది. ఎమ్మెల్యేతో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. కేటీఆర్‌తో భేటీ అనంతరం ప్రకాష్ గౌడ్ మనసు మార్చుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ప్రకాష్ గౌడ్ చేరిక వాయిదా వాడిన్లట్లైంది. అయితే ఎమ్మెల్యేకు చెందిన వ్యతిరేక వర్గం మాత్రం కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంది.

# పెరిగేది కొండంత... దిగేది గోరంత

హైదరాబాద్:

బంగారం కొనుగోలుదారులకు గుడ్ న్యూస్.. ధరలు భారీగా పెరుగుతున్న క్రమంలో స్వల్పంగా దిగి వచ్చాయి. గత కొన్ని రోజులుగా రాకెట్ వేగంతో పరుగులు పెడుతున్న పసిడి ధరలకు బ్రేక్ పడిరది. దీంతో పసిడి ప్రియులకు కాస్త ఊరట లభించింది. సామాన్య జనాలకు అందకుండా కొండెక్కి కూర్చుకున్న ధరలు దిగి వచ్చాయి. ఏప్రిల్ 22వ తేదీ సోమవారం బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. 22 క్యారెట్ల తులం బంగారంపై రూ.500 తగ్గగా, 22 క్యారెట్ల తులం బంగారంపై రూ.550 తగ్గింది. ఇక కిలో వెండిపై రూ.1000 తగ్గింది. తాజా తగ్గుదలతో తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,550 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,690గా ఉంది. విజయవాడలోనూ ఇవే ధరలు ఉన్నాయి. దేశరాజధాని ఢల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,790 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,840గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబై, బెంగళూరు, కోల్ కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,790 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,840గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.68,450 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.74,670గా ఉంది. ఇక, తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ధర రూ.89,000గా ఉంది. ఇక, ఢల్లీ, ముంబైలో కిలో వెండి ధర రూ.85,500 ఉండగా.. బెంగళూరులో రూ.86,000, చెన్నైలో రూ.89,000గా ఉంది.

# పంచాయతీల్లో గాడి తప్పిన పాలన

పెద్దపల్లి ప్రతినిధి, నినాదం:


పెద్దపల్లి జిల్లాలోని 14 మండలాల్లో 266 గ్రామపంచాయతీలున్నాయి. సర్పంచుల పదవీకాలం గత జనవరి నెలాఖరుతో ముగిసిపోయింది. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. ఎంపీడీవోలు, తహసిల్దార్లు, వ్యవసాయ అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఇతర అధికారులకు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులుగా నియమించారు. కాగా సదరు అధికారులు సొంత శాఖకు సంబంధించిన పని ఒత్తిడితోనే గడిచి పోతుండగా పంచాయతీల్లో పాలన పై దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారు. ఎప్పుడో ఓసారి పంచాయతీ కార్యాలయాలకు వెళ్లి వస్తున్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై పర్యవేక్షణలోపిస్తోంది. జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న కార్యదర్శుల్లో అధిక శాతం స్థానికంగా ఉండడం లేదు. ఇతర ప్రాంతాల నుంచి తాము పని చేసే పంచాయతీలకు రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళతారో తెలియని పరిస్థితి నెలకొంది. కొందరు కార్యదర్శులు ఇష్టానుసారం విధులకు హాజరవుతున్నారు. సర్పంచులు ఉన్న సమయంలో కార్యదర్శుల పనితీరుకు ఇప్పుడు తేడా కనిపిస్తోందని పలు గ్రామాల ప్రజలు తెలిపారు. అడిగేవారు లేరన్న భావనతో కార్యదర్శులు సమావేశాలు, కార్యాలయ పనుల పేరుతో అందుబాటులో ఉండడం లేదని పలు గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. పర్యవేక్షణ లోపించడంతోనే ఈ పరిస్థితి నెలకొందని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రత్యేక అధికారులు కనీసం రెండు మూడు రోజులకు ఒకసారి కూడా తమకు అప్పగించిన పంచాయతీలకు వెళ్లడం లేదన్నది కాదనలేని వాస్తవం.

**పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానం:**

జిల్లాలోని పంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణ గాడి తప్పింది. డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపరచకపోవడంతో కంపు కొడుతున్నాయి. కొన్నిచోట్ల కాలువలు చెత్తా,చెదారం, పిచ్చి మొక్కలతో నిండి ఉనికి కోల్పోతున్నాయి. డ్రైనేజీల్లో ఎక్కడికక్కడ నిలిచిపోతున్న మురుగునీరు, నివాసాల మధ్య మురుగు నీరు గుంతలు దర్శనమిస్తున్నాయి. జిల్లాలోని అధిక పంచాయతీల్లో ఇలాంటి సమస్య నెలకొన్నది. పారిశుధ్య సమస్యతో దోమల బెడద పెరుగుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలను శుభ్రపరచడం ఎప్పుడోసారి ఉంటుందని పలు గ్రామాల ప్రజలు తెలిపారు. గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య పనుల సంబంధించి డీఎస్ఆర్ ( డైలీ సానిటేషన్ రిపోర్ట్ ) నమోదు చేయాల్సి ఉన్నా ప్రహసనంగా మారిందనే విమర్శలు ఉన్నాయి. మండలాల్లో కార్యదర్శుల పనితీరును పరిశీలించేందుకు ఎంపీవోలు ఉన్నా ప్రశ్నార్ధకంగానే మారుతుంది. ఇదిలా ఉంటే ఇటీవల పెద్దపల్లి డీపీవో ఆశాలత మంథని మండలం సూరయ్య పల్లి గ్రామాన్ని సందర్శించారు. తాగునీటి సమస్యతో పాటు మురికి కాలువలు పరిశీలించారు. పరిశుద్ధ్య మెరుగుకు చర్యలు తీసుకోవాలని డీపీవో ఆదేశించినా స్థానిక కార్యదర్శి ఇప్పటికీ పట్టించుకోకపోవడం విశేషం. జిల్లాలో కార్యదర్శుల పనితీరు ఎలా ఉందో చెప్పడానికి ఇదో ఉదాహరణ. రౌతు మెత్తనైతే గుర్రం మూడు కాళ్లపై పరిగెడుతుందనే సామెత గుర్తుకొచ్చేలా జిల్లాలోని పంచాయతీల్లో కార్యదర్శులు పనితీరు ఉందనే విమర్శలు ఉన్నాయి.

### తాగునీటి సరఫరా నిర్వహణపై పట్టింపేది?

గ్రామపంచాయతీల్లో తాగునీటి సరఫరా గాడి తప్పుతోంది. కార్యదర్శులు పట్టించుకోకపోవడంతో పంచాయతీల్లో నీటి సరఫరా బాధ్యతలు నిర్వర్తించే



సిబ్బందిపై అజమాయిషీ లేకుండా పోతుంది. ట్యాంకులను శుభ్రం చేయడం నిర్దేశించిన మేరకు జరగడం లేదు. పైప్ లైన్ లీకేజీలతో తాగునీరు కలుషితమవుతున్నా పట్టించుకోని పరిస్థితి పలుచోట్ల నెలకొన్నది. వాటర్ ట్యాంకుల ఓవర్ ఫ్లో వల్ల నీరు దుర్వినియోగమవుతోంది. నీళ్ల ట్యాంకులో వద్ద అశుభ్ర వాతావరణం నెలకొన్న పరిస్థితి పలుచోట్ల దర్శనమిస్తోంది. మరోవైపు వీధి దీపాల నిర్వహణ కొరవడింది. పగటి వెలుగులు చాలాచోట్ల కనిపిస్తున్నాయి.

నినాదం

## సంపాదకీయం

# సర్వేలపై ఎన్నికల సంఘం స్పందిచాల్సిందే !

పార్లమెంటుతో పాటు..కొన్న రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో నేతలు దూసుకు పోతున్నారు. ఎండల వేడిమి తరుముతున్నా..నేతలు ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. ఈ నెలరోజులు కష్టపడితేనే అధికారం దక్కుతుందని వారికి తెలుసు. అందుకే అలవికాని హామీలు గుప్పిస్తున్నారు. నగదు బదిలీలపై ఇష్టం వచ్చినట్లు హామీలు ఇస్తున్నారు. అధికారమే లక్ష్యంగా ఓటర్లను ప్రలోభ పెడుతున్నారు. దీనికితోడు ఎన్నికల వేళ.. పార్టీలు, అభ్యర్థులకు అనుకూలంగా సర్వేలు వెలువరిస్తున్నాయి. పార్టీలకు అనుకూలంగా సర్వేలు వస్తున్నాయి. ఫలానా పార్టీ విజయం సాధిస్తుందనో లేక..ఫలానా వ్యక్తి గెలుస్తాడనో సర్వేలు పుంఖానుపుంఖాలుగా వార్తలను వెదజల్లుతున్నాయి. యూట్యూబర్లు ఎవరికి వారు తమకు అనుకూలంగా ఉన్న రీతిలో ప్రచారం సాగిస్తున్నారు. ప్రధానంగా కేంద్రంలోమోడీ నేతృత్వంలోని ఎన్డి 400సీట్లు దక్కించుకుంటుందని కొందరు..కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని కొన్ని సర్వేలు వెల్లడిస్తున్నాయి. సర్వేలన్నీ ఆయా పార్టీలు తమకు అనుకూలంగా చేయించుకుంటున్నవే తప్ప మరోటి కాదు. ఒక్కో ఎంపీ నియోజకవర్గంలో కనీసం 15 లక్షల ఓటర్లు ఉంటే..కేవలం ఓ 5 వేల మందిని కూడా ప్రశ్నించకుండానే సర్వే నివేదికలు తయారు చేస్తున్నారు. కనసీం 5వేల మందినైనా సర్వే చేస్తున్నా రా అంటే అదికూడా అనుమానమే. దీనిని పార్టీల గ్రూపుల్లో విపరీతంగా ప్రచారం చేయిస్తున్నారు. సామాజిక మాధ్యమాలు విస్తరించిన వేళ..ప్రచారాలకు ప్రాధాన్యం పెరిగింది. మీడియా చానెల్స్, కేంద్ర ఇంటెలిజెన్స్ పేరుతో ఫేక్ సర్వేలూ వ్యాప్తి చేస్తున్నారు. ఇలాంటి వాటిని కట్టడి చేయడంలో కేంద్ర ఎన్నికల సంఘం విఫలం అయ్యింది. సర్వేలపైనా కట్టడి చేయవలిసిందే. వాటిపై ఆంక్షలు ఉండాల్సిందే. లేకుంటే ప్రజల్లో ఓ రకమైన ఫోబియా సృష్టించే పరిస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే ప్రజలు ఎవరికి ఓటేస్తారో తెలియదు. ఎవరికి ఓటేయాలో ఆలోచించుకునే అవకాశం కూడా ఇవ్వకుండా..వారి అభిప్రాయాలను కూడా వీరే వెల్లడిస్తు న్నారు. ఎందుకంటే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో దేశంలో, రాష్ట్రంలో నిత్యం సర్వే రిపోర్టుల పేరుతో ప్రజల్లో ఓ రకమైన భావజాలం నింపే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ సర్వేలు ఎపుడు చేశారో, ఏ ప్రాంతాల్లో చేశారో, ఎంత మందితో మాట్లాడారో కూడా అర్థం కావటం లేదు. ఇలా చేయడం అనుకూల మైనా, ప్రతికూలమైనా ఎలాంటి ప్రభావం చూపుతుందో అన్న భయంతో నేతలు తలలు పట్టుకుంటున్నారు. కేవలం 5 వేలలోపు మందితో మాట్లాడి ఫలానా నియోజకవర్గంలో ఫలానా పార్టీదే విజయం.. పలనా అభ్యర్థే గెలుస్తున్నాడంటూ సర్వే రిపోర్టులను సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేస్తున్నారు. కొన్ని యూట్యూబ్ చానెళ్లు వీటిని ప్రసారం చేస్తూ పోటీ చేస్తున్న అభ్యర్థులకు కొత్త తల నొప్పులు తెస్తున్నాయి. ఇందులో నిజమెంతో..అబద్దమెంతో..అభూతకల్పనలు ఇంకెంతో తెలియక నేతలు అయోమయం చెందుతున్నారు. కొన్ని సర్వే ఏజెన్సీలు రాజకీయ పార్టీలకు అనుకూలంగా ఎన్నికల సమయంలో విడుదల చేస్తూ ఇస్తున్నాయి. ఇక ప్రముఖ మీడియా చానెల్ సర్వే రిపోర్ట్ అంటూ సోషల్ మీడియాలో పార్టీలకు చెందిన మీడియా బాధ్యులు కూడా ఫేక్ సర్వే రిపోర్టలను రెడీ చేసి సర్క్యులేట్ చేస్తున్నారు. ఈ చానెల్స్ కు ఉన్న క్రెడిబిలిటీతో వీటిని పబ్లిక్ ను ఈజీగా నమ్మించ వచ్చన్న ఉద్దేశంతో ఇలా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటివన్నీ ఫేక్ అని తెలిసినా ఎన్ఇనకల సంఘం ఇప్పటి వరు వీటిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రాష్ట్రంలో ఒక్కో లోక్సభ నియోజకవర్గంలో కనీసంగా 15లక్షలకుపైనే ఓటర్లు ఉన్నారు. దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గమైన మల్కాజ్ గిరిలో అయితే సుమారు 32 లక్షల ఓటర్లు ఉంటారు. యూత్, మహిళలు, కార్మికులు, రైతులు, వృద్ధులు, డైలీ వర్కర్లు, సెటిలర్స్, ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చిన వాళ్లు ఇలా ఎన్నో వర్గాల ఓటర్లు ఉండగా కేవలం 5వేల మంది శాంపిల్స్ తో సర్వే చేసి ఓటర్లు ఇలాగే జడ్జిమెంట్ ఇస్తున్నారని చెప్పటం ఎంతవరకు సబబు. ఇదంతా అభ్యర్థులను ప్రభావితం చేయడంతో పాటు, ఓటర్లను మాయలో పడేయమే అవుతుంది. ఇది కరెక్ట్ కాదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అన్ని వర్గాల ఓటర్లతో మాట్లాడకుండా, నియోజకవర్గంలో ఏం సమస్యలు ఉన్నాయి, గత ఎంపీలు ఏ సమస్యలు పరిష్కరించారో..కొత్తగా ప్రజలు ఎలాంటి పరిష్కారం కోరుకుంటున్నారో ఇందులో ప్రతిఫలించ డం లేదు. నేతలు ప్రజలకు అందుబాటులో ఉన్నారా లేదా అన్న ప్రశ్నలు లేకుండానే సర్వేలు వదులుతున్నారు. ప్రస్తుత సర్వే రిపోర్ట్లు చూస్తుంటే ఇదంతా ఓ పద్ధతి ప్రకారం కొందరి మేలు కోసం చేస్తున్నా రన్న డొల్లతనం బయటపడుతోంది. రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇలాంటి ఉదాహరణలు ఎన్నో బయటకు వచ్చాయి. పోటీ చేయని పార్టీ అభ్యర్థి గెలుస్తున్నాడని సర్వే రిపోర్ట్ లు ఇవ్వడంతో అందరూ అవాక్కయ్యారు. ఇలాంటి ఫేక్ సర్వేలు, విశ్వసనీయత లేని సర్వేల వల్ల న్యూస్ ఏజెన్సీలకు విలువ ఉండటం లేదని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఇంటెలిజెన్స్ పేరుతో కూడా ఫేక్ సర్వే రిపోర్ట్లు బయటకు వస్తున్నాయి. ఇక ఈ సర్వేలను ప్రముఖ న్యూస్ చానెల్స్ టెలికాస్ట్ చేసినట్లు కూడా వీడియోలు క్రియేట్ చేసి పార్టీల గ్రూప్ లలో సర్క్యులేట్ చేస్తున్నారు. దీంతో ఆయా చానెళ్ల యాజమాన్యాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నాయి. ఇలాంటి సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం గట్టి నిర్ణయం తీసుకోవాలి. ఇలాంటి సర్వేలపై ఆంక్షలు విధించాలి. ప్రజలను తప్పుదోవ పట్టించే సర్వేలను బయటకు రాకుండా కట్టడి చేయాలి. లేకుంటే ప్రజాస్వామ్య భారంతలో వాటి వల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొన్ని సార్లు ప్రతికూల ఫలితాలు కూడా రావచ్చు. ఈ ఎన్నికలకుముందే త్వరగా ఇలాంటి సర్వేలను నిషేధిస్తూ..ఎన్ఇనకల సంఘం నిర్ణయం తీసుకోవాలి. లేకుంటే ప్రమాదం ఎదర్కోక తప్పదు.

# ఓరుగల్లు కోటపై పార్టీల దృష్టి

వరంగల్:




వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ప్రధాన పార్టీలె గెలుపు కోసం కసరత్తు చేస్తున్నాయి. వరంగల్ లోక్ సభ స్థానం ఎస్సీ రిజర్డ్వ కాగా, ఇక్కడ ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ నుంచి కడియం కావ్య, బీజేపీ నుంచి ఆరూరి రమేశ్, బీఆర్ఎస్ నుంచి మారపెల్లి సుధీర్ కుమార్ పోటీలో నిలిచారు. కాగా, పోలింగ్ తేదీ దగ్గర పడుతుండటంతో ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ప్రచారం ముమ్మరం చేశారు. కడియం కావ్య మార్నింగ్ వాక్ లు నిర్వహిస్తూ ప్రచారాలు చేస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సోషల్ మీడియా వింగ్తో పాటు పార్టీ వివిధ విభాగాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్ కూడా ప్రచార దూకుడు పెంచారు. ప్రత్యేకంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రచార రథాలు రెడీ చేయించి తిప్పుతున్నారు. బీఆర్ఎస్ నుంచి బరిలో నిలిచిన డాక్టర్ మారపెల్లి సుధీర్ కుమార్ మాత్రం పార్టీ మీటింగులకే పరిమితం కాగా, నామినేషన్ వేసిన తర్వాత నుంచి ప్రచార కార్యక్రమాలు హోరెత్తించనున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. ప్రధానంగా తమ పార్టీని వీడిన ఆరూరి రమేశ్, కడియం కావ్యలను ఓడిరచడమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రత్యేక దృష్టి సారించింది. మరోవైపు ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో ప్రధాన పార్టీలు ప్రచారంలో వేగం పెంచాయి. ఇప్పటికే నామినేషన్ల పక్రియ ప్రారంభం కాగా, అభ్యర్థులు ఓ వైపు జనాల్లోకి ఉరుకులు, పరుగులు పెట్టడంతో పాటు చేరికలు, నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. దీంతో వరంగల్ లో ప్రచార వేడి మొదలవగా.. ఎంపీ టికెట్ గెలవడమే లక్ష్యంగా ప్రధాన పార్టీల అగ్రనాయకులు ఓరుగల్లు బాట పడుతున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్, కాంగ్రెస్ తరపున సీఎం రేవంత్రెడ్డి వరంగల్ లో రోడ్డు షోలు, ప్రచార సభలు నిర్వహించనుండగా, ఏప్రిల్ నెలాఖరులో బీజేపీ అగ్రనేతలు పర్యటించనున్నారు. ఇలా ప్రధాన పార్టీల అగ్రనేతలు ఓరుగల్లు బాట పడుతుండటంతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కుతోంది. కడియం పార్టీ మార్పు తర్వాత కాంగ్రెస్, బీఆర్?ఎస్ మధ్య తీవ్ర వైరం ఏర్పడగా, ఎలాగైనా కడియంను ఓడగొట్టాలని గులాబీ పార్టీ కసిగా ఉంది. ఈ నేపథ్యంలోనే పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?ను వరంగల్ కు తీసుకొచ్చి ఇక్కడి పరిస్థితులను చక్కదిద్దుకోవాలని పార్టీ నేతలు భావిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 23న మాజీ మంత్రి కేటీఆర్ వర్ధన్నపేట కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని, కార్యకర్తలకు దిశా నిర్దేశర చేయనున్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ 28న వరంగల్ లో రోడ్డు షో నిర్వహించనున్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం 24న మడికొండలో నిర్వహించే ప్రచార సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనన్నారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కు చెందిన వారే ఉండటం, ప్రజల్లో కూడా సానుకూల స్పందన ఉందనే ఉద్దేశంతో ఇక్కడి నేతలున్నారు. ఈ తరుణంలో సీఎం సభ మరింత కలిసి వస్తుందనే భావనలో ఉన్నారు. వరంగల్ ఎంపీ సీటుపై ఆశలు పెట్టుకున్న బీజేపీ ఇక్కడికి పార్టీ అగ్రనేతలను తీసుకొచ్చే ప్లాన్ చేస్తోంది. ఈ నెల 24న బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్ నామినేషన్ వేయనుండగా, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వస్తారని అందరూ భావించగా, ఆయన పర్యటన రద్దయినట్లు తెలిసింది. దీంతో 25న కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ఇక్కడికి తీసుకొచ్చేందుకు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు ఈ నెల 27న ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ కు రానుండగా, ఆయనను వరంగల్ కు తీసుకురావాలని ఇక్కడి నాయకులు భావిస్తున్నారు.

# చెల్లిలికి వాటా ఇవ్వాలి.. అప్పు ఇవ్వడం ఏంటి



## వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు

కర్నూల్:
తన సోదరుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దంపతులు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డికి అప్పు ఇవ్వడం ఏపీలో హాట్ టాపిక్ అయింది. దీనిపై కాంగ్రెస్ కడప ఎంపీ అభ్యర్థి షర్మిల మాట్లాడుతూ.. జగన్ నాకు అప్పు ఇచ్చారు.. ఆ విషయం నేను అఫిడవిట్ లో చేర్చానని క్లారిటీ ఇచ్చారు. కర్నూల్ జిల్లాలో న్యాయ యాత్ర కొనసాగిస్తున్న వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. 'సమాజంలో చెల్లెలికి ఏ అన్న అయినా వాట ఇవ్వాలి. అది ఆడబిడ్డ హక్కు.. ఆడబిడ్డకు ఇవ్వాల్సిన హక్కు అన్నకు ఉంది. ఇది సహజంగా అందరూ పాటిస్తారు. కానీ కొందరు వ్యక్తులు చెల్లెళ్ళకు ఇవ్వాల్సిన ఆస్తి వాటాను తమ వాటాగా భావిస్తారు. తామేదో చెల్లెళ్ళకు గిఫ్ట్ గా ఇస్తున్నామని బిల్డప్ ఇస్తారు. ఒక్క కొసరు ఇచ్చి అదికూడా అప్పు ఇచ్చినట్లు కొందరు చూపిస్తారు. ఈ విషయం కుటుంబానికి, దేవుడికి తెలుసు ' అని ఆస్తిలో వాటా ఇవ్వకపోవడం, అఫిడవిట్ లో పేర్కొన్న అప్పులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'వివేకా పర్సనల్ లైఫ్ ను తప్పుగా చూపిస్తున్నారని, ఇది దారుణమన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితం ఉన్న నాయకుడు వివేకా. ఆయన సేవలు మీరు వాడుకున్నారు. అప్పుడు లేని పర్సనల్ లైఫ్ ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని వైసీపీ నేతల్ని షర్మిల ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రచారం కోసం వివేకా హత్య ను వాడుతున్నాం అనేది కరెక్ట్ కాదు' అన్నారు. నిందితులకు శిక్ష పడితే ఎవరూ రోడ్ల మీదకు వచ్చే వాళ్ళం కాదు. సోదరి సునీత రోడ్ల మీదకు వచ్చి న్యాయం కోసం కొంగుచాపేది కాదు. చిన్నాన్న వివేకా హత్య కేసు నిందితులు, హత్య చేయించిన వాళ్ళు ఒకే దగ్గర ఉన్నారు అని సీబీఐ స్పష్టంగా చెప్పింది. గూగుల్ మ్యాప్స్ అన్ని అవినాష్ రెడ్డి ఇంట్లోనే చూపుతున్నాయి. ఫోన్ కాల్స్ రికార్డ్స్ ఉన్నాయి. హత్యకు సంబంధించి డబ్బు లావాదేవీలు జరిగాయి. అన్ని ఆధారాలు అఃఎ దగ్గర ఉన్నాయి. సీబీఐ చెప్తేనే నాకు హత్య ఎవరు చేశారు అనే విషయం తెలిసింది. అవినాష్ రెడ్డి కాకుండా వేరే వాళ్ళు చేశారు అని సీబీఐ చెప్పలేదు. హత్య చేయించింది వాళ్ళే కాబట్టి అన్ని ఆధారాలు వాళ్ళే అని చెప్తున్నాయి. చిన్నాన్న వివేకా హత్యతో సునీత కుమిలిపోతోంది. ఇది ఆస్తుల కోసం కాదు.. పదవుల కోసం చేస్తున్న పోరాటం కాదని వైఎస్ షర్మిల అన్నారు. బాబాయ్ వివేకాను గొడ్డలితో దారుణంగా నరికి చంపి, హత్యను మభ్య పెట్టాలి అని చూస్తున్నారని తెగించి న్యాయం కోసం నిలబడ్డాం అన్నారు. రేపు మాకైనా, మా పిల్లలకు అయినా ఏమవుతుందో తెలియదు అంటూ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. న్యాయం కోసం మొండిగా పోరాటం చేస్తున్నాం, నాకు చంద్రబాబు తో అవసరం లేదన్నారు. నేను వైఎస్ఆర్ బిడ్డను, వేరొకరి స్పీచ్ పట్టుకొని చదవాల్సిన అవసరం లేదన్నారు.

# కేరళలో బర్డ్ఫ్లూ కలకలం

## అప్రమత్తం అయిన ప్రభుత్వం
## కోళ్ల దిగుమతులపై ఆంక్షలు

తిరువనంతపురం :
కేరళ రాష్ట్రంలో బర్డ్ఫ్లూ స్వైర విహారం చేస్తోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కేరళ నుంచి రాష్ట్రంలోకి ప్రవేశించే వాహనాలపై నిఘా వేశారు. ముఖ్యంగా కేరళ నుంచి కోళ్ళ దానా, కోళ్ళ ఉత్పత్తులు, కోడిమాంసం, కోడిగుడ్లు వంటివి సరఫరా కాకుండా అడ్డుకుంటున్నారు. కేరళ రాష్ట్రంలోని ఆలప్పుళా జిల్లాలోని కుట్టనాడులో బర్డ్ఫ్లూ కేసులు వెలుగు చూశాయి. ఈ కేసులు వచ్చిన కిలోమీటరు దూరంలోని కోళ్ళ ఫారాల్లో కోళ్ళతో పాటు కోళ్ళ ఉత్పత్తులను నిర్వీర్యం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కేరళ రాష్ట్ర సరిహద్దులకు ఆనుకునివున్న గ్రామాల్లో నిఘా పెట్టారు. ఇందులో భాగంగా రెండు రాష్ట్రాల మధ్య ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసి కేరళ నుంచి రాష్ట్రంలోకి ప్రవేశించే సరకు రవాణా వాహనాలను తనిఖీ చేస్తున్నారు. కేరళ నుంచి రాష్టానికి వచ్చే అన్ని రకాల కోళ్ళ ఉత్పత్తులను తిప్పి పంపుతున్నారు. రాష్ట్రంలో బర్డ్ఫ్లూ కేసులు ప్రబలకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే, కూరగాయలు, ఇతర కిరాణా సరకులతో వచ్చే వాహనాలను కూడా తనిఖీ చేస్తున్నారు. ఈ వాహనాల టైర్లకు క్లోరిన్ డై ఆక్సైడ్ అనే రసాయనాన్ని పిచికారి చేస్తున్నారు. ఇందుకోసం ఒక పశు సంవర్ధక శాఖ అధికారి, ఒక అసిస్టెంట్, క్రిమి సంహారిణి పిచికారి చేసే ఇద్దరు సిబ్బంది సరిహద్దుల్లోని చెక్ పోస్టుల వద్ద 24 గంటల పాటు నిత్యం విధుల్లో ఉంటున్నారు. కేరళ నుంచి కన్నియాకుమారికి వచ్చే వాహనాలను తనిఖీ చేసేందుకు వీలుగా కుమరి జిల్లా సరిహద్దుల్లో కూడా ప్రత్యేక చెక్ పోస్టులను తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. పడందాలు మూడు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్పోస్టులో గట్టి నిఘా పెట్టారు. ఇక్కడ మూడు బృందాలుగా పశుసంవర్ధక శాఖ అధికారులు డ్యూటీ చేస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో కోళ్ళపరిశ్రమకు పెట్టింది పేరైన నామక్కల్లోని కోళ్ళఫారాల్లో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. అన్ని కోళ్ళఫారాల వద్ద క్రిమిసంహార మందులను పిచికారి చేస్తున్నారు. ఈ ఒక్క జిల్లాలోనే దాదాపు ఆరు కోట్ల కోడిగుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. ఈ కోళ్ళఫారాలకు దాణా తీసుకొచ్చే వాహనాల టైర్లకు క్రిమి సంహార మందు పిచికారి చేసిన తర్వాతే లోనికి అనుమతిస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఒక్క బర్డ్ఫ్లూ కేసు కూడా నమోదు కాలేదని కోళ్ళఫారం యజమానులు అభిప్రాయపడుతున్నారు.

# ఇంటర్ తరవాత మూడేళ్ల లాకోర్సు

## అవకాశం ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు
## తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీం

న్యూఢిల్లీ:
ఇంటర్మీడియట్ లేదా 12వ తరగతి తర్వాత నేరుగా మూడేళ్ల లా కోర్సు (ఎల్ఎల్బీ) చదివేందుకు అవకాశం ఉండాలని అభ్యర్థిస్తూ దాఖలైన పిటిషన్పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇందులో ఆలోచించడానికి ఏం లేదని, ప్రస్తుత కోర్సు విధానం సరిగ్గానే ఉందని తేల్చి చెప్పింది. ఈ పిటిషన్పై విచారణ జరిపేందుకు నిరాకరించింది. ప్రస్తుతం.. డిగ్రీ పూర్తి చేసినవారు మూడేళ్ల లా కోర్సులో, ఇంటర్ లేదా 12వ తరగతి ఉత్తీర్ణులైనవారు అయిదేళ్ల లా కోర్సులో చేరడానికి అర్హులు. అయితే, ఇంటర్ తర్వాత నేరుగా మూడేళ్ల కోర్సుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటీని నియమించేలా కేంద్రం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఆదేశించాలని కోరుతూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ పిటిషన్ దాఖలు చేశారు. దీనివల్ల పేదలు, ముఖ్యంగా అమ్మాయిలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ పిటిషన్పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. 'మూడేళ్లు కూడా ఎందుకు..? హైస్కూల్ పూర్తవగానే నేరుగా లా ప్రాక్టీస్ మొదలుపెట్టేయండి' అంటూ పిటిషనర్పై ఆగ్రహం వ్యక్తం చేసింది. 'వాస్తవానికి న్యాయవిద్యకు ఐదేళ్ల కోర్సు కూడా తక్కువే. అయితే ప్రస్తుత విధానం సరిగ్గానే పనిచేస్తోంది. దీనిపై ఆలోచించడానికి ఏం లేదు. ఇక, ప్రస్తుతం జిల్లాస్థాయి న్యాయవ్యవస్థల్లో 70శాతం మంది మహిళలు ఉన్నారు. రానున్న రోజుల్లో మరింతమంది ఇందులో చేరుతారు' అని ధర్మాసనం స్పష్టం చేసింది. పిటిషన్ను ఉపసంహరించుకోవాలని ఆదేశించింది.

(ఆధ్యాత్మిక చింతన )

# తిరువణ్ణామలైలో నేడు గిరి ప్రదక్షిణం

చెన్నై: ఈ నెల 23వ తేదీ పౌర్ణమి సందర్భంగా తిరువణ్ణామలైలో గిరిప్రదక్షిణకు భారీ ఏర్పాట్లు చేశారు. అలాగే, అరుణాచలేశ్వర స్వామిని దర్శించుకునే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. 25 లక్షల మంది భక్తులు రావొచ్చని జిల్లా యంత్రాంగంతో పాటు ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకు తగినట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా తిరువణ్ణామలైకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా భారీ సంఖ్యలో ప్రత్యేక బస్సులు నడిపేలా రవాణాశాఖ దృష్టిసారించింది. ముఖ్యంగా, రాజగోపురం ప్రవేశద్వారం నుంచి ఆలయంలోకి అడుగుపెట్టే భక్తులకు ఉచిత దర్శనంతో పాటు ప్రత్యేక దర్శనం కూడా ఏర్పాటుచేసినట్టు ఆలయ అధికారులు తెలిపారు. గిరిప్రదక్షిణ చేసేందుకు 23వ తేదీ వేకువజామున 4.16 నుంచి 24వ తేదీన తెల్లవారుజామున 5.47 గంటల వరకు శుభ సమయమని ఆలయ అధికారులు తెలిపారు. అయితే, 23వ తేదీ మంగళవారం పగటిపూట గిరి ప్రదక్షిణ చేసే భక్తులు ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా, గిరిప్రదక్షిణ సాగే 14 కిలోమీటర్ల కొండ చుట్టూ గుర్తింపు కార్డులు, ముందస్తు అనుమతి పొందిన వారే అన్నదానాలు చేయాలని ఆయన కోరారు. 23వ తేదీ చిత్ర పౌర్ణమి కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 1200 బస్సులు నడిపేలా రవాణా శాఖ చర్యలు చేపట్టింది. ఇందుకోసం తిరువణ్ణామలై పట్టణంలో 9 తాత్కాలిక బస్టాండ్లను ఏర్పాటు చేశారు. చెన్నై నుంచి తిరువణ్ణామలై వచ్చే భక్తుల సౌకర్యార్థం బస్సులను దిండివనం బైపాస్ రోడ్డులో పార్కింగ్ చేసేలా ఏర్పాట్లు చేశారు. సేలం, తిరుపత్తూరు, ధర్మపురి, కృష్ణగిరి జిల్లాల బస్సులు చెంగం రోడ్డులో పార్కింగ్ చేసేలా, ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చే బస్సులు వేంగికాల అన్నా జంక్షన్ వద్ద పార్కింగ్ చేసేలా ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు. అలాగే, చెన్నై, వేలూరు, విల్లుపురం ప్రాంతాల నుంచి తిరువణ్ణామలైకు నడిపే ప్రత్యేక రైళ్ళ వివరాలను సోమవారం ప్రకటించనున్నారు. గిరి ప్రదక్షిణ మార్గంలో ఆటోల సహా ఇతర వాహనాలను అనుమతించరని పోలీసులు తెలిపారు. దివ్యాంగులకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు ఆలయ అధికారులు వెల్లడిరచారు.

## సునీత మహేందర్ రెడ్డి నామినేషన్ కు మద్దతుగా తరలిన గౌతమ్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు




**మల్కాజిగిరి, ఏప్రిల్ 22(నినాదం న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నామినేషన్ వేస్తున్న సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌతమ్ నగర్ చౌరస్తా నుండి కారు లలో ర్యాలీ గా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, వైనాల ప్రవీణ్, సంతోష్ రాందాస్, బాల్ రాజ్ యాదవ్, మోహన్ రాజ్, రాంచందర్, కన్నేమల్ల నాగరాజు, పివి సత్యనారాయణ, సిరిగిరి రాజు, శంకర్, రఘు యాదవ్, నరేష్, ఇస్తారి, సుమలత యాదవ్, పుష్ప లత, కనక లక్ష్మి, సుజాత, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పాత్రికేయుని పిల్లల వస్త్రాలంకరణ మహోత్సవం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 నినాదం న్యూస్:**
వికారాబాద్ జిల్లా నవపేట్ మండలం ఏక్ మామిడి గ్రామానికి చెందిన ముక్కు స్వప్న నర్సింగ్ రావు రాయల్ పోస్ట్ వికారాబాద్ జిల్లా పాత్రికేయుల పిల్లలు సహస్ర లక్షిత్ రావు నూతన వస్త్రాలంకరణ మహోత్సవం సోమవారం నాడు వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని బసంత్ ఫంక్షన్ హాల్లో స్వప్న నర్సింగ్ రావు దంపతుల ఆధ్వర్యంలో పాస్టర్ పవన్ కుమార్ సారథ్యంలో ఘనంగా జరిగింది. ఈ నూతన వస్త్రాలంకరణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఎస్సీ కమిషన్ చైర్మన్ ప్రీతం, వికారాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, హాజరై పిల్లలను కుమారి సహస్ర కుమారుడు మాస్టర్ లక్షిత్ రావు లకు దీవెనలు అందించారు. స్వప్న నర్సింగ్ రావు దంపతుల బంధుమిత్రులు వస్త్రాలంకరణకు హాజరై చిన్నారులను దీవించారు. వస్త్రాలంకరణ కార్యక్రమంలో కుమారి సరళ రీనా పాడిన పాటలు వస్త్రాలంకరణ కార్యక్రమంలో అందరినీ ఆకర్షించి అందరినీ ఆనందింప చేశాయి. ఈ నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా పాత్రికేయులు చుక్కయ్య, అల్లపురం శ్రీనివాస్, గైబులు, రాజు ప్రశాంత్ కుమార్, అంజి, నాగిరెడ్డి, నరేందర్,శ్రీనివాస్, కృష్ణ, కుమార్, మాణిక్యం, రాజు,నాయకులు యాదగిరి, అంజయ్య మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.


## మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలవబోతోంది



**మల్కాజిగిరి, ఏప్రిల్ 22(నినాదం న్యూస్)**
రానున్న పార్లమెంటు ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అన్నారు. ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని వసంత పూరి కాలని, వెంకటేశ్వర్ నగర్ ఏరియాలలో ఆదివారం కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి మద్దతు గా ఇంటిటింకి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో చంద్ర శేఖర్, బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, సీఎల్ యాదగిరి, ఉమేష్ సింగ్, బి కే, శ్రీనివాస్, సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, బ్రమ్మయ్య, వెంకు, జలెందర్ రెడ్డి, రత్నభూషణ్ రావు, కృష్ణం రాజు, బ్రమ్మ చారి, శంకర్ రావు, ఉపేందర్, రోజా రమణి, గద్వాల జ్యోతి, పద్మా, ఉపేందర్, కిషోర్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్ డ్రైవర్ పైన దాడి చేసిన వ్యక్తి పైన కేసు నమోదు

### - వికారాబాద్ టౌన్ సిఐ ఏ.నాగరాజు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 నినాదం న్యూస్ :** వికారాబాద్ జిల్లా వికారాబాద్ కేంద్రంలోని బస్టాండ్ లో 21.04.2024 నాడు వికారాబాద్ బస్టాండ్లో మధ్యాహ్న సమయంలో డ్రైవర్ రాములు భోజనం చేస్తుండగా ఒక వ్యక్తి తన దగ్గరికి వెళ్లి బస్సు ఎప్పుడు బయలుదేరుతుందని అడిగినాడు భోజనం చేస్తున్నాము ఒక ఐదు నిమిషాలు సమయం పడుతుందని రాములు సమాధానం చెప్పడంతో రాములపై ప్రయాణికుడు అకారణంగా చేయి చేసుకున్నాడు. డ్రైవర్ పై చేయి చేసుకున్న వ్యక్తిపై ఆర్టీసీ అధికారులు వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు అయింది. ఈ సందర్భంగా టౌన్ సిఐ నాగరాజు మాట్లాడుతూ వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్టీసీ డ్రైవర్ రాములు పైన నవాజ్ గంగారం కాలనికి చెందిన వ్యక్తి దాడి సంఘటన పైన కేసు నమోదు చేయడం జరిగిందని, ఎవరైనా ఆర్టీసీ ఉద్యోగులపైన దాడి చేస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని .దాడి పైన ఏదైనా సమాచారం ఉంటే డైల్ 100 కి కాల్ చేసి పోలీస్ అధికారులకు సమాచారం ఇస్తే వెంటనే పోలీస్ అధికారులు అందుబాటిలో ఉంటారని సిఐ నాగరాజు తెలియజేశారు.

## బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 – గాజులరామారం డివిజన్ పరిధిలోని మెట్ కాని గూడ, మారుతి నగర్, పెద్దమ్మ గడ్డ బస్తీలలో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ఇతర సీనియర్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసినది బిఆర్ఎస్ పార్టీ అయితే మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక చతికిల పడ్డది ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు.

### మల్కాజిగిరిలో బిజెపి నుంచి పోటీ చేసేందుకు

# ఈటెలను మించిన నాయకుడే లేడా...?

- కొడంగల్‌లో ఓడిన రేవంత్ రెడ్డిని మల్కాజ్గిరి ప్రజలు ఆదరిస్తే నియోజకవర్గానికి చేసింది ఏమిటి?
- బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి లోని ఎంఎం గార్డెన్స్ లో నిర్వహించిన దుండిగల్ మున్సిపాలిటీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కొడంగల్ లో ఓడిన రేవంత్ రెడ్డిని మల్కాజ్గిరి ప్రజలు ఆదరించి ఎంపీని చేస్తే ఎంత మేరా అభివృద్ధి చేశాడని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని ఏ ఒక్క ప్రాంతం అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లి అభివృద్ధి కుంటుపడిందన్నారు. బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ను మించిన నాయకుడు మల్కాజిగిరిలో లేడా? పార్టీ కోసం మొదటినుంచి పనిచేసిన ఏ ఒక్క నాయకుడు కనిపించలేదా? అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్, హుజురాబాద్ లో గెలవనోళ్లు, మల్కాజిగిరిలో గెలుస్తామంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలనీ ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో అయ్యేది ఏమీ లేదని, ఇందుకు నిదర్శనమే గత ఎన్నికల్లో ఎంపీగా గెలిచిన రేవంత్ రెడ్డియేనన్నారు. ఆయన ఎంపీగా గెలిచి నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని, అసలు మల్కాజ్గిరి ఎంపీ అయినందుకే నేడు తెలంగాణ రాష్ట్రానికి సీఎం అయ్యాడని, ఆయన ఎంపీగా ఉన్నప్పుడు ఎన్ని నిధులు ఖర్చు పెట్టారో ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇలాంటి నాయకుల మార్గదర్శకత్వంలో ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు భవిష్యత్తులో ఏదో చేస్తారనే ఆశతో ప్రజలు లేరని, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి అయిన రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, దుండిగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, కౌన్సిలర్లు శంబీపూర్ కృష్ణ, బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని వైద్యులకు హెచ్చరిక

- పరిమితికి మించి వైద్య సేవలు అందించకూడదు
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పాల్వన్ కుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 నినాదం న్యూస్:** వికారాబాద్ జిల్లా లోని ఆర్.ఎం.పి, పి.ఎం.పి లు తమ పరిమితికి మించి వైద్య సేవలు అందించకూడదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పాల్వని కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. ఆర్.ఎం.పి, పి.ఎం.పి లు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, పరిమితి కి మించి వైద్యం చేయకూడదని, వారు వైద్యం అందిస్తున్న కేంద్రంపై ప్రథమ చికిత్స కేంద్రం అని మాత్రమే ఉండాలని, ఈ ప్రథమ చికిత్స కేంద్రం లో పడకలు ఉండకూడదని మరియు ఎలాంటి శాంపిల్ మందులు, యాంటిబయోటిక్స్ వినియోగించ కూడదని తెలిపారు. ఆయుష్ వైద్యులు కూడా హాలోపతి వైద్యం చేయరాదని నిబంధనలు ఉల్లంఘించినట్లయితే %జశ్రీఱఅఱషశ్రీ జుర్ఖుఎశ్రీఅంష్ట్రఎవత్ ా్ష్ ం %2010 ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎంబిబిఎస్ మరియు అంత కంటే పై స్థాయి డిగ్రీ ఉన్న వారు మాత్రమే హాలోపతి వైద్యం చేయాలనితెలిపారు. హాలోపతి వైద్యం చేయుటకు అర్హత కలిగిన వైద్యులు తప్పనిసరిగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో నమోదు చేసుకున్న తర్వాత మాత్రమే ప్రాక్టీస్ చేయాలని తెలిపారు. జిల్లా పరిధిలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, డైగ్నోస్టిక్ సెంటర్ లు, Clinical Establishment Act -2010 ప్రకారం ఖచ్చితంగా రిజిస్టర్ చేసుకోవాలని మరియు స్కానింగ్ సెంటర్ ల నిర్వాహకులు, Gynaecologist \T PC&PNDT Act MTP Act ల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం లో నమోదు చేసుకున్న తర్వాత మాత్రమే ప్రాక్టీస్ చేయాలని లేని యెడల పైచట్టాల నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు మరియు క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రి పని వేళలలో ప్రైవేట్ క్లినిక్ లు నిర్వహిస్తున్నట్లయితే వారి పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని ఆసుపత్రులు %టఱతీవ ఝటవ్ఎ ఎముం-బతీవం% మరియు %దీఱశీ వీవసఱఝశ్రీ ఝిరేవ ఝఋస్త్రవఎవత్ వీఝుంబతీవం% తప్పక కలిగి ఉండాలని, ఆసుపత్రికి వచ్చే పేషెంట్స్ కు మరియు వారి సహాయకులకు స్పష్టంగా కనిపించే విదంగా ఆసుపత్రిలో అందించే సేవలు వాటి రెట్ల వివరాలు డిస్ప్లే చేయాలని తెలిపారు.

## దేవాలయం పునః నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్) :**
కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ లో శ్రీ కామాక్షి సమేత ఏకాంబరనాథ, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం పునః నిర్మాణ పనులకు ఆలయ ధర్మకర్తలు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాజీ కార్పొరేటర్ కే.ఎం.గౌరిష్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ గత 32 ఏళ్ల క్రితం మా నాన్న దివంగత కేఎం. పాండు ఆధ్వర్యంలో నిర్మించిన ఈ ఆలయం ఎంతో మహిమాన్వితంగా దినదినాభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ ఆలయ పునఃనిర్మాణ పనులను తిరిగి నా చేతులమీదుగా చేపట్టడం ఎంతో సంతోషంగా ఉన్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, బాలయ్య, రమేశ్ యాదవ, శ్రీనివాస్, బ్రిజేష్, యాదగిరి, సంజీవరెడ్డి, అక్బర్, నసీర్, వెంకటేష్, అజయ్, రమణారెడ్డి, మధు, భాస్కర్ రెడ్డి, శ్రీనాథ్, శివానంద్, మల్లేష్, నాగన్న, పాపిరెడ్డి, బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, నరేందర్, అరుణ, మనోహర, పుష్ప, నీలిమ, భాగ్య, రజియా, మైసమ్మ, మాణిక్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి మహేష్, ప్రధాన కార్యదర్శి ఖలీల్, ఆలయ కమిటీ చైర్మన్ సురేష్, ఉపాధ్యక్షులు నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్, నారాయణరెడ్డి, రఘునాథరెడ్డి, మధు, అరుణ్, కెవిఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## సునీతా మహేందర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి హాజరైన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్) :**
మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అంతాయ్ పల్లి నిర్వహించే కాంగ్రెస్ బహిరంగ సభకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆద్వర్యంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డితో కలిసి భారీగా కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్,ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి,నాగరాజ్ యాదవ్, సుబ్బరెడ్డి,తలారి సాయి ముదిరాజ్,మహేందర్,ఇతర ముఖ్యులు,ఆయా డివిజన్ కాంగ్రెస్ నాయకులు,సీనియర్ నాయకులు, యువ నాయకులు, ఇతర ముఖ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి వారు ఏర్పాటు చేసిన కుక్కల నియంత్రణ సిబ్బంది పనితీరు




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్) :**
ప్రధాన రహదారులు వీధులలో తిరగాడే కుక్కలు నియంత్రణ కొరకు కూకట్పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయం పరిధిలోని జిహెచ్ఎంసి ఏర్పాటు చేస్తున్న కుక్కల నియంత్రణ సిబ్బంది పనితీరును చూస్తే ప్రజలు ముక్కున వేలుసుకుంటున్నారు. వీధి కుక్కలను పట్టుకొని వెళ్లి వాటి నియంత్రణ కార్యాలయంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు వంటి చికిత్సలు చేస్తారు. వీటికోసం జిహెచ్ఎంసి వారు ప్రత్యేకంగా ఒక వాహనము కొంతమంది సిబ్బంద సైతం ఏర్పాటు చేసి ప్రతినిత్యం రహదారుల వెంట తిరిగాడే కుక్కలను వలలు వేసి పట్టుకొని వాటి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదేశానికి తీసుకువెళ్లాలి. కానీ వీటి కోసం ఏర్పాటు చేసిన సిబ్బంది తమకు కేటాయించిన వాహనంలో, టాప్ పైన చల్లని చెట్టు నీడను చూసుకొని వారి విధులు ముగిసే సమయం వరకు ఎంచక్కా ఏసీ ని తలదన్నే విధంగా చక్కని గాలి, హాయిని గొలుపే చెట్టు నీడన సేద తీర్చుకోవడం పరిపాటిగా మారింది. గాజులరామారం సర్కిల్ గాజులరామారం డివిజన్ మహదేవపురం అన్నపూర్ణ దవి ఆలయం వద్ద ఉన్న ప్రధాన రహదారి పక్కనున్న చెట్ల కింద ఈ సిబ్బంది ప్రతినిత్యం సేద తీర్చుకోవడం చూస్తుంటే వారి పనితీరుకు అద్దం పడుతుంది. వారు ఈ ప్రాంతానికి వచ్చే ప్రతిసారి చెట్ల కిందనే కాలము గడుపుతారు తప్ప కుక్కలను పట్టుకునే పాపాన పోరని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వారికి ఉద్యోగాలు అవసరమా అని అధికారుల తీరును తప్పుపడుతున్నారు. రోజుల తరబడి చెట్ల కిందనే సేద తీర్చుకుంటున్న సిబ్బందిని వారి పనితీరును గుర్తించని ఉన్నతాధికారులు ఉండడంబట్టే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు ఎండగడుతున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు కుక్కలను పట్టుకునే సిబ్బంది పనితీరుపై నిఘా ఏర్పాటుచేసి వారి విధులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## చలివేంద్రాలు ఏర్పాటు అభినందనీయం



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్) :**
వేసవి తాపాన్ని తీర్చుటకు చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని వాటిని ఏర్పాటు చేయుటకు ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థలు, వ్యవస్థలు అభినందనీయమని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ హెచ్ ఏఎల్ కాలనీ పరిధిలో స్థానికులు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించుటకు కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్లోని అనేక ప్రాంతాలలో అవసరమైన చోట చలివేంద్రాలు ఏర్పాటు చేయుటకు వ్యక్తులు స్వచ్ఛంద సంస్థలు మరింత ముందుకు రావాలని సూచించారు. డివిజన్ సీనియర్ నాయకులు కమలాకర్, డివిజన్ జనరల్ సెక్రటరీ నవాబ్, వీరన్న, సింగారం మల్లేష్ పాల్గొన్నారు.

## రంగారెడ్డి నగర్ డివిజన్ పంచశీల కాలనీకి చెందిన పలువురు బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరిక



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషికి ఆకర్షితులై కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ 127 డివిజన్ పంచశీల కాలనీ చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, డివిజన్ మాజీ వార్డ్ మెంబర్ విజయ్ భాస్కర్ రెడ్డి లు మిత్రబృందం 1500 మంది ఐడిపిఎల్ చౌరస్తా నుండి భారీ ఎత్తున ర్యాలీగా తరలివొచ్చి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ జైరాం, యువజన నాయకులు కెపి.విశాల్ గౌడ్, మొయిజ్, సీనియర్ కాంగ్రెస్, మహిళా నాయకులు, మైనారిటీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐనాయకులు, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### -ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**కాప్రా, ఏప్రిల్ 22(నినాదం న్యూస్):**
రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులతో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపును కోరుతూ సోమవారం మార్కండేయ నగర్ పద్మశాలి భవన్ లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎన్నికల ఇంచార్జ్ జహంగీర్ పాషా, సోమ శేఖర్ రెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి లు పాల్గొని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి మాట్లాడుతూ నా కోసం కష్టపడి, ప్రతి గడపకు తిరుగుతూ మీరే ఒక అభ్యర్థిగా అనుకొని ప్రచారంలో పాల్గొని నా విజయానికి కృషి చేసిన మీ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ, మరి అదే విధంగా మన ఉప్పల్ నివాసి మన పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీర్వాదంతో మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి ఎంచుకోవడం జరిగిందన్నారు. నా గెలుపుకు ఏ విధంగా అయితే కష్టపడి పని చేస్తారో అదే విధంగా మరి మన రాగిడి లక్ష్మారెడ్డి గారి కోసం కూడా పనిచేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు కు సూచించారు. అనంతరం ఎన్నికల ఇంచార్జి జహంగీర్ పాషా మాట్లాడుతూ ప్రాంతేతరులు మన మల్కాజిగిరి నియోజకవర్గంలో బరిలో ఉన్నారని, మన ప్రాంత వ్యక్తిని మనం గెలిపించుకోవాలని దానికి తగిన విధంగా కార్యాచరణ ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ప్రతి ఒక్కరు గడపగడప సందర్శిస్తూ ప్రచారంలో పాల్గొనాలని అలాగే గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు మన గెలుపుకు సహాయపడతాయన్నారు. సోమ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారంటీలను అమలుకు నోచుకోలేదని కాలయాపన చేస్తూ సమయం గడుపుతున్నారని, గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిగా నిలిపివేయబడ్డాయని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ సమయం నుండి గత 20 ఏళ్లుగా ఎంతో పటిష్టమైన పార్టీ నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకుందని పార్టీ కోసం కష్టపడి పనిచేసి నిస్వార్థంగా సేవలందించే గొప్ప నాయకత్వం బీఆర్ఎస్ పార్టీలో ఉందన్నారు. నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేశారు. ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, బేతాళ బాలరాజు, మనెమ్మ, లక్ష్మి నారాయణ పటేల్, మురళి పంతులు, శిరీష రెడ్డి, రహీమ్, నాయకులు పాల్గొన్నారు.



# ప్రజాభిమానంతో ప్రజాక్షేత్రంలో ఉంటా

**కారేపల్లి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):**
మీతోనే మా ప్రయాణం అంటూ నినాదాలు చేస్తూ, మా గుర్తు మా పార్టీ రాములు నాయక్ కే అని వైరా నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తేల్చి చెప్పారు. సోమవారం వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ నివాసంలో ఏన్కూర్ మాజీ మండల అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్ అధ్యక్షతన నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఐదు మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.



**ప్రజాభిమానంతో ప్రజాక్షేత్రంలో ఉంటా**
**- మాజీ ఎమ్మెల్యే**

ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ మాట్లాడుతూ..వైరా నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించి చరిత్ర సృష్టించిన ప్రజానీకానికి ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. 2018 ఎన్నికల్లో నేను ఓడించిన వ్యక్తినే 2023 మళ్లీ పార్టీ బీఫామ్ ఇచ్చారు. అయినా పార్టీని కట్టుబడి ఉండాలనే సంకల్పంతో ఎన్నికల్లో ప్రచారం చేయడం మీకందరికీ తెలిసిన విషయమే అయినా రెండో దఫా ఓడిపోయిన వ్యక్తి ని పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గా నియమించడం ఎంతవరకు సవాబు అని ఆవేదన వ్యక్తం చేస్తూ అత్యవసరంగా పార్టీని రాజీనామా చేయాల్సి వచ్చిందని అన్నారు. అందుకు కార్యకర్తలు అంతా నన్ను క్షమించాలని కోరారు. నియోజకవర్గ ప్రజలతోనే నా ప్రయాణం సాగిస్తానని, మీ వెంటే ఉంటూ ప్రతి సమస్యను నా సమస్యగా తీసుకుంటూ ముందుకు వెళ్తానని, ఎవరు కూడా ఆ ధైర్యపడోద్దని భరోసా కల్పించారు. భవిష్యత్తు రోజులు మనదే అని మీకు ఎప్పటికీ చేదోడు వాదోడుగా ఉంటానని హామీ ఇచ్చాను. నా రాజీనామాకు దారి తీసిన పరిస్థితులను కా ం్య క ం్ ల తో పంచుకున్నారు.

**మా పార్టీ మా గుర్తు రాములు నాయక్**
**- నాయకులు, కార్యకర్తలు**

వైరా నియోజకవర్గ సాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీపీలు, ఎంపీటీసీలు, మండల అధ్యక్షులు మాట్లాడుతూ..నియోజకవర్గ వ్యాప్తంగా మా గుర్తు మా పార్టీ మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ కే అని ముక్తకంఠంతో తెలియజేశారు. అదేవిధంగా రాములు నాయక్ అడుగుజాడల్లోనే మేమంతా ఉంటామని, మాజీ ఎమ్మెల్యే తీసుకునే నిర్ణయానికి మేమంతా కట్టుబడి ఉంటామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ తీసుకున్న ఈ నిర్ణయం ఎన్నికల ముందే తీసుకుంటారని ఎదురు చూసి నిరాశ చెందామని, ఇప్పటికైనా సరైన మంచి నిర్ణయం తీసుకున్నందుకు సంతోషంగా ఉందని తెలియజేశారు. వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, నాటి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లారని, రాజకీయాలకు స్వచ్ఛమైన రాజకీయాలకు శ్రీకారం పెట్టిన మంచి మనిషిని, అంతటి మంచి మనిషి అయినా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ ను బిఆర్ఎస్ పార్టీ అడుగడుగున అవమాన పరిచిందని గుర్తు చేసుకుంటూ సింగరేణి ఎంపీపీ మాలోత్ శకుంతల తో పాటు కార్యకర్తలు కన్నీళ్ళ పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో వైరా ఎంపీపీ వేల్పుల పావని, సింగరేణి ఎంపీపీ మాలోత్ శకుంతల, జూలూరుపాడు ఎంపీపీ లావుడియా సోని, ఏన్కూర్ మాజీ మండల అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు.

## రూ.2 లక్షల భీమా చెక్కు అందజేత



**ఇల్లందు, ఏప్రిల్ 22(నినాదం న్యూస్):**
అకాల మరణం చెందిన వ్యక్తి కుటుంబానికి ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం ద్వారా రూ.2 లక్షల భీమా చెక్?ను సోమవారం ఎస్బీఐ ఇల్లందు బ్రాంచి మేనేజర్? పీసీ ప్రధాన్? బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పట్టణంలోని నెం.2బస్తీకు చెందిన అనిల్? లోద్ పట్టణంలో ఎస్బీఐ వినియోగదారుల సేవా కేంద్రం ద్వారా మే,2023లో సోషల్? సేక్యూరిటి స్కీం అయినటువంటి ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన స్కీంలో రూ.430 కట్టాడంతో అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటంబానికి స్కీం ద్వార రావల్సిన రూ.2లక్షల చెక్కును అందజేసినట్లు ఆయన తెలిపారు. బ్యాంక్? ఎకౌంట్? ఉన్న ప్రతీ ఒక్కరూ సామాజీక భద్రత పథకాలను దగ్గరలోని ఎస్బీఐ వినియోగదారుల సేవా కేంద్రం నమోదు చేసుకోవాలని కోరారు. భీమా నమోదు చేసుకున్నట్లయితే వారి మరణాంతరం కుటుంబంకు భరోసా కల్పించినట్లవతుందన్నారు. ఎస్బీఐ వినియోగదారుల సేవా కేంద్రం నిర్వాహకుడు ఎండీ.గౌస్? పాషా,బ్యాంక్? అధికారులు పాల్గోన్నారు.

## వేపకుంటలో వైద్య శిబిరం ఏర్పాటు




**ఖమ్మం ఏప్రిల్22, ( నినాదం న్యూస్):**
వేపకుంట్ల గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం మంచుకొండ %ూఎజ% పరిధి లోవేపకుంట్ల గ్రామం నందు ఇంటి ఇంటి సర్వే వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది జ్వరాల కోసం సర్వే చేయడం జరిగింది. జ్వరాల నోటిఫై అవలేదు. కండరాల నొప్పులు ఉన్నవారికి పరీక్షించి చికిత్స చేయడం మరియు 15 మందికి రక్త నమూనాలను సేకరించి చికెన్ గున్యా మరియు డెంగ్యూ , రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఫ్యాక్టర్ కొరకు డిస్ట్రిక్ట్ ల్యాబ్ కి పంపడం జరిగింది.

## సివిల్ సర్వీస్ ర్యాంకర్ అలేఖ్యను సన్మానించిన కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్ 22, ( నినాదం న్యూస్ ):**
అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే సివిల్ సర్వీసెస్ పరీక్ష-2023 లో 938 వ ర్యాంక్ సాధించిన జిల్లాకు చెందిన సాయి అలేఖ్య సోమవారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సాయి అలేఖ్య ను అభినందించి సత్కరించారు. సాయి అలేఖ్య బోనకల్ మండలం, గోవిందాపురం (ఎల్) గ్రామ వాస్తవ్యులు కాగా, ఆమె తండ్రి పోలీస్ శాఖలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేయుచున్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, సాయి అలేఖ్య తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## వరి పంట కొత్త ప్రయోగం ద్వారా దిగుబడి అంచనా ప్రణాళిక



**ఖమ్మం ఏప్రిల్ 22, ( నినాదం న్యూస్):**
వరి పంట కోత ప్రయోగం ద్వారా దిగుబడి అంచనా వేసి ప్రణాళికను సిద్ధం చేయుట కోసం హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ అధికారుల బృందం సోమవార%శీ% ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గౌరారం గ్రామంలో పర్యటించింది. శ్రీనివాస రెడ్డి అనే రైతు సాగు చేస్తున్న వరి పంట పొలాన్ని పరిశీలించి 5 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పుతో వరి పంటను కోసి ప్రయోగం నిర్వహించారు. ఈ ప్రయోగంలో 9.760 కిలోల పంట దిగుబడి వచ్చిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమములో అర్థ గణాంక శాఖ అధికారులు రామభద్రం, ఉపగణాంక అధికారి కే వెంకట్రావు, గణాంక అధికారి కె. వెంకటేశ్వర్లు , ఉపగణాంక అధికారి శ్రీకాంత్ ,మండల గణాంక అధికారి రఘు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## గురుకులం పాఠశాలలో సీటు సాధించిన స్పందన

**ఆళ్లపల్లి ఏప్రిల్ 22 నినాదం న్యూస్:**
మండల పరిధిలోని ఎంపీపీఎస్ పెద్ద వెంకటాపురం పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న వజ్ర స్పందన గురుకుల పాఠశాల ప్రవేశ ఫలితాలలో 5వ తరగతిలో ఉత్తీర్ణత సాధించి, సీటును సంపాదించడం పాఠశాలకే గర్వకారణమని ప్రధానోపాధ్యాయుడు రాంబాబు అన్నారు. పాఠశాల విద్యార్థులకు ఉచితంగా గురుకులం పుస్తకాలు అందించారు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ నాణ్యమైన విద్యను బోధిస్తున్నారని అందుకు నిదర్శనం ఈ గురుకులం సీటు సాధించడం. మారుమూల ప్రాంతమైన పెద్ద వెంకటాపురం పాఠశాల నుంచి గురుకులం సీటు సాధించినందుకు పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు ప్రధానోపాధ్యాయుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్, సురేందర్, కళ్యాణి, కుమారి పాల్గొన్నారు.



## అద్భుతఫలితాలకు మూలం..
# శ్రీచైతన్య టెక్నో కరిక్యులం

**-ఐఐటీ, నీట్ మొదటి ర్యాంకులు ఈ ప్రోగ్రామ్స్ వల్లే**
**-ఏపీ పదవ తరగతి ఫలితాలలోశ్రీచైతన్య విజయభేరి**

సోమవారం విడుదలైన ఏపీ పదవ తరగతి 2024 ఫలితాల్లో శ్రీచైతన్య విద్యాసంస్థ అద్భుత ఫలితాలు సాధించింది. స్టేట్ టాప్ మార్క్ 600 కిగాను 598 మార్కుల తో ముగ్గురు, స్టేట్ సెకెండ్ టాప్ మార్క్ 597 మార్కులు ఆపైన 9 మంది విద్యార్థులు సాధించి అద్భుత విజయాన్ని నమోదు చేశారు. ఇంకా, 596 మార్కులు ఆపైన 24 మంది, 595 మార్కులు ఆపైన 55 మంది, 594 మార్కులు ఆపైన 123 మంది, 590 మార్కులు ఆపైన 524 మంది, 580 మార్కులు ఆపైన 2321 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సబ్జెక్టుల వారీగా చూసినప్పుడు 100 కి 100 మార్కులు సాధించిన విద్యార్థులు 7394 మంది ఉన్నారు. అంతేకాక 132 బ్రాంచిలకు పైగా 100కి 100శాతం ఉత్తీర్ణత పొందారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సీమ మాట్లాడుతూ, ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధించడానికి తమ స్కూల్ ప్రోగ్రాములు, ఆధ్యాపక, ఆధ్యాపకేతర సిబ్బంది విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం కారణమని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023 ఐఐటీ-జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్ పోటీ పరీక్షల్లో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో ఫస్ట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు మా శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులేనని గుర్తు చేశారు. అద్భుతమైన తమ టీచింగ్ ప్రోగ్రామ్స్ ద్వారానే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు.


THANNERU PRANATHI
Ht.No. 2425106162


CH V S CHANDRA
Ht.No. 2418106902



## సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల విస్తరణ పనులను పరిశీలించిన సంస్థ డైరెక్టర్లు





**మణుగూరు ఏప్రిల్ 22( నినాదం న్యూస్) :**
మణుగూరు సింగరేణి కాలరీస్ ఓపెన్ క్యాస్ట్ గనుల విస్తరణ పనులను సింగరేణి సంస్థ డైరెక్టర్లు ఎన్ వి కే శ్రీనివాసరావు ప్లానింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి స్థానిక జిఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో సోమవారం విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మణుగూరు సింగరేణి సంస్థ కు చెందిన ఓసి టు ఓసి ఫోర్ గనులను పరిశీలించి విస్తరణకు అనుకూలించే పరిస్థితులు కూడా స్థానిక అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. గనుల విస్తరణతో ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు అనువైన పరిస్థితులు అనుకూలిస్తాయని వారి పేర్కొన్నారు. గనుల విస్తరణ పనులు వల్ల వచ్చే భూమి సమస్యలు నిర్వాసితులు ఎదుర్కొంటున్న భౌగోళిక ఆర్థిక పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. గనులకు విస్తరణకు భూ సమస్య ప్రధానంగా ఉంటుందని దీనిపై వచ్చే సమస్యలను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు నిర్వహించి విస్తరణ పనులను వేగవంతంగా జరిగేటట్లు చూస్తామని వారు అన్నారు. వేసవి కాలం కావడంతో సింగరేణిలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణంలో కార్మికుల పట్ల అధికారులు తీసుకుంటున్న జాగ్రత్తలు సేఫ్టీ సూచనలు తప్పకుండా పాటించాల్సిన అవసరం ఉంటుందని వారి పేర్కొన్నారు. గనులలో అగ్ని ప్రమాదం సంభవించకుండా సేఫ్టీ సూచనలు ఎప్పటికప్పుడు పాటిస్తూ భద్రత చర్యలు చేపట్టాలని వారి అధికారులకు సూచించారు. రాబోవు సీజన్లో వర్షాకాలం ప్రారంభానికి ముందే ఉత్పత్తి లక్ష్యాలను పెంచుకొని వర్షాకాల సీజన్లో ఉత్పత్తి తగ్గిన దానికి అనుగుణంగా లక్ష్యాలను సాధించే విధంగా ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు. గనుల్లో పని చేసే కార్మికులు భద్రత చర్యలు పై ప్రత్యేక దృష్టి సారించాలని దానితోపాటు ఉత్పత్తి లక్ష్యాలను కూడా చేదించాల్సిన అవసరం ఉంటుందని వారు స్థానిక అధికారులకు సూచించారు. సంస్థలు బాగుండాలంటేనే కార్మికుల శ్రేయస్సు ముఖ్యంగా ఉండాలని కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఏ సంస్థ అయినా ఆరోగ్యంగా ఉంటుందని సూచనలు తప్పక పాటిస్తామని వారి ఈ సందర్భంగా తెలిపారు. సింగరేణి మొత్తంలో అదుగోత్పత్తి సాధనలో అగ్రగామిగా నిలిచిన మణుగూరు ఏరియా 2024 25 సంవత్సరాలుగా నిర్దేశిత లక్ష్యాలు 126.5 లక్షల టన్నులు టార్గెట్ గా నిర్ణయించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ టార్గెట్ లక్ష్యాలను సాధించేందుకు కార్మికులు అధికారులు సూపర్వైజర్లు సమిష్టి కృషితో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారి పేర్కొన్నారు. అనంతరం ఓసి టు సైట్ ఆఫీసులో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ డైరెక్టర్లు జిఎం దుర్గం రామచంద్ర రావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్క పౌరుడి బాధ్యతగా స్వీకరించి వాతావరణ కాలుష్యాన్ని నిరోధించాల్సిన అవసరం ప్రతి ఒక్క పౌరుడు మీద ఉంటుందని వారు పేర్కొన్నారు. సమావేశంలో ఏజీఎం వెంకటేశ్వర్లు ఓసి 2 ప్రాజెక్టు అధికారి లక్ష్మీపతి గౌడ్ డీజీఎం పర్సనల్ రమేషు వెంకటేశ్వర్లు రాంబాబు ఇంజనీర్లు వీరభద్రుడు డిజి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ
# ప్రత్యేక అధికారులు జవాబు దారితో ఉండాలి

**- అదనపు కలెక్టర్ సత్యప్రసాద్**

**ఖమ్మం, ఏప్రిల్ 22, ( నినాదం న్యూస్ ):**
గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు జవాబుదారితనంతో వ్యవహరించాలని, నూతన పంచాయతీ రాజ్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా, మల్టీ పర్పస్ వర్కర్ల వేతనాలు, వడగాలులు తదితర అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పారిశుద్ధ్యం పై చర్యలు తీసుకోవాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవిలో త్రాగునీటి సరఫరాకు అత్యంత ప్రాముఖ్యత నివ్వాలని, ఎక్కడ త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. త్రాగునీటి వనరులు గుర్తించి అందుబాటులో ఉంచాలన్నారు. బోర్లు ఫ్లషింగ్ చేయాలని, అవసరమగు మరమ్మతులు చేయాలని, పంప్ సెట్లు అన్ని పనిచేయునట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైతే ప్రయివేటు నీటి వనరులను లీజుకు తీసుకోవాలన్నారు. ట్యా%శీ%కర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేయాల్సిఉన్నచోట గ్రామ పంచాయతీల ట్యా%శీ%కర్లను వినియోగించాలన్నారు. నర్సరీలు, విద్యుద్దీపాలు, మురుగు కాల్వలు, అంతర్గత రహదారుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇంటిపన్నులు, లే అవుట్ అనుమతులు, నాలా ట్యాక్స్ సక్రమంగా వసూలు చేయాలన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ల వేతనాల విడుదలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. వడ్డ దెబ్బ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఉపాధి హామీ పనులు జరిగే చోట కూలీలకు అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. నీడ, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రత్యేక అధికారులు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## బొడ్రాయి ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**ఖమ్మం ఏప్రిల్22, ( నినాదం న్యూస్):**
బొడ్రాయి, ముత్యాలము తల్లులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారంఖమ్మం నియోజవర్గ పరిధిలోనిరఘునాధపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో మాజీ జెడ్పిటిసి వీరు నాయక్ ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నరసింహారావు, గ్రామ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల నిఘా నేత్రాల పునరుద్ధరణ..



**పెనుబల్లి ఏప్రియల్ 22( నినాదం న్యూస్) :**
పెనుబల్లి మండలంలో సిసి కెమెరాల పునరుద్ధరణ చేపట్టడంతో పోలీస్ల నిఘా నేత్రాలను పటిష్ఠం చేశారు. పెనుబల్లి మండలంలోని వియం బంజర్, గౌరారం , ముత్తగూడెం , లంకపల్లి గ్రామాలలో సిసి కెమెరాలను పునరుద్ధరణ చేపట్టి నిఘా వ్యవస్థను పెంచారు. గత కొంతకాలంగా మండల కేంద్రంతో పాటు పలు మేజరు పంచాయతీలలో గతంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు మూలనపడ్డాయి. వియం బంజర్ ఎస్ఐ గా కె వెంకటేష్ బాధ్యతలు చేపట్టిన తరువాత సిసి కెమెరాలను గాడిలో పెట్టి నిఘా ను పెంచారు. రెండు జాతీయ రహదారులకు జంక్షన్ గా వున్న వియం బంజర్ రింగ్ సెంటర్ తో పాటు రాష్ట్ర సరిహద్దు గా వున్న మండలానికి సిసి కెమెరాలను ఏర్పాటు చేసి 24గంటలు పరిశీలించేలా చర్యలు తీసుకున్నారు. ఎన్నికల సమయం కావడంతో స్వయంగా ఎస్హెచ్ఓ ఆధ్వర్యంలో వాహనాల రాకపోకలపై సిబ్బంది నిఘా వుంచారు.

## పినపాక నియోజకవర్గంలో బీభత్సం సృష్టించిన గాలి దుమారం



**మణుగూరు ఏప్రిల్ 22( నినాదం న్యూస్) :** పినపాక నియోజకవర్గం లో మణుగూరు పినపాక కరకగూడెం అశ్వాపురం బూర్గంపాడు మండలాల్లో ఆదివారం సాయంత్రం గాలి దుమారం బీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా వాతావరణం మార్పులు రావటం కారు మబ్బులు కమ్ముతూ ఉరుములు మెరుపులతో గాలి దుమారం తో పల్లె ప్రాంతాల్ని అతలాకుతులను చేసింది. ఈ దుమారం భీభత్సానికి పినపాక మండలంలో బయ్యారం జానంపేట మల్లారం గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అలాగే కరకగూడెం మండలంలో రేగళ్ల గ్రామంలో అటవీ ప్రాంతంలో మేతకు వెళ్లిన పశు వుల పై పిడుగుపాటు పడటంతో ఐదు పశువులు అక్కడే నేలకొరిగాయి. పూరిల్లు రేకుల షెడ్లు గాలి కొట్టుకొని పోవడంతో వాటి ప్రమాదం నుంచి ప్రజలు ఒకరినొకరు రక్షించుకున్నారు. ఈ గాలి దుమారం కారణంగా పెద్ద పెద్ద వృక్షాలు మణుగూరు నుండి ఏటూరి నాగారం వెళ్లే ప్రధాన రహదారిపై పడిపోవడంతో ఎక్కడికక్కడే ట్రాఫిక్ జామ్ అయిపోయింది. స్థానిక ఏడూళ్ల బయ్యారం పోలీసులు రంగంలోని దిగి పోక్లేన్లు జెసిబి లు సహాయంతో రోడ్డుకు అడ్డంగా పడిన వృక్షాలను తొలగించడంతో నాలుగు గంటల తరువాత ట్రాఫిక్కు క్లియర్ అయింది. అలాగే విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో అనేక గ్రామాలు రాత్రి నుంచి చీకట్లోనే మగ్గుతున్నాయి. విద్యుత్ శాఖ అధికారులు వాళ్ళ రిస్క్ టీమ్స్ యుద్ధ ప్రాతిపదికపై రాత్రి నుంచి విరామం లేకుండా శ్రమిస్తూ విద్యుత్ స్తంభాలని పునరుద్దించే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. దీంతో రాత్రి నుంచి విద్యుత్ సరఫరా లేక అనేక పరిశ్రమలు అత్యవసర పరిస్థితుల్లో జరిగే వివాహ వేడుకల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పిడుగుపాటుకు విద్యుత్ మెరుపులతో కొన్ని గ్రామాల్లో విద్యుత్ ట్రాన్ఫారాలు పేలిపోయినట్లు విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు. సాధ్యమైనంత త్వరలో విద్యుత్ సరఫరాను పునరుద్దించేందుకు తక్షణ చర్యలు చేపడుతున్నట్లు విద్యుత్ శాఖఅధికారులు తెలిపారు.

# ఊర చెరువులో మట్టి లూటీ...

- వాయిల సింగారంలో మట్టిని అమ్ముకుంటున్న దళారులు..
- గడిచిన 15 రోజులు ఆగని మట్టి దండ
- అడిగితే రైతుల కంటూ బుకాయింపు
- రైతుల పేరు చెప్పి ప్రైవేట్ పనులకు అమ్మకం
- వేలల్లో ఆదాయం ప్రభుత్వానికి పంగనామం..
- అధికారులకు ముడుపులు చెల్లించారు కాబట్టే కన్నెత్తి చూడటం లేదంటూ గ్రామస్తుల ఆరోపణలు...?
- గుంతల మయంగా మారుతున్న గ్రామ చెరువు

**కోదాడ, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
పంట పొలాలకు సాగునీరు అందించే చెరువుల మట్టి వ్యాపారులకు జేబులను నింపి పెడుతుంది.ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటిన నేపథ్యంలో చెరువులు పూర్తిగా ఎండిపోయాయి. చెరువులు ఎండడంతో దళారులు మట్టి దందాకు తెరలేపారు. అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామ ఊర చెరువులో గత 10 రోజులుగా ఎటువంటి అనుమతులు లేకున్నా అడ్డగోలుగా మట్టి అక్రమంగా తరలిస్తున్నారు. సుమారు 30 ట్రాక్టర్లతో, రెండు, మూడు జెసిబి లు పెట్టి మరి మట్టిని తోడుతున్నారు. ఈ మట్టి తోలకాలతో బావులను తలపించేలా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. అటుగా ఏమైనా పశువులు వెళ్లిన వర్షాల వల్ల చెరువు పూర్తిగా నిండి మత్స్యకారులు చేపల కోసం చెరువులో దిగినప్పుడు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సదరు దళారులు సంబంధిత అధికారులకు భారీ మొత్తంలోనే ముడుపులు చెల్లించి ఈ దందా కొనసాగిస్తున్నట్లుగా ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రైతుల తమ పంట పొలాలకు తోలుచుకుంటున్నారంటూ మభ్యపెడుతున్నారు. అసలు విషయం ఏమిటంటే రైతుల పేరు చెప్పి ప్రైవేట్



పనులకు ధారాళంగా మట్టి తోలకాలు జరిపి లాభాలు గడిస్తున్నారు.ఇక్కడ గమనించాల్సిన మరో విషయం ఏమిటంటే మట్టి దళారులు పద్ధతిగా తెల్లవారుజామున 3 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు, తిరిగి సాయంత్రం 5 గంటల నుండి రాత్రి ఇష్టానుసారంగా మట్టితోలకాల జరుపుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదు... మరి కండ్ల ముందే చెరువు మట్టి తోలకాల జరుగుతూ, కబ్జాలకు గురవుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. మరి చూడాలి ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుంటారో లేక ఎప్పటిలాగానే చూసి చూడనట్లుగా వదిలేస్తారో..

## బియ్యం చెల్లింపులపై అధికారులు నిఘా ఉంచాలి

- రైస్ మిల్లు ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు



**కోదాడ, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
అధికారులు ఎప్పటికప్పుడు మిల్లుల బియ్యం చెల్లింపులపై నిఘా ఉంచాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు ఆదేశించారు.కోదాడ మండల పరిధిలోని తమ్మర లోని శ్రీ ధనలక్ష్మి ఫార్ బాయిల్ రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్ రావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం నుండి పొందిన ధాన్యం మిల్లు చెల్లించిన సీఎంఆర్ బియ్యం ను దర్యాప్తు చేశారు. రైస్ మిల్లర్లు పెండింగ్ లేకుండా సీఎంఆర్ బియ్యం ను చెల్లించాలని ఆదేశించారు. సీఎంఆర్ బ్రియ్యం బకాయిలు ఉన్న మిల్లులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్డిఓ సిహెచ్ సూర్యనారాయణ రైస్ మిల్లర్లు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు

## తొలి నామినేషన్ దాఖలు చేసిన డాక్టర్ కడియం కావ్య

**పరకాల, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య తొలి నామినేషన్ సెట్ దాఖలు చేయడం జరిగింది. సోమవారం ఉదయం మొదటగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి , నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కేఆర్ నాగరాజు, దొమ్మటి సాంబయ్య లతో కలిసి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యలయంలో వరంగల్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.ఈ సందర్బంగా డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ లోక్ సభ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తొలి సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య కి సమర్పించినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి తనను ఎంపీగా గెలిపిస్తే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరే విధంగా విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ నగరానికి, తెలంగాణ రాష్ట్రానికి గడిచిన 10ఏళ్లలో బీజేపీ చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలు గమనించాలని కోరారు. రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలను సైతం అమలు చెయకుండా రాష్ట్రానికి మొండి చేయు చూపిన బీజేపీ పార్టీకి



ఎందుకు ఓటు వేయాలో ప్రజలు, మేధావులు, యువత ఆలోచించాలని తెలిపారు. బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అవినీతి, అక్రమాల చరిత్ర తెలిసిన వర్ధన్నపేట ప్రజలు ఎమ్మెల్యేగా తిరస్కరించారాని అలాంటి వ్యక్తిని ఎంపీ గా గెలిపిస్తే వరంగల్ లో అవినీతి, అక్రమాలు, భూ కబ్జాలు రాజ్యమేలుతాయని ఆరోపించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే ఏకైక లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పరకాల ఆర్ఎంపీల మద్దతు కాంగ్రెస్ పార్టీకే..

**కడియం కావ్య గెలుపే లక్ష్యంగా కృషి చేస్తాం..**

**పరకాల, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకే మా మద్దతు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించడమే మా ఏకైక లక్ష్యమని ఆర్ఎంపీల సంఘం తెలియజేశారు. సోమవారం పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి స్వగృహం నందు పరకాల ప్రాంత ఆర్ఎంపి డాక్టర్ల సంఘం మర్యాదపూర్వకంగా కలిసి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి కడియం కావ్య కి మద్దతు తెలియజేశారు. పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ ఆధ్వర్యంలో ఆర్ఎంపీలు మద్దతు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గన్నోజు శ్రీనివాస్ చారి , ఆర్ఎంపీ డాక్టర్లు సంఘం అధ్యక్షులు దొమ్మటి బాబురావు, ప్రధాన కార్యదర్శి జి. సర్వేశం, యాకుబ్ ,



ఉపాధ్యక్షులు సదన్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్ , కమిటీ సభ్యులు కడప రాజ్ కుమార్ మహేందర్ రమేష్ నాగరాజ్ పాషా, శ్రీధర్ ప్రశాంత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల సమన్వయంతో గ్రామ అభివృద్ధి చేయాలి

- ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు



**పరకాల, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
పరకాల మండలం మల్లక్క పేట గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో అన్ని శాఖల గ్రామ స్థాయి అధికారులు హాజరై తమ శాఖకు సంబంధించిన ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వారి సమస్యలను తెలుపగా సాధ్యమైనంత వరకు అతి త్వరలో సమస్యలు పరిష్కారం చేస్తామని యంపిడిఓ హామీ ఇచ్చారు.అలాగే గ్రామసభ కు హాజరు కాని ఏఈఓ, లైన్ మెన్, రేషన్ డీలర్, ఆర్.డబ్ల్యు.యస్ మొదలగు అధికారులపై తదుపరి చర్యల కొరకు జిల్లా కలెక్టర్ కి పంపించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఓరుగంటి శైలజ, ఏ.పీ.ఒ ఇందిర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరస్వామి, శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, విఓ, సీఏలు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు తిక్క పాల్, వాడికి మధుకర్ గంగోజుల విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**కేసముద్రం, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
కేసముద్రం మండలం గాంధీపురం గ్రామ పంచాయితి పరిధిలోని వెంకట్రాం తండాకి చెందిన హుస్సేన్ నాయక్ కుమారుడు వెంకటేష్ – తేజస్విని రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా నాయకులు గంట సంజీవ రెడ్డి,పీసీసీ సభ్యులు దశ్రు నాయక్,బండారు



దయాకర్, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, రామచంద్రు, కల్వల గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీను, కళ్యెం శ్రీనివాస్, ధారావత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మడికొండ బ్రదర్స్...



**పరకాల, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
పరకాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మడికొండ శ్రీను మరియు పరకాల పురపాలక సంఘం ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ ఇద్దరు బ్రదర్స్ బి ఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొమ్మటి సాంబయ్య ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే రేవూరి స్వగృహం నందు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. వారికి పరకాల శాసనసభ్యులు రేవురి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకిసాధారంగాఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గన్నోజు శ్రీనివాస చారి పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ అనిత రామకృష్ణ మరియు పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ క్రాంతి రమేష్ బొల్లె బిక్షపతి తిరుపతిరెడ్డి కొమరా రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ నూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న బలరాం నాయక్



**కేసముద్రం, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
కేసముద్రం మండల బేరువాడ గ్రామంలో దుర్గమ్మ నూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్. అలాగే కేసముద్రం మండల కల్వల గ్రామ శివారు భూక్యారాం తండాలో భూక్య సరోజ–హుస్సేన్ నాయక్ (లేటు) కుమారుడు వెంకటేష్ – తేజస్విని ల రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,టిపిసిసి సభ్యులు దస్రు నాయక్, మాజీ జడ్పీటీసీ బండారు వెంకన్న,సీనియర్ నాయకులు గంట సంజీవ్ రెడ్డి,బండారు దయాకర్,కదిరే సురేందర్,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మేకల వీరన్న యాదవ్,మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వెంకన్న, మాజీ ఎంపీటీసీ రవి, డోర్నకల్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ జూలకంటి సీతారాం రెడ్డి,బేరువాడ గ్రామ పార్టీ అధ్యక్షులు కొమరయ్య,కల్వల గ్రామ పార్టీ అధ్యక్షులు గండి శ్రీనివాస్,రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## జాతర సందర్భంగా మజ్జిగ, తాగునీరు పంపిణీ



**కోదాడ, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
కోదాడ మండలం రెడ్లకుంట గ్రామంలో సోమవారం శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ లింగమంతుల స్వామి వారు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా ఎండ తీవ్రత దృష్ట్యా దాహార్తి తీర్చడం కోసం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కనగాల నాగేశ్వరరావు 35 వేల రూపాయల ఖర్చుతో మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటిని అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు చేసిన సేవా కార్యక్రమాన్ని దేవాలయం వద్దకు వచ్చిన భక్తులు గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లెల రోశయ్య ,వెన్నె బోయిన శ్రీనివాసరావు, చిత్తలూరి శ్రీకాంత్ ,నారసాని శివ, నారసాని విజయ్ ,గోపి దేశి శివ, నారసాని హరీష్, మెండే నాగరాజు, మెండే వీరయ్య ,పర్షా నారాయణ ,చందర్లపాటీ ఉపేందర్, మల్లెల సీతారామయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి



**కోదాడ, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్నన పొంది, ప్రపంచ నలుమూలల తెలుగువారి సత్తా చాటిన స్వర్గీయ నందమూరి తారక రామారావు కు కేంద్ర ప్రభుత్వం వెంటనే భారతరత్న ప్రకటించాలని కోదాడ పట్టణంలో టిడిపి నాయకులు సోమవారం పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో... తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఉప్పుగండ్ల సరోజ, ఖమ్మం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ చంద్ర, కోదాడ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీనివాసరావు, గుడిమళ్ల నరసింహారావు, కోటి లక్ష్మి, గుడిమళ్ల దివ్య ,ప్రదీప్ కుమార్, రామారావు, విజయరామ్ పాల్గొన్నారు.

## దేశ సేవలో భాగస్వాములు కావాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
దేశ, సమాజ సేవలో ఎన్ సి సి విద్యార్థులు భాగస్వాములు కావాలని ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి. వెంకటేశులు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎస్ వి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఎన్‌సిసి విద్యార్థుల ఫేర్వెల్ డే కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఎంతోమంది విద్యార్థులు కళాశాల లో ఎన్ సి సి పూర్తి చేసి సిఐ, ఎస్ఐ కానిస్టేబుల్ స్థాయిలో వివిధ ఉద్యోగాలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. ఎన్ సి సి పరంగా కళాశాలకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు ఉందని తెలిపారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధమైన విద్యనభ్యసించి పుట్టిన ఊరుకు, దేశానికి,పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి కోఆర్డినేటర్ వడ్డానం శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సృజన, అధ్యాపకులు రాధిక నరేష్ , సాయి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల విముక్తికి సిపిఐ(ఎంఎల్) చారిత్రక అవసరం

**కేసముద్రం, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
మార్క్సిస్టు మహా ఉపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి మరియు, సిపిఐ (ఎం–ఎల్) 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న జెండాను ఆవిష్కన్న చేశారు ఈ సందర్భంగా సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న మాట్లాడుతూ 1969, ఏప్రిల్ 22న సీపీఐ, సీపీఎం పార్టీలు అనుసరించిన రివిజనిస్ట్,నయా రివిజనిస్ట్ విధానాలను తిరస్కరించి చంద్ర పుల్లారెడ్డి, చారు మజుందార్,తరిమేల నాగిరెడ్డి, దేవులపల్లి ల నాయకత్వం లో సీపీఐ ఎం–ఎల్ పార్టీ ని స్థాపించారని అన్నారు.పిడుతుల పక్షాన నిలబడి,దొరలు, పటేల్, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసినద ని అన్నారు. జీత గాళ్ల సమ్మె,కూలి రేట్ల పెంపు,సారా వ్యతిరేక పోరాటాలు జరిగాయని, భూ పోరాటాల ద్వారా లక్షల ఎకరాల భూముల ను ప్రజలకు పంచిపెట్టిం దని,పొడును గొట్టి గ్రామాలను నిర్మించిందని అన్నారు,ఈ క్రమంలో అనేక మంది విప్లవకారులు పీడిత ప్రజలకోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేశారని తెలిపారు. దేశంలో పీడిత ప్రజల విముక్తి సీపీఐ ఎం–ఎల్ ద్వారానే సాధ్యం అవుతుందని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. శ్రమకు తగిన ఫలితం రావాలని, ప్రజల మౌలిక సమస్యల పరిష్కరించబడా లని, ఒక మనిషి మరొక మనిషి దోపిడీ చేయని వ్యవస్థ కావాలని న్యూ డెమోక్రసీ పోరాడుతుందని ఆయన తెలిపారు. మార్క్సిస్టు మహాపాధ్యాయులు లెనిన్ జన్మదినం పార్టీ పుట్టిన రోజుగా నిర్వహించు కుంటున్నామని, ఆయన వివరించారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామిక వర్గం అడుగడుగునా దోపిడీకి అవమాన లకు గురవు తుందని, ఆయన అన్నారు. నరేంద్ర మోడీ సబ్కా వికాస్ నినాదం ఒక మాటల గారడి అని అన్నారు. భారతదేశం ప్రపంచంలోని 191 దేశాల జాబితాలో ఆకలి లో 107వ పర్యావరణంలో 108వ పత్రిక స్వేచ్ఛ లో 150 స్థానంలో ఉన్నదని యు ఎన్ డి పి వెల్లడించింద ని ఆయన తెలిపారు. సమస్త సంపద సృష్టించే రైతు, కార్మికుల వద్ద కేవలం మూడు శాతం మాత్రమే సంపద ఉందని ఆక్స్ఫాం నివేదిక వెల్లడించిం దని ఆయన తెలిపారు. మోడీ సర్కార్ లౌకిక విలువలని విస్మరించి, ప్రజాస్వామ్యాన్ని పాతర వేసి ఫాసిస్టు విధానాలతో పరుగులు తీస్తున్నారని ఆయన అన్నారు. కనుక కార్మికులు, రైతులు



ఐక్యంగా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి, సమ సమాజ స్థాపన కై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేసముద్రం సబ్ డివిజన్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ అన్నారం హనుమంతు సబ్ డివిజన్ నాయకులు చిట్టిమల్ల అశోక్ పిన్నోజు చంద్రమౌళి సజ్జనపు సరస్వతి బట్టు వెంకన్న చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

- జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**



అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ముందు జాగ్రత్తగా తీసుకోవాలని జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్ ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం వర్షానికి తడవకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ సూచనల మేరకు కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో పాటు, రైతులు సైతం అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా చూసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఎప్పటిధాన్యాన్ని అప్పుడే కొనుగోలు చేయాలని ,కొనుగోలు కేంద్రాలలో దాన్యాన్ని నిల్వ ఉండకుండా చూసుకోవాలని , కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే లారీల ద్వారా మిల్లులకు పంపించాలని సూచించారు.

## యువత గలమెత్తి బీజేపీని పాతాళంలో తొక్కాలి



**పరకాల, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
యువత గలమేత్తి బిజెపిని పాతాళంలో పాతిపెట్టాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య అన్నారు. సోమవారం పరకాల నియోజకవర్గ కేంద్రంలో వరంగల్ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ సన్నాహక సమావేశం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూమోడీ ప్రభుత్వాన్ని ఢిల్లీ నుండి తరిమి కొట్టాలి. 2కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన మోడీ 2లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు.

**బిజెపి అబద్దపు ప్రచారాలు నమ్మవద్దు**

ప్రభుత్వ సంస్థలను అమ్మే బిజెపి కావాలా.. దేశ అభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ కావాలో ఆలోచన చేయాలి అని అన్నారు. 5న్యాయలతో కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందుకు వచ్చిందిమహిళలు, యువకులు, శ్రామికులు, రైతులతో పాటు ప్రతీ ఒక్కరికి సమన్యాయం అందించాలన్నదే రాహుల్ గాంధీ లక్ష్యం. అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోలుగురి బిక్షపతి, ఇతర ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా లింగమంతుల స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

**కోదాడ, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**



కోదాడ మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో గంగా పార్వతీ సమేత లింగమంతుల స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం వేద పండితుల మంత్రోచరణ మధ్య, అశేష భక్త జనవాహిని సమక్షంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజుల నుండి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను దేవాలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. షడ్విద ఈతిబాధ నివారణర్థం సకల జన సంరక్షణర్థం విశ్వ మానవ కళ్యాణం కొరకు అంబికా పంచాయతన పూర్వక చండీయాగ మహెూత్సవములు గ్రామ పురోహితులు చల్లా గోపయ్య శాస్త్రి కొంకపాక రాధాకృష్ణమూర్తి శిశు బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో...ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జడ్పిటిసి మందలపు కృష్ణకుమారి శేష, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మాజీ సర్పంచ్ సాదినేని లీలా అప్పారావు, గంగవరపు లక్ష్మణరావు సుజాత, కనగాల నాగేశ్వరరావు రమాదేవి , దేవాలయ కమిటీ చైర్మన్ అమరబోయిన వెంకటేశ్వర్లు, యాదవుల కుల పెద్ద చిర్రా సైదులు, కమిటీ సభ్యులు చెర్ల నరసింహారావు, మెండే సత్యనారాయణ , మెండే శ్రీను, నరసాని వీరయ్య నరసాని గురు ప్రసాద్, అమరబోయిన రాముడు, భక్తులు పాల్గొన్నారు.

## పోస్టల్ ఇన్సూరెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా పోస్టల్ సూపరిండెంట్ వడ్లమూడి వెంకటేశ్వరరావు**

**కోదాడ, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**



టాటా ఏఐజి ప్రమాద బీమా కింద కేవలం 399 ప్రీమియం కడితే, 10 లక్షల రూపాయల బీమా పొందవచ్చని తపాల శాఖ సీనియర్ సూపరిండెంట్ వడ్లమూడి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన దేశబోయిన లక్ష్మీకాంత ఇటీవల పాము కాటుతో మృతి చెందారు.కాగా ఆమె 399 రూపాయలు చెల్లించి పోస్టల్లో టాటా ఏఐజి ప్రమాద బీమా చేయించుకోవడంతో,ప్రమాద బీమా కింద వచ్చిన 10 లక్షల రూపాయల చెక్కును మృతురాలి కుటుంబానికి పోస్టాఫీస్ అధికారులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాటా ఏఐజి ప్రమాద బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెయ్యి రూపాయల ప్రీమియం కడితే, ప్రమాద బీమా కింద 20 లక్షల రూపాయల బీమా సొమ్ము వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్లు నవీంద్ర నాయక్,రాజేశ్వర రెడ్డి,ఎంవో కోటయ్య,విపిఎం సురేందర్,గ్రామ మాజీ సర్పంచ్ జానమ్మ ,వెంకటప్పయ్య, మోజేషు,రామాంజనేయులు, శ్రీను,నాగేశ్వరావు, శ్రీను,వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు మౌలిక వసతులు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కనీస మౌలిక సౌకర్యాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం పెద్ద మందడి మండల పరిధిలోని జగత్ పల్లి, మణిగిల్ల గ్రామాల పరిధిలో ఉన్న 81, 82, 79, 80 నెంబర్ పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల జాబితాలను పరిశీలించారు. బి.ఎల్వో వద్ద ఉన్న ఓటరు జాబితాను పరిశీలించారు. డూప్లికేట్ ఓట్ల తొలగింపు, 85 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన వారు, దివ్యాంగుల పేర్లు గుర్తించి మార్కింగ్ చేసిన వివరాలను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లలో కనీస మౌలిక సదుపాయాలు(లైట్లు, ఫాన్‌లు, తాగునీరు, మరుగుదొడ్లు) ఉండాలని ఆదేశించారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించే దిశగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.మణిగిల్ల గ్రామ శివారు లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు



కేంద్రానికి వచ్చే రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కేంద్రం ఇంచార్జి కి సూచించారు. రైతులకు ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించాలని సూచించారు. కొనుగోలు అనంతరం 24 గంటల్లో ట్యాబు ఎంట్రీ చేసి సకాలంలో రైతులకు నగదు అందేలా చూడాలన్నారు. ఏవైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన**

పెద్ద మందడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స కై వచ్చిన రోగులను, ఆసుపత్రి పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారు. ఇన్ పేషంట్స్ వారి గురించి వాకబు చేశారు. తదుపరి ఫార్మసీ స్టోర్ ను పరిశీలించారు. అత్యవసర మందుల నిల్వలు సరిగా మైంటైన్ చేయాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు ల్యాబ్ లో పరీక్షలు చేసిన అనంతరం రిపోర్టులు సకాలంలో అందజేయాలని తెలిపారు. వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించాలని సూచించారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వోఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, వైద్యధికారి సాయి ప్రసాద్, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహా ప్రతిష్ట పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం





**కోదాడ, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
కోదాడ మండలం రెడ్లకుంట గ్రామంలో శ్రీ గంగా పార్వతి సమేత లింగమంతుల స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ,ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సుమారు 10వేల మందికి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగవరపు లక్ష్మణరావు, సతీమణి సుజాత దంపతులు ఆధ్వర్యంలో 5 లక్షల రూపాయలతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రుచికరమైన ఆహారాన్ని అందించిన ఇరువురు దంపతులను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా దేవాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా లక్ష్మణరావు ఇండస్ట్రియల్ , ట్రాన్స్పోర్టర్స్, గ్రామ పెద్దల తరపున నుండి 10 లక్షల రూపాయలు, నగదు అందించి దేవాలయ అభివృద్ధికి సహకరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ... గ్రామంలో లింగమంతుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం విజయవంతం చేసి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి, గ్రామ పెద్దలకు, యువతకు ,మహిళలకు, పేరుపేరునా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## 10 నామినేషన్లు దాఖలు..



**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నాలుగవ రోజైన సోమవారం 13-నల్గొండ పార్లమెంట్ స్థానానికి మొత్తం 10 మంది అభ్యర్థులు (10) సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో 6 గురు పార్టీ అభ్యర్డులు ఆధార్ పార్టీ, బిజెపి, ఎం సి పి ఐ (యు), తెలంగాణ సకలజనుల పార్టీ, రిపబ్లికన్ సేన పార్టీ, ధర్మసమాజ్ పార్టీ, నలుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. బిజెపి, ఎమ్ సి పి ఐ (యు), ధర్మ సమాజ్ పార్టీ (డీస్పీ) అభ్యర్థులు రెండవ సారి నామినేషన్ దాఖలు చేశారు.

## ఘన నివాళులు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
పెన్‌పహాడ్ మండలం నాగుల పాటి అన్నారం గ్రామానికి చెందిన ఐతబోయిన లింగయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీపీ నెమ్మది బిక్షం, పిఏ సిఎస్ నాతాల జానకి రామ్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగేందర్, సూర్యాపేట జడ్పిటిసి రాపర్తి మహేష్, ధనియాకుల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# నాల్గో రోజు 12 నామినేషన్లు దాఖలు

- రెండో సెట్ నామినేషన్లు వేసిన ధర్మపురి అరవింద్
- బాజిరెడ్డి తరపున మూడవ సెట్ నామినేషన్ దాఖలు చేసిన కుటుంబ సభ్యులు


**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి సోమవారం పన్నెండు (12) నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. అదే విధంగా ఈ నెల 19న నామినేషన్ వేసిన ఎంపీ ధర్మపురి అరవింద్ రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేయగా ఆయన అనుచరులు మూడవ సెట్ నామినేషన్ వేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ తరపున ఆయన సతీమణి, కుమారుడు మూడవ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పటికే స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన సయ్యద్ అస్గర్ సోమవారం రెండవ సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారని అన్నారు. అలాగే, బహుజన్ ముక్తి పార్టీ అభ్యర్థిగా దేవతి శ్రీనివాస్ కూడా మూడవ సెట్ నామినేషన్ పత్రాలు అందించారని, వీరితో పాటు అలయెన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా యుగంధర్ గట్ల, మన తెలంగాణ



రాష్ట్ర సమైక్య పార్టీ అభ్యర్థిగా పోతు అశోక్ నామినేషన్లు వేశారని వివరించారు. ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా కండెల సుమన్, స్వతంత్ర అభ్యర్థిగా ఆర్ రాజేందర్, రాపెల్లి శ్రీనివాస్ లు రెండవ సెట్ చొప్పున నామినేషన్లు వేశారని అన్నారు. నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విట్టల్ మలావత్, స్వతంత్ర అభ్యర్థిగా కాట్రాజి ప్రశాంత్, యుగ తులసి పార్టీ అభ్యర్థిగా కోటగిరి శ్రీనివాస్ నామినేషన్లు దాఖలు చేశారని వివరించారు. నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఇప్పటివరకు మొత్తం 28 నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి మంగళవారం నామినేషన్ వేసే అవకాశం ఉంది.

## శ్రీలక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబు

**చింతపల్లి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**



కోరిన కోరికలు తీర్చే దైవంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 24 నుంచి 28 వరకు మండలంలోని మదనాపురం గ్రామంలో ఘనంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో ఆలయాన్ని ఎంతో సుందరంగా అలంకరించారు. ఈనెల 24 వ తేదీన స్వామివారి బ్రహ్మోత్సవాలు సుప్రభాత సేవతో ప్రారంభమై అభిషేకాలు, అలంకరణ, పుష్పార్చనలు, నీరాజన మంత్ర పుష్పాలు, విఘ్నేశ్వర స్వామి పూజా కార్యక్రమం తో పాటు ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12 .00 గంటలకు స్వామివారి కల్యాణ మహెూత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం కోసం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈనెల 25వ తేదీన సుప్రభాత సేవ, త్రికాల పూజలు నిర్వహించి రాత్రి 7.00 గంటలకు స్వామివారిని మదనాపురం గ్రామంలో భక్తజన సందోహం మధ్య ఘనంగా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈనెల 26 వ తేదీన సుప్రభాత సేవ , త్రికాల పూజలు, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈనెల 27 వ తేదీన ఉదయం 5.00 గంటలకు స్వామివారి దివ్య రథోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ రానున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు .28 వ తేదీన చక్రస్నానం తో పాటు ,ప్రదోష పూజ, తీర్థ ప్రసాద వితరణతో ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. స్వామి వారి కళ్యాణం, రథోత్సవ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి సేవలో తరించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు.

## నామినేషన్ వేసిన కడియం కావ్య



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
వరంగల్ లోకసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తోలిసెట్ నామినేషన్ వేసి, పత్రాలు దాఖలు చేసిన డాక్టర్ కడియం కావ్యా. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా తోలి సెట్ నామినేషన్ ను డాక్టర్ కడియం కావ్య దాఖలు చేశారు. మొదటగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కెఆర్ నాగరాజు, దొమ్మటి సాంబయ్య గార్లతో కలిసి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యలయంలో వరంగల్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య కు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

# మిర్యాలగూడలో బీఆర్ఎస్‌కు భారీ షాక్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఎన్నికల ప్రచార హెూరు జరుగుతుండగా సోమవారం మిర్యాలగూడ బిఆర్ఎస్ కు భారీ షాక్ తగిలినట్లయింది. మిర్యాలగూడ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒక్కొక్కరు పార్టీని వీడుతుండడంతో పార్టీ నాయకులు, శ్రేణులు అయోమయనికి గురవుతున్నట్లు రాజకీయ పరిశీకులు పేర్కొంటున్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మిర్యాలగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ గార్లపాటి నిరంజన్ రెడ్డి, అభ్యాస్ విద్యాసంస్థల చైర్మన్, మిర్యాలగూడ 25వ వార్డు కౌన్సిలర్ వంగాల నిరంజన్ రెడ్డి, మిర్యాలగూడ పట్టణ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఎండి మదర్ బాబాలు సోమవారం బిఆర్ఎస్ పార్టీని(రాజీనామా చేసినట్లు) వీడుతున్నట్లు విలేకరుల సమావేశంలో ప్రకటించారు. జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డినీ గెలిపించేందుకు కృషి చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ గార్లపాటి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఇది ఆరంభం మాత్రమేనని, కాంగ్రెస్ లో భారీ చేరికలు ఉంటాయన్నారు. రఘు వీర్ రెడ్డి ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు మేమందరము నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు పర్యటిస్తామని, కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలిపించడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ వంగాల నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవకులు, అభివృద్ధి ప్రదాత మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) నాయకత్వంలో పనిచేసేందుకుగాను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. జరగనున్న ఎన్నికల్లో రఘువీర్ రెడ్డి ను దేశంలోనే అత్యధిక మెజార్టీ అందించడమే లక్ష్యంగా సమిష్టిగా కృషి చేస్తామన్నారు. బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే న్యాయం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ జిల్లా సీనియర్ నాయకులు మదర్ బాబా మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని



అండగా ఉంటామని, పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డిని గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో నీటి సంఘాల మాజీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి, మునీర్,గౌస్ ఖాన్, తులసి, జావిద్, తదితరులు పాల్గొన్నారు.

# పొన్నంకు బండి భయం పట్టుకుంది

- పొన్నం ప్రభాకర్‌వి మతిభ్రమించిన మాటలు
- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు

**జమ్మికుంట, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం బిజెపి జిల్లా,మండల నాయకులు పర్యటించి రాబోయే ఎన్నికల్లో బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం చేయవలసిన పనుల గురించి గ్రామ నాయకులకు,కార్యకర్తలకు పలు సూచనలు చేయడం జరిగింది. అనంతరం వీనవంక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి, కరీంనగర్ పార్లమెంటు కు బండి సంజయ్ ఏమీ అభివృద్ధి చేయలేదని పొన్నం ప్రభాకర్ చేసిన వాక్యాలను బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రానికి గత పది సంవత్సరాలలో వేల కోట్ల రూపాయలు ఇచ్చి రాష్ట్ర అభివృద్ధిలో నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం పాలు పంచుకుందని, గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన నిధుల కంటే రెండంతల నిధులు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిందని గుర్తు చేశారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయంలో పొన్నం ప్రభాకర్ కరీంనగర్ పార్లమెంటుకు చేసిన అభివృద్ధి కంటే బండి సంజయ్ రెట్టింపు అభివృద్ధి చేశాడని దీనిపైన మేము చర్చకు సిద్ధం మీరు సిద్ధమా అని సంపత్ రావు సవాల్ విసిరారు.ఎంపీ గా బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ పరిధిలో 1200 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశాడని ఈ విషయం పొన్నం ప్రభాకర్ కు తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పార్లమెంట్



పరిధిలోని వేములవాడ, కొండగట్టు, ఇల్లంతకుంట దేవస్థానాల అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక అర్హత పొన్నం ప్రభాకర్ కు లేదన్నారు. అతను ఎంపీగా ఉన్న సమయంలో దేవాలయాలకు ఏం చేశారో చెప్పాలన్నారు. పార్లమెంట్ పరిధిలోని దేవాలయాల అభివృద్ధి కోసం బండి సంజయ్ గారు అనేక సందర్భాలలో అంచనాలు వేసి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ అధికారులను (దేవదాయ శాఖ) కోరినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదని అన్నారు. చాలా సందర్భాలలో పత్రికా ముకంగా బండి సంజయ్ ఈ విషయాన్ని తెలియజేసారని, అప్పుడు పొన్నం ప్రభాకర్ ఎందుకు మాట్లాడలేదో చెప్పాలని సంపత్ రావు డిమాండ్ చేశారు. ఆలయాలు అభివృద్ధి చేస్తే బండి సంజయ్ి పేరు వస్తుందని కుట్రతో రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదని, అదే ఆలోచనతో ఆనాడు పొన్నం ప్రభాకర్ కూడా ఉన్నాడని ఆరోపించారు. పార్లమెంటు అభివృద్ధి కోసం పని చేస్తూనే, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా ప్రజల పక్షాన పోరాడి ఎన్నో కేసులు ఎదుర్కొని జైలుకు పోయినా వ్యక్తి బండి సంజయ్‌ని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో పొన్నం ప్రభాకర్ ప్రజల కోసం ఎక్కడ పోరాటాలు చేశాడో చెప్పాలనని డిమాండ్ చేశారు.పొన్నం ప్రభాకర్ కరీంనగర్ పార్లమెంటుకు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పకుండా బండి సంజయ్ మీద అసత్యపు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్న విషయాన్ని పొన్నం ప్రభాకర్ గుర్తుంచుకోవాలని సంపత్ రావు చురకంటించారు.పొన్నం ప్రభాకర్ ఎన్ని అసత్యపు ప్రచారాలు చేసిన విజ్ఞులైన కరీంనగర్ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.నియోజక వర్గ ప్రజలకు అండగా ఉండి ,పార్లమెంట్ అభివృద్ధి కోసం పరితపించే బండి సంజయ్ గారికి అండగా కరీంనగర్ ప్రజలు నిలబడి, రెండు లక్షల ఓట్ల మెజారిటీతో బండి సంజయ్ ని గెలిపిస్తారని సంపత్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కరీంనగర్ ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీకి మొన్న అసెంబ్లీ ఎన్నికలల్లో వచ్చిన ఓట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని, ఎన్నికల తర్వాత పొన్నం ప్రభాకర్ మంత్రి పదవి ఊడడం ఖాయమని సంపత్ రావు జోస్యం చెప్పారు. పొన్నం ప్రభాకర్ కు బండి సంజయ్ భయం పట్టుకుందని, అందుకే సంజయ్ పై అసత్యపు ఆరోపణలు చేస్తున్నాడని సంపత్ రావు దుయ్యబట్టాడు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు తో పాటు , రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ పుప్పల రఘు, జిల్లా కార్యదర్శి %ఎష్ట్ర% నర్సింహ రాజు నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి మండల శాఖ అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి,మండల నాయకులు,బూత్ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం



**మల్యాల, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి భక్తుల సౌకర్యం కోసం రెండు ఉచిత బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. బొజ్జపూతన ఆలయం నుంచి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వరకు ఈ బస్సులలో భక్తులు ఉచితంగా ప్రయాణించవచ్చని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్టీసీ అధికారులతో కలిసి సోమవారం బస్సులను ప్రారంభించారు.

## అంజన్నకు ముడుపుకట్టిన గోవర్ధన్ రెడ్డి



**మల్యాల, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారికి బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి సోమవారం ముడుపు కట్టారు. జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ తో కలిసి ఆయన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపును కాంక్షిస్తూ శ్రీ ఆంజనేయ స్వామి వారికి ముడుపు కట్టారు. ఈ సందర్భంగా ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## దేశం కోసం పనిచేసేది బీజేపీ మాత్రమే..

- రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు

**కరీంనగర్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల కోసం పోటీ పడుతుతున్నటువంటి అభ్యర్థులు,రాజేందర్ రావ్,వినోద్ కుమార్ రాజకీయ పురావాసం కోరేటువంటి అవకాశవాదులేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు ఆరోపించారు.బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇంచార్జీలతో సోమవారం మండల కేంద్రం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైంటువంటి ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ కి ఆదరణ లేదని కేవలం ఉనికి కోసమే పోరాడుతు న్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఏనాడైనా ప్రజాక్షేత్రం తో సంబంధం ఉందా అని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా మోదీ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే భాధ్యత బీజేపీ కార్యకర్తలదేనని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బండి సంజయ్ చేసిన అభివృద్ధి పనులను వివరించాలని సూచించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ లు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని తెలిపారు. గతంలో కంటే రెట్టింపు మెజారిటీతో బండి సంజయ్‌ను



గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు మావురపు సంపత్,బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యవర్గ సభ్యులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జిలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వార్ రూమ్ ప్రారంభం

**కరీంనగర్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
కరీంనగర్ డిసిసి కార్యాలయంలో జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ తో పాటు పలువురు నాయకులతో కలిసి కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన లోక్ సభ ఎన్నికల వార్ రూమ్ ను ప్రారంభించడం జరిగింది.ఈ వార్ రూమ్ ద్వారా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఎన్నికల వ్యవహారాలు, ఫిర్యాదులు, సూచనలు, సలహాలు, అభిప్రాయాలు స్వీకరించడం జరుగుతుంది, ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అందజేసిన సమాచారాన్ని క్షేత్రస్థాయి వరకు కార్యకర్తలకు చేరవేయడం, తద్వారా కార్యకర్తల ఫలితాన్ని పర్యవేక్షణ జరపడం తదితర అంశాలపై వార్ రూమ్ లో కార్యాచరణ కొనసాగుతుంది.బూత్ స్థాయిలో కమిటీ సభ్యులు నిర్వహించవలసిన ప్రచార సరళి పై వారికి వార్ రూమ్ ద్వారా ప్రచార




సామాగ్రి, ఏఐసీసీ ద్వారా వచ్చిన 3లక్షల న్యాయ్ గ్యారంటీ కార్డులను అందజేయబడుతుందని టిపిసిసి వార్ రూమ్ ఇంచార్జ్ పవన్ మల్లాడి తెలిపినారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ మానకొండూర్ కరీంనగర్ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బ్లాక్ అధ్యక్షులు పట్టణ అధ్యక్షులతో వార్ రూమ్లో సమావేశం ఏర్పాటుచేసి ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులకు దిశా నిర్దేశం చేసినారు.

## నామినేషన్ దాఖలు చేసిన వెలిచాల రావు

**కరీంనగర్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
ఇక్కడ మనం ఎగురవేద్దాం మూడు రంగుల కాంగ్రెస్ జెండా అంటూ కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు. కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , మానకొండూర్ శాసనసభ్యులు సభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ , చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హుజురాబాద్,కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జిలు వోడితల ప్రణవ్, పురుమల్ల శ్రీనివాస్ తో కలిసి నామినేషన్ దాఖలు చేసిన పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు. ఈ సందర్భంగా కరీంనగర్ నగరంలోని జ్యోతిబా పూలే మైదానం నుండి కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ రాష్ట్ర,జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు.




# వెలిచాల నామినేషన్‌కు కదిలిన హుజురాబాద్ కాంగ్రెస్ నాయకులు

- వోడితల ప్రణవ్ ఆదేశాలతో బయలుదేరిన కాంగ్రెస్ సైనికులు
- జై కాంగ్రెస్ జై ప్రణవ్ నినాదాలతో దద్దరిల్లిన కరీంనగర్

**జమ్మికుంట, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆదేశాలతో పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ సైనికులు. విజయోత్సవ ర్యాలీని తలపించే విధంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామం ప్రణవ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఉరక లేసే ఉత్సాహంతో కరీంనగర్ కు బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు భారీ ర్యాలీతో నామినేషన్ వేయడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు కరీంనగర్ కు బయలుదేరి వెళ్లారు. అందులో భాగంగానే



హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు స్వచ్ఛందంగా నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. జై కాంగ్రెస్ జై ప్రణవ్ జై పొన్నం అంటూ నినాదాలు చేస్తూ నియోజకవర్గంలోని అన్ని దారులు కరీంనగర్ వైపు కదిలాయి. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తల ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు నామినేషన్ వేయడం జరిగిందని విజయోత్సవ ర్యాలీని తలపించే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వారందరికీ తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానని ప్రణవ్ అన్నారు. ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపిద్దామని తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకుందాం అని ఆయన అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని భవిష్యత్తులో కూడా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి తెలంగాణలో జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గడపగడపకు తిరుగుతూ ఒక్క ఓటు కూడా వృధా కాకుండా కాంగ్రెస్ పార్టీకి వేసేలా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ పార్టీ గెలుపే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ఎస్ఈఐ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మైనార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనార్టీ నేత



**జమ్మికుంట, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ ఫజలుల్ రహమాన్ తో పాటు ఆ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పోలు బిక్షపతి,పోలు వెంకటేష్, రామన్నపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ గొర్నకొండ రాజు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నివాసములో ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఫజలుల్ రహమాన్ మాట్లాతూ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నాయకత్వంలో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి పేరు ప్రతిష్టలు తీసుక వస్తామని, కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యతలు అప్పచెప్పిన సమర్థవంతంగా పని చేస్తామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు ఎంపీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ సూచనతో కష్టపడి పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ లేబర్ యూనియన్ అధ్యక్షుడు ఓల్లాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ హుజురాబాద్ నియోజకవర్గ నాయకుడు మహమ్మద్ సలీంపాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారపల్లి శ్రీనివాస్, మేడి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## టెట్ నుంచి మినహాయింపునివ్వాలి

**వెల్గటూర్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినాయింపు ఇచ్చి పదోన్నతులు కల్పించాలని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డి,బోయినిపెల్లి అనంద్ రావు లు అన్నారు.వెల్గటూర్ మండలం ముంజంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కాలగిరి లక్ష్మీబాయి పదవీ విరమణ కార్యక్రమంలో వారు ముఖ్య అతిధులుగా హాజరై లక్ష్మీబాయిని ఘనంగా సన్మానించి,వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్సిటిఈ నిబంధనలు 2010 ఆగస్టులో అమల్లోకి వచ్చిన సందర్భంగా 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించి పదోన్నతులు కల్పించాలని కోరారు.అదే విధంగా పెండింగ్ బిల్లు జిపిఎఫ్ మెడికల్ రియంబర్స్మెంట్,సరెండర్ లీవులు వెంటనే చెల్లించాలని కోరారు.గత ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు సీపీఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి భూమయ్య,పి ఆర్ టి యు టి ఎస్ వెలగటూరు మండల శాఖ అధ్యక్షులు నరసింగం,నాయకులు జోగమ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతమైన వాతావరణం లో ఎన్నికలు నిర్వహించుకోవాలి

- సమస్యాత్మక ప్రాంతాలలో పర్యటించిన ఏసీపీ సిహెచ్ శ్రీనివాస్‌జీ

**జమ్మికుంట, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**



రాష్ట్రంలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను నిర్వహించుకోవాలని ప్రశాంతమైన ఎన్నికల కొరకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసుకునే బాధ్యత అందరిపై ఉందని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్‌జి అన్నారు. సోమవారం హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ, జమ్మికుంట సీఐ వరగంటి రవి సిఐఎస్ఎఫ్ కేంద్ర బలగాలతో మండలం సమస్యాత్మకమైన గ్రామాలు అయిన సైదాబాద్ కోరపల్లి విలాసాగర్ తనుగుల వావిలాల గ్రామాలలో ఎన్నికల నియమావళి లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ జీ, జమ్మికుంట సీఐ రవి మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని వారు సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్ జీ, జమ్మికుంట సిఐ వరగంటి రవి సిఐఎస్ఎఫ్ కేంద్ర బలగాలు స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఏడీఎంఎస్ఈ బైక్స్ షో రూమ్ ప్రారంభం

**జమ్మికుంట, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**



జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ హై స్కూల్ సమీపంలో మల్లికార్జున ఎలక్ట్రానిక్ బైక్ షోరూంను ఎ డి ఎం ఎస్ ఈ బైక్స్ ఆల్ ఇండియా కోర్ కమిటీ మెంబర్ రచ్చ శ్రీనివాస రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ తప్పకుండా ఎలక్ట్రానిక్ ఈ బైక్ ను వాడాల్సిన అవసరం ఉందన్నారు పెట్రోల్ డీజిల్ వాహనాల వలన పొల్యూషన్ రోజురోజుకు పెరిగిపోయి గాలి కాలుష్యం పెరగడంతో శ్వాస బారిన పడి అనేక మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు 2030 నాటికి దేశం అంతటా పెట్రోల్ డీజిల్ వాహనాలను తగ్గించే ఎలక్ట్రానిక్ వాహనాలను ప్రభుత్వమే ప్రమోట్ చేస్తున్నాయి అన్నారు.ఎలక్ట్రానిక్ వాహనాల వల్ల కచ్చితంగా తక్కువ ఖర్చుతో ప్రయాణం చేయవచ్చు అన్నారు సామాన్య ప్రజలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు జమ్మికుంటలో మల్లికార్జున ఎలక్ట్రానిక్ బైక్స్ షోరూం మేనేజర్ చెరుకు పైడయ్య ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

అవని

## యాలకులతో ఎన్నో ప్రయోజనాలు




ఎన్నో ఔషధ గుణాలు దాగున్న సుగంధ ద్రవ్యాలను ఆయుర్వేదంలో విరివిగా ఉపయోగిస్తారు. అలాంటి వాటిల్లో ఏలకులు ఒకటి.. ఏలకుల వాసన ఎంతో పరిమళంగా ఉంటుంది. ఏలకులు ప్రతి ఇంట్లో సులభంగా దొరుకుతాయి.ఏదైనా ఆహారం రుచి పెరగాలంటే ఏలకులను ఉపయోగిస్తారు. రుచి, సువాసన రెండింటినీ మెరుగుపరచడానికి ఏలకులు బాగా పనిచేస్తాయి. ఈ మసాలా దినుసు ప్రతీ వంటింట్లోనూ సులభంగా లభిస్తుంది.ప్రతిరోజూ ఏలకులను నమలడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. చాలా మంది దీనిని మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగిస్తారు. మీరు దీన్ని రోజూ తింటే.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను మనం పొందవచ్చు.ఏలకులను నమిలి తినవడం వల్ల నోటి దుర్వాసన పోవడమే కాకుండా ఆరోగ్య సంబంధిత సమస్యలను కూడా దూరం చేస్తాయి. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి పనిచేస్తుంది. దీంతో బరువు కూడా త్వరగా తగ్గుతారు. రోజూ ఏలకులు నమలడం వల్ల శరీరంలో కొవ్వు కూడా తగ్గుతుంది.ఏలకులు నమలడం వల్ల రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. దీన్ని తినడం వల్ల మీరు అన్ని వేళలా ఎనర్జిటిక్‌గా ఉంటారు. దీంతో పాటు శరీరంలో పేరుకుపోయిన మురికి కూడా తొలగిపోతుంది. ఏలకులు బలహీనతను తొలగించడానికి కూడా బాగా పని చేస్తాయి.మీకు అధిక కొలెస్ట్రాల్ సమస్య ఉంటే, ప్రతిరోజూ ఒక ఏలకులు తినండి. ఒక ఏలకులు నమిలి తినడం వల్ల డయాబెటిస్ తోపాటు శరీరానికి సంబంధించిన అన్ని రకాల సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఏలకులు శరీరంలోని వాపులను కూడా తగ్గిస్తాయి. ఇవి ఇంకా ఆరోగ్యగానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. శరీరంలో అదనపు నీరు పేరుకుపోతే, అది టాయిలెట్ ద్వారా బయటకు పంపివేసేందుకు పనిచేస్తాయి.



## వామ్మో ఉబకాయం సమస్య వేధిస్తోందా?



### ఈ పదార్థాలను అస్సలు తినకండి



ప్రస్తుత కాలంలో ఊబకాయం సమస్య చాలామందిని వేధిస్తోంది. బీపీ, గుండెపోటు లాంటి అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణం స్థూలకాయం అని.. జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.ముఖ్యంగా శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే అది క్రమంగా బరువు పెరిగేలా చేస్తుంది.. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, అది గుండె ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు.. అటువంటి పరిస్థితిలో మీరు ఆరోగ్యకరమైన ఆహారాన్ని మాత్రమే తినడం ముఖ్యం.. అంతేకాకుండా.. మంచి కొలెస్ట్రాల్ మన శరీరానికి చాలా ముఖ్యమైనది.. ఇది ఆరోగ్యకరమైన కణాల ను నిర్మించడంలో సహాయపడుతుంది. అయితే చెడు కొలెస్ట్రాల్ ఎక్కువగా పెరిగితే అధిక రక్తపోటు, గుండె పోటు, కరోనరీ ఆర్టరీ వ్యాధి వంటి ట్రిపుల్ నాళాల వ్యాధితోపాటు అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

**ఈ 4 ఆహారాలకు దూరంగా ఉండండి**

శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించాలనుకుంటే మీరు ట్రాన్స్ ఫ్యాట్ కలిగి ఉన్న ఆహారాలకు దూరంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తు న్నారు. ఇది మన ఆరోగ్యానికి చాలా హాని కరం.. అందుకే వైద్యులు దీనిని నివారించ మని సలహా ఇస్తున్నారు. అంతేకాకుండా.. మీరు కొన్ని అనారోగ్యకరమైన ఆహారాలకు దూరంగా ఉండాలి.. అవేంటో తెలుసు కోండి..

**బిస్కట్లు..**

బిస్కెట్లు తినడం.. కొలెస్ట్రాల్‌తో సంబంధం లేదని చాలా మందిలో అపోహ ఉంది. చాలా కుకీలలో ట్రాన్స్ ఫ్యాట్ ఉంటుంది. ఇది ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు. ముఖ్యంగా తీపి, సంతృప్త వెన్నతో చేసిన బిస్కెట్‌లను తినకుండా మిమ్మల్ని, మీ కుటుంబాన్ని రక్షించుకోండి.

**ఘనీభవించిన (ఫ్రోజెన్ ఫుడ్) ఆహారం..**

నేడు, టెక్నాలజీ చాలా అభివృద్ధి చెందింది. అందుకే ఫ్రోజెన్ ఫుడ్ ట్రెండ్ మునుపటి కంటే పెరిగింది. మీరు ఎప్పుడైనా మార్కెట్ నుంచి అలాంటి వస్తువులను కొనుగోలు చేస్తే, వారి ప్యాకెట్లలోని ట్రాన్స్ ఫ్యాట్ స్థాయిని ఖచ్చితంగా తనిఖీ చేయండి. వీటికి బదులు మీరు ఇంట్లో తాజా ఆహారాన్ని వండుకోవడం మంచిది.

**కేక్..**

ప్యాక్ చేసిన చాలా కేక్‌ల ప్యాకెట్‌లను పరిశీలిస్తే, దానిపై 'జీరో ట్రాన్స్ ఫ్యాట్' అని రాసి ఉంటుంది. అయితే ఇది వినియోగదారులను మోసం చేస్తుంది. ఎందుకంటే ఈ పరిమాణం దాదాపు 0.5 గ్రాములు.. మీరు సుమారు 2 గ్రాముల ట్రాన్స్ ఫ్యాట్ తింటే, అది చక్కెరను తిన్నంత కేలరీలను ఇస్తుంది. దీంతో మీ కొలెస్ట్రాల్ పెరగడం ప్రారంభమవుతుంది. మనలో చాలా మందికి ఫ్రెంచ్ ఫ్రైస్ అంటే చాలా ఇష్టం. దీని రుచి చాలా మందిని ఆకర్షిస్తుంది. హైడ్రోజనేటెడ్ కొవ్వును వేయించడానికి ఉపయోగిస్తారు. ఇది కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది.

### గుండె జబ్బులు ఉన్న వారు

## తీపి పదార్థాలు తినొచ్చా..?





**-అప్పుడప్పుడు తింటే ఏమవుతుంది**

ఉరుకులు పరుగుల జీవితం.. ఎన్నో సమస్యలు వెంటాడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యం.. అయితే.. ముఖ్యంగా తీపి పదార్థాలు అనారోగ్య సమస్యలను పెంచుతున్నాయి.వాస్తవానికి ఎక్కువ చక్కెర తినడం ఎవరికైనా చాలా హానికరం. స్వీట్లు తినడం వల్ల బరువు పెరగడం, డిప్రెషన్, చర్మ సంబంధిత సమస్యలు వస్తాయి. అయితే, హార్ట్ పేషెంట్ (హృదయ రోగులు) స్వీట్లు తినాలా అనే ప్రశ్న తరచూ తలెత్తుతుంది.. హార్ట్ పేషెంట్ తీపి పదార్థాలు తినొచ్చో లేదో ఇప్పుడు తెలుసుకోండి.. వాస్తవానికి గుండె రోగి రోగనిరోధక శక్తి చాలా బలహీనంగా ఉంటుంది. అందువల్ల స్వీట్లు తినడం వల్ల ఇతర తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. మిఠాయిలు ఎక్కువగా తినడం వల్ల ట్రైగ్లిజరైడ్స్ స్థాయి పెరుగుతుంది. ఇది ఒక రకమైన కొవ్వు పదార్థం.. ఇది గుండే సమస్యను మరింత పెంచుతుంది.అధిక మొత్తంలో చక్కెర ఉన్న ఆహార పదార్థాలను తినడం వల్ల హై బీపీ రిస్క్ పెరుగుతుంది. అధిక రక్తపోటుతో బాధపడే వారికి గుండె జబ్బులు వచ్చే ప్రమాదం కూడా ఎక్కువ అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.ఎక్కువ చక్కెర తినడం వల్ల శరీరంలో సోడియం పొటాషియం సహజ సమతుల్యత దెబ్బతింటుంది. ఇది హార్ట్ రిస్క్ ను మరింత పెంచుతుంది.తీపి పదార్థాలు పానీయాలు శరీరంలో కేలరీలను చాలా పెంచుతాయి. దీని కారణంగా పోషకాల లోపం మొదలవుతుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ స్వీట్లు తింటుంటే, అలాంటి వారు బరువు పెరుగుతారని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.బరువు పెరగడం అనేది ఒక వ్యాధి కాదు కానీ దాని కారణంగా అనేక ఇతర వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. గుండెపోటుకు అనేక కారణాలలో ఒకటి బరువు పెరగడం..హృద్రోగులు, స్వీట్ ఎక్కువగా తినడం ఆరోగ్యానికి మంచిది కాదని.. పేర్కొంటున్నారు. కావున సాధ్యమైనతంత వరకు తీపి పదార్థాలకు దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. మితంగా తింటే పర్వాలేదు కానీ.. ఎక్కువగా తింటే హాని తప్పదని హెచ్చరిస్తున్నారు.

## శరీరంలో ఇలాంటి లక్షణాలు కనిపిస్తే ఆ సమస్య మొదలైనట్లే

**ఏం కాదులే అని లైట్ తీసుకున్నారో..**



అసలే ఎండాకాలం.. నీరు పుష్కలంగా తాగడం మన శరీరానికి చాలా ముఖ్యం. నీరు మన శరీరాన్ని ఆరోగ్యాంగా ఉంచడంలో సహాయ పడుతుంది. అంతే కాకుండా నీరు ఎక్కువగా తాగడం వల్ల వ్యాధులు దూరం అవుతాయి.. ఆహారం జీర్ణం కావడానికి చాలా సహాయప డుతుంది. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో నీరు కూడా చాలా ప్రభావవంతంగా పరిగణి స్తారు. కానీ శరీరంలో నీటి కొరత చాలా సమస్యలను కలిగిస్తుందన్న విషయం మీకు తెలుసా? తెలియకపోతే.. శరీరంలో నీటి కొరత ఏర్పడితే ఏం జరుగుతుంది..? నీటికొరత ఏర్పడ టానికి ముందు సూచించే లక్షణాలు ఏమిటి..? అనే విషయాలను కచ్చితంగా తెలుసుకోవాలని నిపుణులు పేర్కొంటున్నారు. శరీరంలో నీటి కొరతను సూచించే కొన్ని లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకోండి..

**డీహైడ్రేషన్..**

నీరు మన శరీరానికి అత్యంత ముఖ్యమైన పదార్థాలలో ఒకటి. తగినంత నీరు త్రాగకపోతే, నిర్జలీకరణం (డీహైడ్రేషన్) సంభవించవచ్చు. ముదురు రంగులో మూత్రం వసే మీ శరీరంలో నీటి కొరత ఉందని అర్థం చేసుకోండి.

**మలబద్ధకం.. పొట్ట సమస్యలు..**

మలబద్ధకం వంటి సమస్యల విషయంలో కూడా నీటి కొరత ఉందని గ్రహించాలి. దాహం అనిపించడం కూడా డీహైడ్రేషన్‌కు అత్యంత సాధారణ కారణం. శరీరంలో నీటికొరత వల్ల కళ్లు తిరగడం, తలనొప్పి, అలసట, నోరు, గొంతు పొడిబారడం, చర్మం పొడిబారడం.

### బజాజ్ నుంచి

## చవకైన ఎలక్ట్రిక్ స్కూటర్



**ఫీచర్లు, రేంజ్‌లో మాత్రం తగ్గేదేలా..**

ఎలక్ట్రిక్ స్కూటర్లకు మన దేశీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. అది క్రమంగా పెరుగుతూనే ఉంది. ఈ క్రమంలో అన్ని కంపెనీలు తమ ఉత్తమ ఉత్పత్తులను లాంచ్ చేస్తున్నాయి.అత్యాధునిక ఫీచర్లు, అధిక రేంజ్ కలిగిన స్కూటర్లను తీసుకొస్తు?న్నాయి. అయితే చాలా బ్రాండ్లకు సంబంధించిన స్కూటర్ల ధరలు అధికంగా ఉంటున్నాయి. దీంతో కొనుగోలుదారులు ఒక అడుగు వెనక్కు వేయాల్సి వస్తోంది. ఈ క్రమంలో రూ. లక్ష వరకూ ఉన్న స్కూటర్లను తీసుకొచ్చేందుకు కంపెనీలు ప్రయత్నిస్తు?న్నాయి. ఇప్పటికే ఏథర్, ఓలా వంటి కంపెనీలు కూడా చవకైన వేరియంట్లను లాంచ్ చేశాయి. ఇప్పుడు బజాజ్ ఆటో కూడా అత్యంత సరసమైన ఎలక్ట్రిక్ స్కూటర్‌ను తీసుకొచ్చేందుకు అంతా సిద్ధం చేసింది. వాస్తవానికి బజాజ్ ఆటో నుంచి అందుబాటులో ఉన్న చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర ఎక్కువగా ఉండటంతో రూ. లక్ష మార్జిన్ లో కొత్త వేరియంట్‌ను ఆ కంపెనీ తీసుకొస్తోంది. ఈ నేపథ్యంలో బజాజ్ చేతక్ కొత్త వేరియంట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

**తక్కువ బడ్జెట్లో స్కూటర్..**

తక్కువ బడ్జెట్లో ఎలక్ట్రిక్ స్కూటర్ కావాలనుకునేవారే లక్ష్యంగా బజాజ్ కంపెనీ ఈ స్కూటర్‌ని లాంచ్ చేస్తోంది. మాస్ మార్కెట్ వేరియంట్‌గా దీనిని లాంచ్ చేస్తోంది. ఈ వేరియంట్ చేతక్ అర్బేన్ తర్వాతది కంపెనీ పేర్కొంది. దీని ప్రారంభ ధర రూ. లక్ష(ఎక్స్ షోరూం) ఉండే అవకాశం ఉంది.ఈ కొత్త చేతక్ మోడల్ ఖర్చులను అదుపులో ఉంచుకోవడానికి ఎక్కువగా హబ్ మోటార్‌ను కలిగి ఉంటుంది. అదనంగా, బ్యాటరీ సామర్థ్యం కూడా తక్కువగా ఉంటుంది. వాస్తవానికి, కొన్ని నెలల క్రితం, ఈ మోడల్ నమూనాను కంపెనీ పరీక్షించింది. ఈ టెస్ట్ మ్యూల్ అమ్మకానికి ఉన్న మోడల్‌ల మాదిరిగానే శరీర భాగాలతో కనిపించింది. కాబట్టి, సౌందర్యం పరంగా, ఈ వేరియంట్ మిగిలిన చేతక్ లైనప్ లాగానే కనిపిస్తుంది. కానీ వాస్తవ ధరను తగ్గించడానికి బజాజ్ కోసం చాలా ఫీచర్లు తీసివేయబడే అవకాశం ఎక్కువగా ఉంది.కొన్ని రోజుల క్రితం ఓలా ఎస్1ఎక్స్ ధరను రూ. 70,000కి తగ్గించింది. ఇది కొనుగోలుదారులకు చాలా ఆకర్షణీయంగా మారింది. ఏథర్ కూడా తన ఫ్యామిలీ స్కూటర్‌ను పరిచయం చేసింది %–% రిజ్టా, దీని ప్రారంభ ధర రూ. 1.12 లక్షలు. ఈ కొత్త ప్రవేశాలతో, బజాజ్ కూడా ఎంట్రీ–లెవల్ ఈ–స్కూటర్ సెగ్మెంట్‌లో తన ఉనికిని చాటుకోవాలనుకుంటోంది. ప్రస్తుతం, చేతక్ దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న మూడవ ఈవీ. ఈ కొత్త వేరియంట్‌తో, ఇది రెండో అత్యధికంగా అమ్ముడవుతున్న ఈ–స్కూటర్ అయిన టీవీఎస్ ఐక్యూబ్ స్థానాన్ని ఆక్రమించుకునే అవకాశం ఉంది.

## ఇక క్రెడిట్, డెబిట్ కార్డుల డేటాను దొంగిలించలేరు

**ఆర్బీఐ కొత్త నిబంధనలు**




క్రెడిట్, డెబిట్ కార్డులను ఉపయో గించడం రాబోయే రోజుల్లో చాలా సౌకర్యవంతంగా, సురక్షితంగా మారుతుంది. సెంట్రల్ రిజర్వ్ బ్యాంక్ గత కొద్ది రోజులుగా ఖాతాదారుల ప్రయోజనాలను కాపాడేందుకు నిరంతర ప్రయ త్నాలు చేస్తోంది.అందుకోసం నిబం ధనలు కూడా మారుస్తున్నారు. ఇప్పుడు క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డుల వినియోగం గతంలో కంటే మరింత సురక్షితంగా ఉండే విధంగా ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ సన్నాహాలు చేస్తోంది.

**నిబంధనలు ఎప్పుడు వర్తిస్తాయి?**

చెల్లింపు అగ్రిగేటర్ కస్టమర్ల క్రెడిట్, డెబిట్ కార్డ్ సమాచారాన్ని సేవ్ చేయదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చెబుతోంది. సెంట్రల్ బ్యాంక్ లావాదేవీల సౌలభ్యంపై కసరత్తు చేస్తోంది. అందుకోసం ప్రత్యేక టెక్నాలజీ సాయం తీసుకుంటున్నారు. ఇందుకోసం సర్క్యులర్ కూడా జారీ చేసింది. దీని ప్రకారం, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ సమాచారాన్ని నిలుపుకోవడానికి సంబంధించిన నియమం ఆగస్టు 1, 2025 నుండి అమలు చేస్తోంది.

**ప్రతిపాదిత నియమం ఏమి చెబుతుంది?**

కొత్త నిబంధనల ప్రకారం.. చెల్లింపు అగ్రిగేటర్ కంపెనీలు కస్టమర్ల డెబిట్, క్రెడిట్ కార్డుల వివరణాత్మక సమాచారాన్ని సేవ్ చేయలేని విధంగా ఏర్పాటు చేస్తోంది ఆర్బీఐ. కొత్త ముసాయిదా నిబంధనల ప్రకారం.. చెల్లింపు అగ్రిగేటర్ కంపెనీలు కస్టమర్ల డెబిట్, క్రెడిట్ కార్డ్‌లను ఫైల్, సీఓఎఫ్ నిల్వ చేయలేరు. దానికి ఎలాంటి ఆమో దం లభించదు. నిబంధనలు అమ ల్లోకి వచ్చిన తర్వాత, కస్టమర్ కార్డ్ గురించిన సమాచారం కార్డ్ జారీ చేసేవారికి, కార్డ్ నెట్‌వర్క్‌కు మాత్రమే తెలుస్తుంది. వినియోగదా రునికి చెందిన క్రెడిట్, డెబిట్‌కార్డు వివరాలను దొంగిలించేందుకు, వివరాలను తెలుసుకునేందుకు ప్ర యత్నించినా వీలుకాని విధంగా చర్యలు చేపడుతోంది ఆర్బీఐ.క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు ఖాతాదారులకు బ్యాంకులు జారీ చేస్తాయి. కార్డ్ నెట్‌వర్క్ ప్రొవైడర్లు వీసా, మాస్టర్ కార్డ్, డైనర్స్ క్లబ్, రూపే మొదలైనవి. అంటే ఆగస్టు 1, 2025 నుండి బ్యాంక్‌లు, వీసా, మాస్టర్ కార్డ్, డైనర్స్ క్లబ్, రూపే వంటి కార్డ్ నెట్‌వర్క్ ప్రొవైడర్లు మాత్రమే తమ వద్ద ఫైల్ డేటాలో కార్డ్‌లను ఉంచుకోగలరు.

**రూల్స్ ఫైనల్ కావు**

ఈ నిబంధనలను ఆర్బీఐ ఇంకా ఖరారు చేయలేదు. ఈ నిబంధనల ముసాయిదా సిద్ధమైంది. ఇప్పుడు ఈ ముసాయిదాపై అభ్యంతరాలు, సూచనలను ఆహ్వానిస్తారు. వారి సూచనలు, అభ్యంతరాలను పరిగణ నలోకి తీసుకుంటారు. అనంతరం నిబంధనలు ఖరారు చేస్తారు. ఆ తర్వాత నిబంధన అమలులోకి వస్తుంది.

## హోమ్ లోన్ లేటెస్ట్ వడ్డీ రేట్లు ఇవే..




ఇల్లు అనేది ప్రతి ఒక్కరికీ కల. దాని సాకారం చేసుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. సాధారణంగా ఇల్లు కొనాలంటే హోమ్ లోన్లపై ఆధారపడతారు. దానికోసం వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థలను ఆశ్రయిస్తారు.అయితే అన్ని బ్యాంకులు హోమ్ లోన్లపై ఒకే వడ్డీ రేటును విధించవు. వాటిలో హెచ్చు తగ్గులు ఉంటాయి. వడ్డీ రేటును మీక్రెడిట్ స్కోర్, రుణ మొత్తం, వృత్తిపరమైన అనేక అంశాలు ప్రభావితం చేస్తాయి. హోమ్ లోన్లను ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రైవేటు బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు మంజూరు చేస్తాయి. ప్రస్తుతం వివిధ ఆర్థిక సంస్థలు అందిస్తున్న గృహ రుణ రేట్లను ఇప్పుడు చూద్దాం.

**ప్రభుత్వ రంగ బ్యాంకులు..**

ప్రభుత్వ రంగ బ్యాంకులు తమ హోమ్ లోన్ల ను తీసుకునేవారికి ఈ కింద తెలిపిన విధంగా వడ్డీ రేట్లు విధిస్తున్నాయి.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే హోమ్ లోన్లపై వడ్డీరేటు 8.50 నుంచి 9.85 శాతం వసూలు చేస్తుంది.బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.30 లక్షల వరకూ రుణాలపై 8.40 నుంచి 10.65 శాతం, రూ.75 లక్షల వరకూ 8.40 నుంచి 10.65 శాతం, ఆపై మొత్తాలకు రూ.8.40 నుంచి 10.90 వరకూ వడ్డీ విధిస్తుంది.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.30 లక్షల లోపు రుణాలకు 8.35 నుంచి 10.75 శాతం, రూ.75 లక్షల లోపు 8.35 నుంచి 10.90 శాతం, ఆపై 8.35 నుంచి 10.90 శాతం వరకూ విధించింది.పంజాబ్ నేషనల్ బ్యాంకు వడ్డీ రేట్లు 8.45 నుంచి 10.25 (రూ.30 లక్షల లోపు), 8.40 నుంచి 10.15 (రూ.75 లక్షల వరకూ), 8.40 నుంచి 10.15 (ఆపై) శాతంగా ఉన్నాయి. బ్యాంకు ఆఫ్ ఇండియా ఇచ్చే హోమ్ లోన్ల పై వడ్డీరేటు 8.40 నుంచి 10.85 శాతం వరకూ ఉంది. కెనరాబ్యాంకు నుంచి తీసు కునే రుణాలపై వడ్డీ రేట్లు 8.50 నుంచి 11.25 (రూ.30 లక్షల లోపు), 8.45 నుంచి 11.25 (రూ.75 లక్షల వరకూ), 8.40 నుంచి 11.15 (ఆపై) శాతంగా ఉన్నాయి.యూకో బ్యాంకులో 8.45 నుంచి 10.30 శాతం, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో 8.35 నుంచి 11.15 శాతం, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకులో 8.50 నుంచి 10 శాతం, ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంకులో 8.40 నుంచి 10.60 శాతం, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 8.45 నుంచి 9.80 శాతం వసూలు చేస్తున్నారు.

**ప్రైవేటు బ్యాంకులు..**

కోటక్ మహీంద్రా బ్యాంకులో 8.70 శాతం నుంచి, ఐసీఐసీఐ బ్యాంకులో 8.75 నుంచి, హెచ్ ఎస్ బీసీలో 8.45 నుంచి ఫెడరల్ బ్యాంకులో 8.80 నుంచి ఆర్బీఎల్ లో 8.90 నుంచి హెచ్ డీఎఫ్ సీ బ్యాంకు.

## మార్కెట్

### బ్యాంకుల్లో

## NEFT, RTGS అంటే ఏమిటి?




**ఈ లావాదేవీలకు చార్జీలు ఉంటాయా? పూర్తి వివరాలు ఇవి..**

ప్రతి ఒక్కరికీ వివిధ బ్యాంకులలో వ్యక్తిగత ఖాతాలు ఉంటాయి. వాటిలో డబ్బులను డిపాజిట్లు చేసి లావాదేవీలు నిర్వహిస్తుంటారు. ముఖ్యంగా నగదు బదిలీలు అంటే డబ్బును మన ఖాతా నుంచి మరో ఖాతాలకు పంపిస్తుంటారు.ఆ సమయంలో ఆర్‌టీజీఎస్, ఎన్‌ఈఎఫ్‌టీ అనే విధానాల ద్వారా డబ్బులు ట్రాన్స్ ఫర్ అవుతుంటాయి. అయితే 2020 జనవరి ఒకటి నుంచి ఆన్‌లైన్‌లో చేసిన ఎన్‌ఈఎఫ్‌టీ నగదు బదిలీలకు చార్జీ విధించడం లేదు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆదేశాల మేరకు ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ తదితర బ్యాంకులు తమ ఖాతాదారులకు ఈ సౌకర్యం కల్పించాయి.

ఎన్‌ఈఎఫ్‌టీ అంటే ఏమిటి?

నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ సిస్టమ్‌ను ఎన్‌ఈఎఫ్‌టీ అంటారు. దీని ద్వారా దేశవ్యాప్తంగా ఒకరి నుంచి మరొకరికి డబ్బులను పంపవచ్చు. ఏ బ్యాంక్ బ్రాంచ్ నుంచి అయినా నిధులను బదిలీ చేయవచ్చు. ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్ లో కూడా ఈ అవకాశం ఉంది. దీని ద్వారా సొమ్ములు నిర్ధిష్ట సమయానికి బదిలీ అవుతాయి. అది అరగంట నుంచి మూడు గంటల వరకూ ఉంటుంది.

ఆర్‌టీజీఎస్ అంటే..

రియల్ టైమ్ గ్రాస్ సెటిల్మెంట్ (ఆర్‌టీజీఎస్) విధానంలోనూ డబ్బులను వేరొకరికి బదిలీ చేయవచ్చు. దీని ద్వారా బదిలీ చాలా వేగంగా జరుగుతుంది. ఇక్కడ బదిలీ చేసిన వెంటనే వేరొకరికి ఖాతాలో జమ అవుతాయి. అయితే దీనిలో రూ.2 లక్షలకు మించి లావాదేవీలు జరపాలి. గరిష్ట పరిమితి లేదు.

అవసరమైన వివరాలు..

నగదు బదిలీల కోసం కొన్ని వివరాలు చాలా అత్యవసరం. ఆన్?లైన్‌లో అయినా, బ్యాంకులకు వెళ్లి డబ్బు ట్రాన్స్ ఫర్ చేసినా వీటిని నమోదు చేయాలి.ట్రాన్స్ ఫర్ చేయాల్సిన మొత్తం.బెనిఫీషరీ బ్యాంకు, ఖాతా నంబరు.బ్యాంకు ఐఎఫ్ఎస్‌సీ కోడ్‌డబ్బును ట్రాన్స్‌ఫర్ చేసి వ్యక్తి మొబైల్ నంబర్/ఇమెయిల్ ఐడీడబ్బును పంపేం దుకు కారణం (పర్పస్)చార్జీల వివరాలు.. బ్యాంకులలో నిర్వహించే ఎన్‌ఈఎఫ్‌టీ, ఆర్టీజీఎస్ బదిలీలకు చార్జీలు వసూలు చేస్తారు. ఆన్ లైన్ లో చేసే బదిలీలకు కొన్ని బ్యాంకులలో మినహాయిం పు ఉంటుంది. 2024 ఏప్రిల్ 17 నాటికి ఆ చార్జీల వివరాలు ఇలా ఉన్నాయి.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఖాతాదారుల నుంచి ఎన్‌ఈఎఫ్టీ బదిలీలకు చార్జీలు వసూలు చేస్తుంది. రూ.పది వేల లోపు బదిలీలకు రూ.2 ప్లస్ జీఎస్టీ, రూ.పదివేల నుంచి రూ.1 లక్షవరకూ రూ.4 ప్లస్ జీఎస్టీ, రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకూ రూ.12ప్లస్ జీఎస్టీ, రూ.2 లక్షలకు మించి అయితే రూ.20 ప్లస్ జీఎస్టీ విధిస్తుంది.ఆర్‌టీజీఎస్ బదిలీలకు సంబంధించి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ ట్రాన్స్ ఫర్ కోసం రూ.20 ప్లస్ జీఎస్టీ చేస్తుంది.

# కాంగ్రెస్ గ్యారంటీలు కచ్చితంగా అమలు చేస్తాం..

- యువత కు ఉద్యోగాల కల్పనకు కృషి
- ఎమ్మెల్యే విజయ రమణారావు

**పెద్దపల్లి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
గత పదేళ్లుగా ప్రజా పాలనను గాలికొదిలి రాచరిక పాలన సాగించిన బిఆర్ఎస్ ని శాసనసభ ఎలక్షన్లలో ఓడించిన విధంగానే రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లలో బిఆర్ఎస్, బిజెపి లకు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఎంపీగా గెలిపించేందుకు కార్యకర్తలు అంతా కృషి చేయాలంటూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు కాంగ్రెస్ శ్రేణులకు పిలుపును ఇచ్చారు. సోమవారం ఎలిగేడు మండల కేంద్రంలో, జూలపల్లి మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల సమావేశాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తో పాటు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరై శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టిఆర్ఎస్ దుర్మార్గ పాలన వల్లే రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని విమర్శించారు.



వారి ఆస్తులు పెంచుకునేందుకు చూపించిన శ్రద్ధ ప్రజల సంక్షేమంపై వారు దృష్టి పెట్టలేదని లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టి కూలిపోయే పరిస్థితిలో ఉండడం వారి పాలనకు నిదర్శనం అన్నారు. ఈ ప్రాంతానికి కాక వెంకటస్వామి ఎంత గానో అభివృద్ధి చేశారని వారి ఆశయాలను కొనసాగిస్తూ వంశీకృష్ణ సైతం పెద్దపల్లి నుండి పార్లమెంట్ కి పంపేందుకు ప్రతి కార్యకర్త కృషిచేసి ఆదరించాలని అన్నారు. ఎంపీ అభ్యర్థి వంశీ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో యువకులు ఉద్యోగాలు లేక రైతులు నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నారని తన మొదటి ప్రయారిటీ ఉద్యోగ కల్పన రైతులకు నీళ్లు ఇచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల వలె పనిచేసి ప్రతి ఇంటికి రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను చేర్చి ఓట్లు అడగాలని అన్నారు. కొందరు నేతలు చేస్తున్నట్లుగా గెలిచిన తర్వాత తానెటు పోనని ఈ ప్రాంత యువకుల కొరకే పని చేస్తానని ఇక్కడే ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, సుల్తానాబాద్ మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు న్యాతరి శ్యాంసుందర్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు అక్బర్ అలీ, ఎస్సీ సెల్ పార్లమెంట్ ఇంచార్జ్ శ్రీనివాస్, నాయకులు దుగ్యాల సంతోష్ రావు, కొండా తిరుపతి, గోలే భూమేష్, పెద్దపల్లి దేవరాజ్, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

## బీటి రోడ్డు, రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల పరిశీలన



**సిర్పూర్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
నియోజకవర్గంలోని సిర్పూర్ మండలం వేంపల్లి గ్రామం వద్ద కాగజ్ నగర్ – సిర్పూర్ ప్రధాన రహదారి బీటీ రెన్యువల్ పనులను సిరిపురం ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ రావు సోమవారం పరిశీలించారు. అదేవిధంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను కూడాఆయన పరిశీలించారు. వేంపల్లి గ్రామం వద్ద గ్రామస్తుల కోరిక మేరకు స్పీడ్ బ్రేకర్ వేయాల్సిందిగా ఆదేశించడం జరిగింది. ఈ రహదారి పనులు, రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి అయితే కాగజ్ నగర్, సిర్పూర్ మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఆయన వెంట భాజపా నాయకులు ఉన్నారు.

## 14 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానానికి సోమవారం 14 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగి అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా దుర్గం సమ్మయ్య, అక్కపాక తిరుపతి (రెండవ సెట్) , ఆర్నకొండ రాజు, గడ్డం మారుతి, రాముల కార్తీక్ , జుమ్మిడి గోపాల్, అంబాల మహేందర్ , జనగామ నరేష్ , ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ , జాడి ప్రేమ్ సాగర్ (రెండవ సెట్) , దాగం సుధా రాణి , ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా మంద రమేష్ తలా ఒక సెట్ దాఖలు చేశారని తెలిపారు. అలాగే స్వతంత్ర అభ్యర్థులు గద్దల వినయ్ కుమార్, బొట్ల చంద్రయ్య లు తలా రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని, ఇప్పటి వరకు ఇరవై ఐదు మంది అభ్యర్థులు 31 సెట్ల నామినేషన్ లు దాఖలు చేసినట్లు తెలిపారు.

## గంజాయి, కల్తీ కల్లును నిర్మూలిద్దాం




**సుల్తానాబాద్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
గంజాయి కల్తీకల్లు ను నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుదాం అనే వాల్ పోస్టర్ ను సుల్తానాబా ద్ సిఐ సుబ్బారెడ్డి,ఎస్సై శ్రావణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సీఐ కార్యాలయంలో గంజాయి, కల్తీకల్లును నిర్మూలిద్దాం మన సమా జాన్ని కాపాడుదాం అనే నినాదంతో ముద్రించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, పోలీస్ సి బ్బంది పాల్గొన్నారు.

## వంశీకృష్ణ గెలుపు కోసం మండుటెండను లెక్క చేయని మనాలి

**గోదావరిఖని, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
పెద్దపెల్లి జిల్లా అంతర్గం మండలం ఆకనపల్లి గ్రామంలో ఉపాధి కూలిలను కలిసి కష్ట, సుఖాలు తెలుసుకుంటూ ధైర్యాన్ని కల్పించిన స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్. మాట్లాడుతూ కాకా వెంకట్ స్వామి మనవడు గడ్డం వంశీకృష్ణ కి ఒక అవకాశం ఇవ్వండి అని. రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ తెలుపుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకొచ్చినట్టే అదేవిధంగా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావాలని 100 రోజుల పని కూలీలను కోరారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ నిరంతరం రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం అనుక్షణం పరితపించే వ్యక్తి మన ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గెలుపొందింది. మొదలు అసెంబ్లీలో రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం పలుమార్లు పవర్ ప్లాంట్ గురించి అడిగిందే అడిగి పట్టువదలని విక్రమార్కుడి లాగా, నిరంతరం కార్య సాధన కోసమే కృషి చేస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. అలాంటి నాయకుడు ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణను, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ బలపరిచిందంటే ఆయన విజయం దాదాపు ఖరారు అయినట్లే. రేపు జరగబోయే ఎంపీ ఎలక్షన్లలో గడ్డం వంశీకృష్ణ



భారీ మెజారిటీతో గెలవబోతున్నాడని. అలాగే పెద్దపెల్లి ఎంపీ స్థానం కుడా కాంగ్రెస్ పార్టీదే అయితే రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి మరింతగా బలం వస్తుంది అని.అంతేకాకుండా పారిశ్రామిక ప్రాంతాన్ని టీ హబ్ గా, అలాగే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందుతుందని. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ మాట్లాడడం జరిగినది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సోషల్ మీడియా గాదే సుధాకర్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మడ్డి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రీమియర్ లీగ్ ఫైనల్ విజేతలకు బహుమతుల ప్రదానం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
పాత మంచిర్యాల మున్సిపల్ క్రీడా మైదానంలో గురూస్ క్రికెట్ అకాడమి ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన జట్టుకు సోమవారం అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ యజమాని గుర్రాల శ్రీధర్ బహుమతులు అందజేశారు.ఈ టోర్నమెంట్ ను ఐపిఎల్ తరహాలో 8 ఫ్రాంచైజీలను తీసుకొని170మందిని వేలం పాట ద్వారా ఎంపిక చేసుకొని గత 10రోజుల నుండి నిర్వహిస్తున్న టోర్నమెంట్ లో సి ఎస్ కె,ఆర్ సి బి జట్లు ఫైనల్ కు చేరుకున్నాయి.ఈ పోటీల్లో గెలుపొందిన విన్నర్స్ విజేతకు1లక్ష రూపాయలు అంజనీపుత్ర యజమాని గుర్రాల శ్రీధర్,పిల్లి రవి,రావుల ఉప్పలయ్య లు అందజేయగా,రన్నర్స్ జట్టుకు తవక్కల్ విద్యాసంస్థల యజమాని అబ్దుల్ అజీజ్ 50వేల రూపాయల బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తూముల నరేష్,9వ వార్డు



కౌన్సిలర్ బోలిశెట్టి కిషన్,తూముల ప్రభాకర్,ఆర్గనైజర్ లు బింగి దుర్గాప్రసాద్, బింగి శివకిరణ్,వైద్య ప్రశాంత్,శ్రీనివాస్,సతీష్,రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన సదస్సు

**మంథని, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో ముత్తారం మండలం ఒడేడ్ గ్రామంలో ఓటు హక్కు ప్రాధాన్యత పరిసరాల పరిశుభ్రత,బేటి బచావో బేటి పడావో అని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందంచే తమ ఆట పాటల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాకారులు జనగామ రాజనర్సు,కోంఢ్ర వెంకన్న గౌడ్,బుర్ర శంకర్ గౌడ్,సలేంద్ర రాజన్న,దీకొండ శ్రావణ్,ఈదునూరి పద్మ,జిన్న రమ,కన్నూరి రేణుక తదితరులు పాల్గొన్నారు.



## సేవ రత్న అవార్డు అందుకున్న నిమ్మరాజుల

**గోదావరిఖని, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
గోదావరిఖని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో జరిగిన వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ వారు నిర్వహించిన ఉగాది పురస్కారం అవార్డ్స్ కార్యక్రమంలో సింగరేణి ఆర్–జి?1 జిఎం చేతుల మీదుగా సేవా రత్న అవార్డు అందుకున్న నిమ్మరాజుల రవి.ఆయన మాట్లాడుతూ కౌశిక హారన్న ప్రోత్సాహంతో లింగాపూర్ గ్రామానికి కరోనా సమయంలో చేసిన సేవలకు గాను మరియు లింగాపూర్ గ్రామాన్ని మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేస్తే గ్రామాన్ని తిరిగి గ్రామపంచాయతీగా కొనసాగించాలని నిర్విరామంగా తాను చేసిన పోరాటానికి గాను అలాగే గ్రామ ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన వారికి చేస్తున్న సేవను గుర్తించిన వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఈ అవార్డ్ కు ఎంపిక చేసారని.ఉగాది



పురస్కారం సేవా రత్న అవార్డ్ తో సత్కరించిన వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు సురభి శ్రీధర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలి



**మంథని, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ ఖాయమని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరులు శ్రీను బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా కల్వచర్ల ఆంజనేయస్వామి దేవాలయంములో శ్రీను బాబు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డ వంశీకృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. వంశీ కృష్ణ ఎంపీగా విజయం సాధిస్తే నియోజకవర్గానికి ఎంతగానో మేలు చేస్తారని అయన అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగుతున్న వంశీ కృష్ణ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం మంథని పట్టణములో పెంజేరు కట్ట హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగిరి, మంథని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవ శిరోమణి అవార్డు అందుకున్న జబ్బార్ ఖాన్



**రామగిరి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ కు సేవ శిరోమణి అవార్డును అందజేశారు. శ్రీ క్రోధి నామ సంవత్సరాది పురస్కరించుకొని వెలుగు సామాజిక సంస్థ సోమవారం దుర్గా నగర్ లో ఒక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జాతీయస్థాయి ఉగాది పురస్కారాలు 2024 అవార్డును అందజేశారు. జబ్బర్ ఖాన్ ను శాలువాతో సత్కరించి మేమంటూ అందజేసి ప్రశంసా పత్రాన్ని అప్పగించారు. ఈ అవార్డును సింగరేణి ఆర్జీవన్ జిఎం చింతల శ్రీనివాస్, నక్షత్ర డెవలపర్స్ చైర్మన్లు కంపాటి అనిల్ చిర్ర రాజు లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కజంపురం రాజేందర్ గౌరవ అధ్యక్షుడు పెద్దంపేట శంకర్ గౌడ్ తోపాటు సురభి శ్రీధర్ సిహెచ్ కిషన్ రావు లు ఈ అవార్డును అందజేశారు. కాగా జబ్బార్ ఖాన్ పలు సేవా కార్యక్రమాలతో పాటు పాత్రికేయ రంగంలో వివిధ వార్తలను రాయడంతో ఆయనకు ఈ అవార్డును అందజేశారు. తనను గుర్తించి అవార్డు అందజేసిన సురభి శ్రీధర్ కు జబ్బర్ ఖాన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్వతంత్ర అభ్యర్థిగా జనగామ నర్సింగ్ నామినేషన్

**పెద్దపల్లి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**



పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి బహుజన సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జనగామ నర్సింగ్ న్యాయవాది సోమవారం నామినేషన్ రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. అంతకుమందు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నామినేషన్ పత్రాలను పెట్టి చిత్రపటానికి పూలమాలవేసి తన అనుచరులతో కలెక్టరేట్ కార్యాలయం వరకు వెళ్లి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి జనగామ నర్సింగ్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం లో బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం వారి సంక్షేమం కోసం పోరాడే తనకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓటు వేసి గెలిపించాలని కోరారు. డబ్బు తో ఈ ఎన్నికలలో గెలువాలని చేసే టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, అభ్యర్థులను పెద్దపెల్లి పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు తిరస్కరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనగామ నాగరాజు, జనగామ లింగయ్య మాజీ ఉప సర్పంచ్, జనగామ రఘు, కంపెల్లి ప్రభాకర్, సతీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## 108 ఉద్యోగులకు అవార్డు ప్రదానం



**మంథని, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
హైదరాబాదులోని 108 ఎమర్జెన్సీ సర్వీసెస్ హెడ్ ఆఫీస్ లో జరిగిన సమావేశంలో రాష్ట్రస్థాయి 108 ఉద్యోగులకు సోమవారం అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ అవార్డులలో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని లో డ్యూటీ చేస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వంశీధర్ రెడ్డి పైలట్ హబీబ్ రాష్ట్రస్థాయి అత్యుత్తమ అత్యవసర వైద్య సేవ అవార్డును జీవీకే ఈఎంఆర్ఐ తెలంగాణ హెడ్ %జ.నా.వా%, ఖాలీదు డైరెక్టర్ వెంకటేశం చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్రస్థాయి అవార్డు స్వీకరించినందుకు గాను పెద్దపల్లి జిల్లా 108అధికారులు అయిన జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం జిల్లా ఇన్చార్జి కుమారస్వామి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటేయద్దు

- వర్గీకరణకు సహకరిస్తామన్న బిజెపి వైపు నిలబడదాం
- గోమాసే శ్రీనివాస్‌ని పెద్దపెల్లి ఎంపీగా గెలిపిద్దాం
- మాదిగలకు మందకృష్ణ పిలుపు

**పెద్దపల్లి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)**
మాదిగలను జనాభా లెక్కల నుండి తీసేసినట్టుగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి మాదిగ సామాజిక వర్గం ఒక్క ఓటు కూడా వేయొద్దని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎలక్షన్ల సన్నాహక సమావేశంలో భాగంగా ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాట్లాడుతూ ఎస్సీ సామాజిక వర్గంలో 75 శాతం ఉన్న మాదిగలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మాదిగల జనాభాను లెక్కలోకి తీసుకోకుండా ఒక్క సీటు కూడా ఎంపీ అభ్యర్థిగా ప్రకటించలేదని ఆ పార్టీని చిత్తుగా ఓడించాల్సిన అవసరం మాదిగలపై ఉందని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు ప్రధాని నరేంద్ర మోడీ సుముఖంగా ఉన్నారని వర్గీకరణ జరిగితేనే మాదిగలకు న్యాయం జరుగుతుందని అన్నారు. పేద వర్గం నుండి వచ్చిన నేతకాని కులానికి చెందిన బిజెపి పార్టీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ ని భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని మాదిగలకు పిలుపునిచ్చారు. ఈ పార్లమెంట్ ఎలక్షన్లలో మాదిగలను ఓటు బ్యాంకుగా చూసే అన్ని పార్టీలకు బుద్ధి చెప్పాలని బలహీన వర్గానికి చెందిన ప్రధానమంత్రి మోడీ వైపే ఈసారి మాదిగ సామాజిక వర్గం నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బిజెపి అభ్యర్థి గోమాసే మాట్లాడుతూ పెద్దపల్లి ఎంపీగా గెలిపిస్తే



మాదిగల అభివృద్ధికి తాను కృషి చేస్తానని ప్రధాని మోడీ చరిష్మాతో ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్పోరేటర్ పొన్నం

- సేవల్లో సమృద్ధి, చారిత్రక అభివృద్ధి
- ప్రగతి ఘనులు, కోటికి పై నిధులతో పనులు
- రూపురేఖలు మార్చి, ఆదర్శడివిజనుగా తీర్చి
- పొన్నం దంపతులు ఆపదొస్తే తాముననామంటరు

# ఆపన్నులకు అన్నం

*పదవంటే బలం కాదు బాధ్యతని భావిస్తరు. నమ్మకంతో ఎన్నుకున్న ప్రజల కోసం ప్రతీక్షణం పరితపిస్తరు. ప్రజాప్రతినిధికి పదవి ప్రజల సమస్యలు తీర్చేందుకేనని రుజువు చేసిన నాయకులు. గడిచిన నాలుగున్నరేండ్ల కాలంలో ఒకరికొకరు తోడుగా ఆ కార్పోరేటర్ దంపతులు ప్రగతికోసం శ్రమించారు. వారి డివిజన్ను కార్పోరేషన్ కే ఆదర్శంగా నిలిపారు. పదవీకాలం పూర్తవుతున్న సందర్భంగా 48వ డివిజను కార్పోరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్ దంపతుల పనితీరుపై నినాదం ఓ చిరు కథనం...* **రవికుమార్ పూసాల గోదావరిఖని నినాదం**

పెద్దపల్లి జిల్లా రామగుండం నగరపాలక సంస్థ 48వ డివిజను కార్పోరేటర్ దంపతుల పనితీరు అందరికీ ఆదర్శంగా నిలిచింది.డివిజన్లో ఏండ్ల తరబడి పాతుకుపోయిన సమస్యలను కేవలం నాలుగున్నరేండ్లకాలంలో పరిష్కరించి ప్రజానేతలుగా తమ విధేయతను చాటుకున్నారు.







**- కష్టకాలంలో ఇష్టంతో సేవలు..**

ఒక వైపు డివిజను అభివృద్ధికోసం పాటుపడుతూ కార్పోరేటర్ దంపతులు విద్యా లక్ష్మణ్ గౌడ్ సామాజికసేవల్లోనూ ముందున్నారు. సామాజిక ప్రలయంలా వచ్చిన కరోనా కష్టకాలంలో బాధితులకు నిత్యం క్వింటాలు బియ్యంతో సుమారు 500 మందికి అన్నదానం చేసారు. దాంతోపాటు డివిజన్లో గడపగడపకి నిత్యావసర సరుకులు అందజేసారు. పారిశుద్ధ్య కార్మికులకు సైతం నిత్యవసర సరుకులు అందిస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని, సామాజిక బాధ్యతను పెంచేవిధంగా పలుమార్లు గౌరవప్రదంగా వారికి సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. డివిజన్ ప్రజల కోసం ఉచిత మెడికల్ క్యాంపుల నిర్వహణ. స్థానిక లక్ష్మీ నగర్ లోని ప్రతి హాస్పిటల్ కి తిరుగుతూ భోజనాలను సరఫరా చేసారు. 20 మైక్ సెట్లతో డివిజన్లోని ప్రజలకు అవసరమైనప్పుడల్లా కరోనా వ్యాధి,నివారణ పట్ల తగిన అవగాహణ కల్పించారు.

**- పనులు మెరిసేలా...జనం మురిసేలా...**



డివిజన్లో ఏండ్లతరబడి పాతుకుపోయిన రోడ్లు,మంచి నీటి సమస్యను నిర్మూలించారు. కార్పోరేషన్ పరిధి ఏ డివిజన్లో లేని విధంగా ప్రతి వీధికి 74 సీసీ కెమెరాలు బిగించి నేర రహిత డివిజన్ గా రూపుదిద్దారు. యువకుల్లో క్రీడా ఉత్సాహం కల్పించడం కోసం పలు క్రీడా కార్యక్రమాలు నిర్వహించారు. దానిలో భాగంగా ప్రతి ఒక్కరికీ టీషర్ట్స్ ప్రత్యేకంగా తయారు చేయించి బహుమతులు ప్రధానం చేసి వారిని ఎంతగానో ప్రోత్సహించారు. డివిజన్లో నాలుగు చోట్ల 24 గంటలు నీరు వచ్చే విధంగా నల్లాలు ఏర్పాటు చేయించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా డివిజన్లో మహిళలు బతుకమ్మ ఆడే ప్రదేశాలలో సౌండ్ బాక్సులు తమ సొంత ఖర్చులతో ఏర్పాటుచేసారు. డివిజన్లో ఎవరు చనిపోయినా వారికి ఆర్థిక సాయం చేస్తూ



నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం ఆ డివిజను ఆనవాయితీగా మార్చారు. కొత్త సంవత్సరానికి గాను క్యాలెండర్ ముద్రించి డివిజను ప్రజలందరికీ ఉచితంగా అందజేసారు. 14 వ ఆర్థిక సంఘం నిధులు రూ 30 లక్షలు, పట్టణ ప్రగతి ద్వారా రూ 20 లక్షలు జనరల్ ఫండ్ రూ 15 లక్షలు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ 10 లక్షలు, డిఎం ఎఫ్టీ నిధుల ద్వారా రూ 15 లక్షలతో పాటు నామినేటెడ్ పనులతో కలిపి మొత్తం సుమారు కోటికి పైగా నిధులు తెప్పించి పలు అభివృద్ధి పనులు పూర్తిచేసారు.కాగా ప్రస్తుతం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంలో ఉంది. అలా డివిజన్ ను సర్వ సుందరంగా తీర్చిదిద్ది కార్పొరేటర్ పొన్నం దంపతులు ప్రజాప్రతినిధి,నేతలుగా తమ విధేయతను చాటుకున్నారు.

## సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలి

- అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్
- రైతులకు అవసరమైన టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలి
- సుల్తానాబాద్, పెద్దపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**సుల్తానాబాద్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరపై సకాలంలో కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదన పు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పెద్దపల్లి, సుల్తానాబాద్ మార్కెట్ యార్డులలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిం చారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ యాసంగి సీజన్కు సంబంధించి నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.నాణ్యత ప్రమాణాల ప్రకారం తేమ శాతం వచ్చిన తర్వాత ధాన్యాన్ని త్వరితగ తిన కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో



కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.వర్షభావ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటిక ప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు స కాలంలో చెల్లిం పులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్టు

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(నినాదం న్యూస్):** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యు)మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేస్తూండగా, ముగ్గురు వ్యక్తులు వద్ద ఎండు గంజాయి లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. పాములపాడు గ్రామము నుండి సిర్పూర్ (యు)మండలంకు గంజాయి రవాణా జరుగు తున్న ముందస్తు సమాచారం మేరకు పోలీసులు వాహనాల తనిఖీలు చేప ట్టారు. ఫ్యాషన్ ప్రో,ఎరుపు రంగు మోటార్ సైకిల్ పై వస్తున్న వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని తనిఖీలు చేశారు. చెప్రి గ్రామానికి చెందిన ఆత్రం బల్లార్షా, కురిసింగ గణపతి రావు, తోడసం భీమ్రావులు సిరిపూర్ (యు) మండలంలోని ఇరుపగూడ గ్రామానికి చెందిన మడావి రాంషా వద్ద ఎండు గంజాయిని కొనుగోలు చేసి ఎక్కువ దరకు గంజాయిని అమ్మడానికి తీసుకొని వస్తుండగా పోలీసుల కు దొరికిపోయారు. గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా,




మడవి రాంషా వద్ద నుండి కొనుగోలు చేసి తీసుకువస్తున్నట్లు తెలిపారు. పోలీసులు మడవి రామ్ షా ఇంటిలో సోదాలు చేయగా 500 గ్రాముల ఎండు గంజా యి లభించినట్లు తెలిపారు. వారి ఇంటి ఆవరణలో గంజాయి మొక్కలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి పండిస్తున్న రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు జైనూర్ సిఐ అంజయ్య తెలిపారు. ఈ తనిఖీలలో జై నూరే సాయి సందీప్ కుమార్, సిర్పూర్ (యు) ఎస్ ఐ మాధవ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామ్‌చరణ్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవాలని ఉంది

**బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్**








ఆపరేషన్ వాలెంటైన్'తో తెలుగువారికి పరిచయమైన బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులు చేస్తున్న ఆమె... రామ్‌చరణ్‌ను తాను ఎంతగానో అభిమానిస్తున్నట్లు చెప్పారు. 'చరణ్ అంటే నాకెంతో ఇష్టం. డ్యాన్స్ అద్భు తంగా ఉంటుంది. ఎప్పటి నుంచో ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలని అనుకుం టున్నా. నా తదుపరి తెలుగు సినిమా ఆయనతోనే ఉండాలని కోరు కుంటున్నట్లు చెప్పారు. 'బడే మియా ఛోటే మియా' కోసం వయసులో తనకంటే 30 ఏళ్లు పెద్దవాడైన అక్షయ్ కుమార్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడంపై ఆమె స్పందించారు. 'ఈ విషయంపై ప్రతి ఒక్కరికీ విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. వయసులో పెద్దవారైన పలువురు స్టార్ హీరోలతో కలిసి నటించడానికి నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. ఎందుకంటే, స్టార్స్‌తో స్క్రీన్ షేర్ చేసుకున్నప్పుడు ఎక్కువ మంది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించవచ్చు. అక్షయ్ కుమార్ సూపర్ స్టార్. ఆయనతో వర్క్ చేయడాన్ని నేనెంతగానో ఎంజాయ్ చేశా. ఎంతో మంది ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలను కుంటారు. కొంతమందికి మాత్రమే ఆ అవకాశం లభిస్తుంది. తమ చిత్రాల్లోకి నటీనటులుగా ఎవరిని తీసుకోవాలనేది పూర్తిగా దర్శకుల నిర్ణయం. కాబట్టి దాని గురించి నేను పెద్దగా మాట్లాడాలనుకోవడం లేదు. అగ్ర నటులతోనే కాకుండా యువ హీరోల చిత్రాల్లోనూ నటించాలనుకుంటున్నా' అని ఆమె తెలిపారు. 2017లో మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలుచుకున్నారు మానుషి చిల్లర్. అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన 'సామ్రాట్ పృథ్వీరాజ్'తో ఆమె తెరంగేట్రం చేశారు. 'ది గ్రేట్ ఇండి యన్ ఫ్యామిలీ', 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్రాల్లో నటించారు. సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన 'కబీర్ సింగ్' లో హీరోయిన్‌గా తొలుత తనకే అవకాశం వచ్చిందని.. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ వదులుకున్నట్లు తెలిపారు.

## శరవేగంగా విశ్వంభర షూటింగ్

*సంక్రాంతికి విడుదల చేసేలా ప్లాన్*



చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ మూవీ 'విశ్వంభర' శరవేగంగా చిత్రీకరణ జరుగుతోన్న ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది. 'భారీ సెట్‌లో యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్ పూర్తయింది. 26 రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్‌లో ఇంటర్వెల్ ఫైటింగ్ సీన్స్‌ను చిత్రీకరించారు. ఇందుకోసం 54 అడుగుల హనుమాన్ విగ్రహాన్ని రూపొందించారు. ఈ సన్నివేశం సినిమాకే అదనపు ఆకర్షణ కానుంది. యాక్షన్ కొరియోగ్రాఫర్లు రామ్ లక్ష్మణ్ పర్యవేక్షణలో దీన్ని చిత్రీకరించారు. హైలెవెల్ వీఎఫ్ఎక్స్‌లతో ఫాంటసీ ప్రపంచాన్ని సృష్టించారు' అని సినీ వర్గాల వెల్లడించాయి. ఇటీవల హనుమాన్ విగ్రహం వద్ద చిరు దిగిన ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరలైన సంగతి తెలిసిందే. ఇది సినిమాలో ఎలా ఉంటుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. సోషియో ఫాంటసీ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న 'విశ్వంభర' వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న విడుదల కానుంది. 18 ఏళ్ల తర్వాత చిరు-త్రిష ఈ సినిమా కోసం కలిసి నటిస్తుండడంతో దానిపై అభిమానుల్లో అంచనాలు ఏర్పడ్డాయి. విజువల్ ఎఫెక్ట్స్‌కి ప్రాధాన్యమిస్తూ రూపొందిస్తున్న ఈ చిత్రానికి కీరవాణి సంగీతం అందిస్తున్నారు. దాదాపు రూ.200 కోట్ల భారీ బ్జడెట్‌తో దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు టాక్. చిరంజీవి కెరీర్‌లోనే అత్యధిక బ్జడెట్‌తో రూపొందుతున్న సినిమాగా ఇది నిలవనుంది. ఇక దీనిలో త్రిష ద్విపాత్రాభినయం చేస్తున్నట్లు టాక్. ఆమెతో పాటు సురభి, ఇషాచావ్లా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

నినాదం సినిమా


# శబరి నుంచి

## నా చెయ్యి పట్టుకోవే పాట విడుదల



వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'శబరి తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో మే 3న సినిమా విడుదల అవుతోంది. ఈ చిత్రాన్ని మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించగా అనిల్ కాట్జ్ దర్శకత్వం వహించారు. చిత్రం దిడుదల దగ్గర పడుతుండడంతో ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేశారు. తాజాగా 'నా చెయ్యి పట్టుకోవే అంటూ సాగే పాటను విడుదల చేశారు. అయితే.. 'శబరి'ని పాన్ ఇండియా రిలీజ్ చేస్తున్న నేపథ్యంలో ఈ పాటను సైతం తెలుగుతో పాటు హిందీ, కన్నడ, తమిళం, మలయాళం... ఐదు భాషల్లో విడుదల చేశారు. 'శబరి'కి గోపీసుందర్ సంగీతం అందించారు. ఆయన స్వరపరిచిన బాణీకి తెలుగులో రహమాన్ సాహిత్యం అందించారు. ఈ పాటను అమృతా సురేష్ పాడగా 'శబరి మ్యూజిక్' ఛానల్ ద్వారా సాంగ్ విడుదలైంది. సినిమాలో వరలక్ష్మీ శరత్ కుమార్ కుమార్తెగా నటించిన నివేక్షపై కొడైకెనాల్ కొండల్లో అందమైన ప్రదేశాల్లో ఈ పాటను తెరకెక్కించారు. తల్లీ కూతుళ్లు ఇద్దరూ విహార యాత్రకు వెళ్లే సమయంలో పాట వస్తుందని విజువల్స్ చూస్తుంటే అర్థం అవుతోంది. నా చెయ్యి పట్టుకోవే...' సాంగ్ విడుదలైన సందర్భంగా నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మాట్లాడుతూ... 'ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించిందన్నారు. వరలక్ష్మీ శరత్ కుమార్ నటన చిత్రానికి ప్రధాన ఆకర్షణగా ఉండబోతోందని.. తల్లిగా ఆమె నటించిన తీరు, కుమార్తె కోసం పడే తపన ప్రతి ఒక్కరినీ కదిలిస్తుందన్నారు. వరలక్ష్మీ శరత్ కుమార్ తొలిసారి ఓ ఫీమేల్ ఓరియెంటెడ్ సినిమా చేశారని. తల్లీ కుమార్తె మధ్య సన్నివేశాలు అందర్నీ ఆకట్టుకుంటయ్యన్నారు. కథలో కీలకమైన సందర్భంలో ఈ సాంగ్ వస్తుంది. భావోద్వేగాలతో కూడిన సైకలాజికల్ థ్రిల్లర్ ఇది. మే 3న పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని చెప్పారు.

## రావు రమేశ్ ప్రధాన పాత్రలో మరో సినిమా



తమిళ, మలయాళ, హిందీ క్యారెక్టర్ నటులు తెలుగు పరిశ్రమను ఏలుతున్న ఈ సమయంలో తెలుగు నటులు తమ ప్రాతినిధ్యాన్ని నిలబెట్టుకోవాలంటే ఎంతో కష్టపడాలి, వైవిధ్యం చూపించాలి. అలా నిలబెట్టుకున్న నటుల్లో రావు రమేష్ ని ప్రథమంగా చెప్పుకోవచ్చు. ఎంతమంది ఎన్నివిధాలుగా పోటీగా వున్నా, రావు రమేష్ తనదైన శైలిలో, తనదైన మాటలు, హావభావాలతో తెలుగు ప్రేక్షకులని రంజింపచేస్తూ, తనకుంటూ ఒక సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారు. అటువంటి రావు రమేష్ చిన్న పాత్రల దగ్గర నుండి, ప్రతినాయకుడిగా, క్యారెక్టర్ నటుడిగా తెలుగు ప్రేక్షకులకి ఎంతో వినోదం పంచారు, ప్రేక్షకులకి ఎంతో దగ్గరయ్యారు. అయితే ఇప్పుడు దర్శక నిర్మాతలు రావు రమేష్ ని దృష్టిలో పెట్టుకొని కథలు రాసుకుంటూ అతన్ని ప్రధాన పాత్రలో చూపించి ప్రేక్షకులకి నూటికి నూరు శాతం వినోదాన్ని అందించటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో మొదటి ప్రయత్నంగా 'మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం' సినిమా పూర్తయింది, విడుదలకి సిద్ధంగా వుంది. ఇందులో రావు రమేష్ ప్రధాన పాత్ర పోషిస్తే, లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. ఆ సినిమా తరువాత దర్శకుడు మారుతి టీమ్ ప్రోడక్ట్ మరియు వానరా సెల్యూలాయిడ్ సంయుక్త నిర్మాణంలో రావు రమేష్ ప్రధాన పాత్రలో ఇంకొక సినిమా ఈరోజు ప్రారంభం అయింది. అంకిత్ కొయ్య, విశాఖ ధిమన్ ఇందులో జంటగా నటిస్తుండగా, బాల సుబ్రహ్మణ్యమ్ దర్శకుడు, ఎ విజయ్ పాల్ రెడ్డి నిర్మాత. ఈ సినిమా పేరు 'బ్యూటీ' అని పెట్టారు. ఈ చిత్ర పూజా కార్యక్రమాలు హైదరాబాద్ లోని ఫిలింనగర్ దైవ సన్నిధానంలో ఈరోజు జరిగాయి. దర్శకుడు మారుతి క్లాప్ కొట్టగా, మరో దర్శకుడు బుచ్చిబాబు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు వీరశంకర్, సుబ్బు మంగాదేవి, డార్లింగ్ స్వామి తదితరులు పాల్గొన్నారు. ఇది ఒక ప్రేమ, కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో తెరకెక్కబోతున్న చిత్రం అని చిత్ర నిర్వాహకులు చెపుతున్నారు. మే 2వ తేదీ నుండి చిత్రీకరణ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ సినిమాకి విజయ్ బుల్గానిన్ సంగీతం, సిద్ధం మనోహర్ ఛాయాగ్రహణం అందిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741